ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు

: fb.com/vaartha Digital

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-2-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 23 పేజీలు: 10+4 వెల: 6.50



ట్రంప్ రిసార్ట్‌లో కాల్పులు: ఆగంతకుడు హతం 2లో

భారత్-యుఎస్ వాణిజ్య చర్చలకు బ్రేక్ 5లో




# తగ్గనున్న వంటనూనె ధరలు!

ముడి నూనెలపై దిగుమతి సుంకం 10శాతానికి తగ్గింపు

కేంద్రం నిర్ణయం

మే 31 నుంచి అమలులోకి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశీయ అవసరాలకు గాను దిగుమతి చేసుకుంటున్న వంటనూనెలపై దిగుమతి సుంకాలను ప్రస్తుతం ఉన్న 20 శాతంనుంచి పదిశాతానికి తగ్గించాలని కేంద్రం నిర్ణయించింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీని వంటనూనెలు అంటే పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ వంటి ముడినూనెలపై ఈ సుంకాలు తగ్గిస్తోంది. తగ్గించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని అంచనా.

వ్యవసాయ మౌలిక వనరుల అభివృద్ధి సెస్ కింద, సాంఘిక సంక్షేమ సర్‌ఛార్జి మొత్తం దిగుమతి సుంకాలు ఇప్పటి వరకూ 27.5శాతంగా ఉన్నాయి. ఇకపై 16.5శాతంగా ఉంటాయని తేలింది. పసుపు బఠాణీలు, శెనగల పైనా కూడా దిగుమతి సుంకాలు విధించి స్థానిక రైతులకు మేలుచేసే విధంగా నిర్ణయించింది. కేంద్ర బడ్జెట్‌లో ఈ అన్ని ఉత్పత్తులను తగ్గిస్తామని కూడా ప్రకటించారు. వ్యక్తిగత అవసరాలకు వినియోగించే అన్ని వనరులపైనా దిగుమతి సుంకాలు 20 నుంచి 10శాతానికి తగ్గించనున్నట్లు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపిన సంగతి తెలిసిందే. పునర్వ్యవస్థీకరించిన సుంకాలన్నీ కూడా వచ్చే మేనెల ఒకటవ తేదీనుంచి అమలులోకి వస్తాయని కేంద్రం ప్రకటించింది. ఇప్పటి వరకూ ఈ బఠాణీలపై 30శాతం సుంకాలు విధించింది.

ఇపుడు తగ్గిస్తున్న సుంకాలు దిగుమతి వ్యాపారులకు మేలుచేస్తాయని పేర్కొంటున్నారు. పప్పుదినుసులు ఎక్కువగా మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో పండిస్తుంటారు. ఈ సుంకాల ప్రభావం రైతులపైనా ఉంటుందని అంచనా.

# దేశం పరువు తీయొద్దు



ఎఐ సదస్సులో కాంగ్రెస్ మురికి రాజకీయాలు

కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసింది

సీటు ఆక్రమించుకోండంటూ మహిళా ఎంపీలను పంపినంత మాత్రాన మీరు ప్రధాని కాలేరు

రాహుల్‌గాంధీపై ప్రధాని మోడీ ఘాటు విమర్శలు

కాంగ్రెస్‌ను విమర్శించిన ఇండియా కూటమి భాగస్వాములకు మోడీ ధన్యవాదాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** కృత్రిమ మేధ భవిష్యత్తుపై ప్రపంచ స్థాయి చర్చలు జరుగుతున్న వేదికను కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తమ రాజకీయ నిరసనలకు వేదికగా మార్చుకున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతర్జాతీయ ప్రతినిధులు, టెక్ దిగ్గజాలు పాల్గొన్న ఈ సదస్సులో కాంగ్రెస్ కార్యకర్తలు షర్ట్‌లెస్ (చొక్కాలు లేకుండా) నిరసనలు చేపట్టడంపై మోడీ అసహనం వ్యక్తం చేశారు. ప్రపంచం ముందు దేశం పరువు తీస్తున్నారని, భారతదేశం గ్లోబల్ టెక్ హబ్‌గా ఎదుగుతున్న తరుణంలో, ఇటువంటి చర్యలు దేశ ప్రతిష్ఠను దిగజార్చుతాయని ఆయన మండిపడ్డారు. సదస్సును కాంగ్రెస్ తన మురికి రాజకీయాలకు వాడుకుందని ప్రధాని మోడీ విమర్శించారు. ప్రపంచం మొత్తం భారతదేశం వైపు ఆశగా చూస్తోందని, మన యువత మేధస్సును చూసి గర్విస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. కానీ విపక్షాలు మాత్రం ఇలాంటి గొప్పవేదికలపై బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ దేశ అభివృద్ధికి అడ్డుపడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎఐ వల్ల ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, లేదా నిర్దిష్ట అంశాలను లేవనెత్తుతూ కాంగ్రెస్ శ్రేణులు చొక్కాలు తీసి వినూత్న నిరసనకు దిగాయి. అయితే, టెక్నాలజీ సదస్సులో ఇటువంటి ప్రదర్శనలు అప్రస్తుతమని బీజేపీ వర్గాలు వాదిస్తున్నాయి. ఈ సమ్మిట్ కేవలం ఒక సమావేశం కాదని, ఇది భారతదేశాన్ని ఎఐక్యాపిటల్‌గా నిలబెట్టే ప్రయత్నమని బీజేపీ నేతలు, ప్రభుత్వ పెద్దలు అంటున్నారు. వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించే మార్గం ఇదని భవిష్యత్తు తరాలకు ఉపాధి కల్పించే దిశగా వేసిన అడుగు అని వాళ్లు చెప్పుకొస్తున్నారు. ఇలాంటి వేదికల్లో భారత పరువు నిలపాల్సిన ప్రతిపక్షాలు, విశ్వవేదికల సాక్షిగా స్వదేశపరువు తీసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

## ఎఐ సదస్సులో ఆ రెండు ఆవిష్కరణలు

### ప్రపంచ నేతలను ఆశ్చర్యపరిచాయి

జంతువుల చికిత్సకు, పురాతన గ్రంథాల సంరక్షణ కోసం ఎఐ వినియోగం: మన్‌కీ బాత్‌లో ప్రధాని



5లో




సిఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో ఆదివారం డిజిటల్ భారత్ నిధి- ఎపి ప్రభుత్వం మధ్య ఎంఓసి దృశ్యం

# యేడాదిన్నరలో ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్

టెక్నాలజీతో పౌర సేవలు సులభతరం

అంతర్జాతీయ స్థాయి విజ్ఞానాన్ని గ్రామీణ ప్రాంతాలకు చేరేలా చూడాలి

ఎఐతో మరిన్ని ఉద్యోగాలు వచ్చేలా యువతలో నైపుణ్యం పెంచుతున్నాం

ఇన్నోవేషన్లకు ఎపి టెస్ట్ బెడ్

గత ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను నాశనం చేసింది

రూరల్ డిజిటల్ కనెక్టివిటీపై జరిగిన ఎంఒసి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కీలక సహకార ఒప్పందం

5 లక్షల ఇళ్లకు ఫైబర్ కనెక్షన్లు ఇచ్చే లక్ష్యంతో ఎపిలో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్

సిఎం చంద్రబాబు- కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సమక్షంలో ఎంఒసి

**విజయవాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడాదిన్నర కాలంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ హైస్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్టులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలంటే ప్రతి ఇంటికీ డిజిటల్ కనెక్టివిటీ ముఖ్యమని సిఎం వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ కనెక్టివిటీ పెంచేలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదివారం సిఎం క్యాంప్ కార్యాలయంలో కీలక సహకార ఒప్పందం కుదిరింది. సుమారు 5లక్షల గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లకు ఫైబర్‌కనెక్షన్లు అందించే లక్ష్యంతో అమెండెడ్ భారత్ నెట్ ప్రాజెక్ట్‌ఎబిఎన్‌పి అమలు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఎపిలో ఎబిఎన్‌పి అమలుకు రూ.2,432 >>2

## సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు



**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆల్ ఇండియా సర్వీసెస్ రూల్స్ 1969 లోని రూల్ 3 ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణల ఏది ముందైతే అప్పటి వరకు సస్పెన్షన్ కొనసాగుతుంది. సునీల్‌కుమార్‌పై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనలకు వెళ్లడం, వైకాపా హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును వేధించిన కేసుతో పాటు అగ్రిగోల్డ్‌నిధుల దుర్వినియోగం వ్యవహారంలో సునీల్‌కుమార్‌పై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.

# టెక్నాలజీ పెరిగినా డాక్‌సేవక్‌లకు తిరుగు లేదు

దేశానికి కీలకమైన లాజిస్టిక్స్ వ్యవస్థ డాక్ సేవక్‌లే

ఎలక్ట్రిక్ సైకిళ్లు ఇచ్చి వారికి మరింత సదుపాయం కల్పించాలి

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే దేశంలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి

గుంటూరులో గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2లో






ఆదివారం తిరుమల విచ్చేసిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు. చిత్రంలో టిటిడి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి

# సేద్యానికి చేయూత

రూ.400కోట్లు నిధులు విడుదల చేయండి

సూక్ష్మసేద్యం విస్తరణ, నీటివనరుల సమర్ధ వినియోగానికి సహకరించండి

కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌కు రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు వినతి

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేయాలని,సూక్ష్మసేద్యం విస్తరణ నీటివనరుల సమర్ధ వినియోగంకు దోహదపడతుందని రాష్ట్రవ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుండి రావాల్సిన 400 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరారు. ఆదివారం ఉదయం తిరుమలలో కేంద్రవ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ను రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు, కేంద్ర పథకాల సమర్ధవంతమైన అమలుచేయడాన్ని కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు వివరించారు. రాష్ట్రంలో రైతులకు మద్దతుగా కేంద్రప్రభుత్వం అందిస్తున్న సహకారం,నిధులు,వివిధ పథకాలు అమలుపై మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో అమలవుతున్న సూక్ష్మ సేద్యం పథకానికి సంబంధించి కేంద్రం నుండి 695కోట్లు >>2

# మావోయిస్టు అగ్రనేత దేవ్ జీ లొంగుబాటు




సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి కూడా

తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయిన మరో 20 మంది మావోలు

ఆసిఫాబాద్ అటవీ ప్రాంతంలో లొంగిపోయినట్లు సమాచారం

ధ్రువీకరించిన చత్తీస్‌గఢ్ డిప్యూటీ సిఎం విజయ్ శర్మ

నేడు మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్న తెలంగాణ పోలీసులు?



మల్లా రాజిరెడ్డి(ఫైల్)

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మావోయిస్టు విముక్త్ భారత్ కోసం కేంద్రం చేబట్టిన ఆపరేషన్ గడువు మార్చి 31వ తేదీ దగ్గర పడుతున్న వేళ మావోయిస్టు పార్టీకి మరోసారి భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా వున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, నర్సింహా రెడ్డి అలియాస్ గంగన్న సహా 20 మంది తెలంగాణ పోలీసుల ఎదుట ఆదివారం లొంగిపోయినట్లు తెలిసింది. మావోయిస్టుల ఏరి వేతకు ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దులో గల కర్రెగుట్టల్లో కేంద్ర బలగాలు మరో సారి భారీగా కూంబింగ్ చేబట్టిన క్రమంలో వీరంతా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు సంప్రదింపులు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ ఆసిఫాబాద్ అటవీ ప్రాంతంలో తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలతో లొంగిపోయినట్లు సమాచారం. అయితే వీరి లొంగుబాటును >>2

## ఉగ్ర కుట్ర భగ్నం



8 మందిని పట్టుకున్న ఢిల్లీ పోలీసులు

తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆరుగురు, బెంగాల్‌లోమరో ఇద్దరు అరెస్టు

అరెస్టయిన వారిలో బంగ్లాదేశ్ పౌరులు

ఐఎస్ఐ, బంగ్లాదేశ్ లింకులు

దర్యాప్తు కోసం ఢిల్లీకి తరలింపు

2లో

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు



2లో

10,57,312 మంది విద్యార్థులు, 1,537 కేంద్రాలు ఏర్పాటు

ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారుల సూచన

# మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ లొంగుబాటు

>> తెలంగాణ పోలీ సులు ధృవీకరించక పోగా ఛత్తీస్‌ఘఢ్ డిప్యూటీ సిఎం విజయ్ వర్మ ధృవీకరించడం గమనార్హం. కాగా లొంగిపోయిన మావోయిస్టులను సోమ వారం హైదరాబాద్‌లో మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్నారని తెలిసింది. మరో వైపు దేవ్‌జీ లొంగు బాటుపై సోదరుడి కుమార్తె సుమ బావోద్వేగంతో కూడిన లేఖను మీడియాకు విడుదలచేశారు. మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతూనే వున్నాయి. ఇప్పటికే ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఎపిలతో పాటు తెలంగాణలో పదుల సంఖ్యలో నక్సలైట్లు ఆయుధాలతో లొంగిపోతుండడం తెలిసిందే. ఈ ఏడాది మార్చి ఆఖరుకు దేశంలో నక్సలైట్లు లేకుండా చేయడం లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్రం ప్రకటించి అందుకు అనుగుణంగా నక్సల్స్‌కు పట్టున్న ఛత్తీస్‌ఘఢ్‌లో వేల సంఖ్యలో కేంద్ర బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తుండడం విదితమే.

ఈ క్రమంలో ఛత్తీస్‌ఘఢ్‌తో పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లతో పాటు ఎపి లోనూ ఎన్‌కౌంటర్లు జరిగి పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిం చారు. ఇదే సమయంలో రెండు వేల మంది వరకు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేతలు పలువురు వుండగా ఎన్‌కౌంటర్లో మరణించిన వారిలో హిడ్మా సహా పలువురు కీలక నేతలున్నారు. అజ్ఞాతంలో వున్న నక్సలైట్ల కోసం కేంద్ర బలగాలతో పాటు ఆయా రాష్ట్రాల పోలీ సులు గాలింపు జరుపుతున్న వేళ మావోయిస్టు పార్టీలో మిగిలిన ఐదారు మంది అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, నర్సింహా రెడ్డి తదితరులు లొంగిపో యేందుకు సిద్ధంగా వున్నారని, ఇందుకోసం మధ్యవర్తులతో మాట్లాడుతున్నట్లు వారం రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఒక దశలో వీరంతా హైదరా బాద్‌లో లొంగిపోయారని ప్రచారం జరిగింది. అయితే వీరంతా ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ పోలీసులకు లొంగిపోయారని తెలిసింది.

రెండు నెలల క్రితం ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన 40 మంది నక్సలైట్లు ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. వీరంతా ఛత్తీస్ ఘడ్ నుంచి ఆసిఫాబాద్ అడవుల్లో రాగా ఇక్కడి పోలీసులు అదుపులోకి తీసు కున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే వీరంతా లొంగిపోయారని మ రుసటి రోజు డిజిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో డిజిపి సహా ఇతర ఉన్నతాధికారులు తెలిపారు. తాజా లొం గుబాటు కూడా ఇదే తరహాలో జరిగిందని సమాచారం. వీరి లొంగుబాటులో ఛత్తీస్‌ఘఢ్ కోబ్రా దళం అధికారులు తెలంగాణ పోలీసులకు సహకరించినట్లు తెలిసింది. కాగా లొంగిపోయిన నక్సలైట్లలో పలువురు అనారోగ్యంతో వుండడంతో ఆదిలాబాద్‌లో ఓ రహస్య ప్రాంతంలో వుంచి, వైద్యం, ఆహారం అందిస్తున్నట్లు తెలిసింది. వీరు కోలుకున్న తరువాత సోమవారం నాడు హైదరాబాద్‌లో మీడియా ఎదుట ప్రవేశపెట్టే వీలుందని తెలిసింది. కాగా దేవ్‌జీ స్వస్థలం జగిత్యాల జిల్లా కోరుట్ల. తెలంగాణలో నక్సల్స్ ఉద్యమంలో ఆయన అనేక హోదాలో పనిచేశారు. పార్టీ కార్యదర్శిగా వున్న నంబాళ్ల కేశవరావు ఎ దురు కాల్పుల్లో చని పోయాక దేవ్‌జీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. మరోవైపు అజ్ఞాతంలో వున్న నక్స లైట్లు వెంటనే లొంగిపోవా లని డిజిపి శివధర్ రెడ్డి కోరడం తెలిసిందే. రెండేళ్ల కాలంలో 588 మంది నక్సలైట్లు లొంగిపోయారని ఆయన తెలిపారు.

**నిజమేనని ఛత్తీస్‌ఘఢ్ డిప్యూటీ సిఎం వెల్లడి:** కాగా, మావోయిస్టు పార్టీ కార్యదర్శి దేవ్‌జీ సహా ఇతర అగ్రనేతలు లొంగిపోవడంపై తెలంగాణ పోలీసులు ధృవీకరించడం లేదు. ఇదంతా అవాస్తవమని వారు చెబుతున్నారు. అయితే ఛత్తీస్‌ఘఢ్ డిప్యూటీ సిఎం విజయ్ వర్మ మాత్రం మావోయిస్టు పార్టీ కార్యదర్శి దేవ్‌జీ సహా ఇతర అగ్రనేతలు లొంగిపోవడం నిజమేనని తెలిపారు. వారంతా తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తమకు సమాచారం వుందని రాయ్‌పూర్‌లో తెలిపారు. మావోయిస్టుల ఏరివేతలో ఇది కీలక ముం దడుగుగా ఆయన అభివర్ణించారు. నక్సలైట్లు ఎక్కడ లొంగి పోయినా ఒకటేనని ఆయన తెలిపారు. వచ్చే మార్చి నెలాఖరుకు నక్సలైట్లను ఏరివేస్తామన్న కేంద్ర లక్ష్యం కచ్చితంగా నెరవేరు తుందని ఆయన తెలిపారు.

**దేవ్‌జీ లొంగుబాటుపై సోదరుడి కుమార్తె బావోద్వేగ పోస్ట్**

ఇదిలావుండగా మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ లొంగపోయారన్న వార్తపై ఆయన సోదరుడి కుమార్తె సుమ ఆదివారం సోషల్ మీడియాలో బావోద్వేగంతో కూడిన పోస్ట్ వుంచడంతో పాటు మీడియాకు లేఖ విడుదల చేశారు. దేవ్‌జీ రాకకోసం తమ కుటుంబం ఎంతో కాలంగా ఎదురు చూస్తుందని, ఇది దశాబ్దాల నిరీక్షణగా ఆమె తెలిపారు. తన కొడుకు ఎప్పటికైనా తిరిగి రావాలని వృద్ధ తల్లిదండ్రుల ఆశ అని సుమా తెలిపారు. దేవ్‌జీ తనకు పెదనాన్న అవుతాడని, ఇప్పటి వరకు చూడలేదని, ఆయనను చూసేందుకు ఆసక్తిగా వున్నానని సుమా తెలిపారు. దేవ్‌జీ మాకు కొండంత ధైర్యమని ఆమె వెల్లడించారు. ఇంత కాలం అడవిబాట పట్టిన పెదనాన్న జనజీవన స్రవంతిలోకి రావడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఉగ్ర కుట్ర భగ్నం

## తమిళనాడు, బెంగాల్‌లో పోలీసుల దాడులు

### ఆరుగురు బంగ్లా టెర్రరిస్టుల సహా ఎనిమిది మంది అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో విధ్వంసం సృష్టించేందుకు పాక్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐ సహకారంతో బంగ్లా ఉగ్రవాదులు పన్నిన కుట్రను ఢిల్లీ పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్భంగా తమిళనాడు, బెంగాల్‌లో నిర్వహించిన దాడుల్లో ఎనిమిది మంది ఉగ్ర వాదులు అరెస్టయ్యారు. వీరిలో ఆరుగురు బంగ్లాదేశీయులు వుండగా ఇద్దరు స్థానికులు కావడం గమనార్హం. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా ఢిల్లీలో ఖలిస్థాన్ ఉగ్రవాదులకు అనుకూలంగా, కాశ్మీర్ పాక్‌దేనంటూ ఢిల్లీలోని పలు మెట్రో స్టేషన్‌లలో రెచ్చగొట్టే విధంగా పోస్టర్లు వెలిశా యి. ఖలిస్తాన్ కోసం ఢిల్లీలో విధ్వంసం సృష్టిస్తామని అందులో వుండంతో దీనిపై వున్న కుట్రను చేధించేందుకు రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు మె ట్రో స్టేషన్లలో వున్న పోస్టర్లను స్వాధీనం చేసుకుని పరిశీలించగా ఇందులో పాక్ ఉగ్రవాదుల హస్తం వున్నట్లు తేలింది. పాక్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐ సహకారంతో బంగ్లాకు చెందిన ఉగ్రమూకలు ఈ దాడులకు కుట్ర పన్నినట్లు తేలింది. వీరంతా తమిళ నాడు, బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిర్ధారణ అయ్యాక శనివారం రాత్రి ఢిల్లీ ప్రత్యేక బృందం పోలీసులు రెండు రాష్ట్రాలలో మెరుపుదాడులు నిర్వహించారు. తమిళనాడులోని తిరుప్పూరులో గల ఓ గార్మెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న ఆరుగురు ఇందులో భాగస్వాములుగా తేలడంతో వారిని అరెస్టు చేశారు. వీరంతా పాక్‌కు అనుకూలంగా జీహా దిని ప్రోత్సహించడం, ఖలీస్తాన్‌కు మద్దతు తెలపడం చేస్తున్నట్లు తేలింది. పట్టుబడ్డ ఉగ్రవాదులను మిజనూర్ రహమాన్ (33), మహమ్మద్ సపెట్ (35), ఒమర్ (32), మహమ్మద్ లిటన్ (40), మహమ్మద్ జగీత్ (40), మహమ్మద్ ఉజల్ (29)గా గుర్తించారు. వీరిని స్థానిక మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచి పిటి వారంట్‌పై వెంటనే ఢిల్లీకి తరలించారు. వీరు బంగ్లాదేశీయులు కాగా బెంగాల్‌కు చెందిన ఇద్దరి సహకారంతో నకిలీ ఆధార్ కార్డు లు, ఐడి కార్డులతో భారతీయులుగా చలామణి అవుతూ తమిళనాడులో ఉద్యోగం చేస్తున్నారు. వీరి వద్ద ఎనిమిది సెల్‌ఫోన్లతో నాటు 16 సిం కా ర్డులు, కొంత ఉగ్రవాద సాహిత్యం పట్టుబడింది. వీరికి సహకరించిన బెంగాల్‌కు చెందిన మరో ఇద్దరిని కూడా అరెస్టు చేశారు. బంగ్లాదేశీయులు ఎ ప్పటి నుంచి భారత్‌లో వుంటున్నారనే దానిపై విచారణ చేస్తున్నారు.

# హైస్పీడ్ ఇంటర్నెట్

>> కోట్ల మేర నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. ఎబిఎన్‌పి కోసం ఆంధ్రప్రదేశ్ భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎపిబిఐఎల్) పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌పివి ఏర్పాటు చేసింది. డిజిటల్ భారత్ నిధిరాష్ట్ర ప్రభుత్వం పరస్పర అంగీకారంతో నిధులు సమకూర్చి ప్రాజెక్టు అమలు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. సిఎం చంద్రబాబు, కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి బిసి జనార్దన్ రెడ్డి సమక్షంలో డిజిటల్ భారత్ నిధి- ఎపి ప్రభుత్వం మధ్య ఎంఒసి కుదుర్చుకున్నారు. డిజిటల్ భారత్ నిధి అడ్మినిస్ట్రేటర్ శ్యామల్ మిశ్రా, రాష్ట్ర ఐ అండ్ ఐ శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు ఎంఒసిపై సంతకాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఇన్‌ఫ్రా బలోపేతం, గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందించేలా సహకార ఒప్పందం చేసుకున్నారు. త్వరిగతిన అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, క్షేత్ర స్థాయి సమన్వయానికి పూర్తి సహకా రం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 13,426 గ్రామ పంచాయతీల్లో ప్రాజెక్టు అమలు చేసేలా ప్రణాళికలు రూపొందించారు. 1,692 ఫేజ్-1 పంచాయతీల్లోని నెట్ వర్క్ అప్ గ్రేడ్ చేయడం, 11,254 ఫేజ్-2లోని గ్రామాల డిజటల్ కనెక్టివిటీని పూర్తి చేయడం, ఇక కొత్తగా ఏర్పడిన 480 గ్రామ పంచాయతీలకు కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం వంటి వాటిపై ఈ ఎబిఎన్‌పి ప్రాజెక్టుతో పని చేయనుంది. 3,942 గ్రామాల్లో డిమాండ్ ఆధారంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంచే అంశంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. డిజిటల్ కనెక్టివిటీ ద్వారా డిజిటల్ గవర్నెన్స్, ఆన్‌లైన్ విద్య, టెలిమెడిసిన్, డిజిటల్ చెల్లింపులు, ఈగవర్నెన్స్ వంటి సేవలను మరింత బలోపేతం చేసేలా ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. ఈ సహకార ఒప్పందం కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "తొలిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు బాండ్ విడ్త్ పెంచమని బిఎస్ఎన్‌ఎల్‌ను అడిగాను. పెంచిన బ్యాండ్ విడ్త్‌తో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్సులు పెట్టేవాడిని. టెలికం రంగంలో సంస్కరణలు తీసుకురావాలని నాటి ప్రధాని వాజ్‌పేయిని కోరాను. అప్పట్లో జాతీయ స్థాయిలో కమిటీ వేస్తే టెలికం రంగంలో సంస్కరణలు చేపట్టాలని నివేదిక ఇచ్చాం. ఆ తర్వాత దేశవ్యాప్తంగా డిరెగ్యులేషన్ అమల్లోకి వచ్చింది. భారతదేశంలో డిజిటల్ విప్లవానికి, డిజిటల్ కనెక్టివిటీ ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా చక్కగా పని చేస్తున్నారు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**చక్కటి వ్యవస్థను నాశనం చేశారు:** "2014-19 మధ్య కాలంలో ఫైబర్ నెట్ వ్యవస్థను ఏర్పాటు చేశాం... కరెంట్ పోల్స్‌పై ఫైబర్ కేబుల్స్ వేసి కనెక్టివిటీ కల్పించాం. 9.78 లక్షల ఇళ్లకు ఫైబర్ నెట్ కనెక్షన్లు ఇచ్చాం. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం ఫైబర్ నెట్ వ్యవస్థను ఇబ్బందుల్లోకి నెట్టింది. గత ప్రభుత్వం దురుద్దేశ్యంతో చేసిన నిర్వాకం వల్ల కనెక్షన్ల సంఖ్య 3.80 లక్షలకు పడిపోయింది. ఇప్పుడు మళ్లీ కేంద్ర సహకారంతో డిజిటల్ కనెక్టివిటీని పెంచుతాం. వికసిత్ భారత్ 2047 దిశగా అడుగులు వేయడానికి ఈ చర్యలు ఉపకరిస్తాయి. ఏఐ క్వాంటం టెక్నాలజీలకు ప్రధాని చాలా ప్రాముఖ్యత ఇస్తున్నారు. అందుకే ఢిల్లీలో ఏఐ ఇంపాక్ట్ సదస్సు నిర్వహించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సుకు వివిధ దేశాల నుంచి దిగ్గజ కంపెనీలకు చెందిన ప్రముఖులు వచ్చారు. గ్లోబల్ నాలెడ్జిని గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకురావాలంటే బ్యాండ్ విడ్త్ పెరగాలి... దానికి కేంద్రం సహకరిస్తోంది. డిజిటల్ కనెక్టివిటీ ఉంటే ప్రజలకు సేవలు కూడా చాలా సులువుగా అందుతాయి. వాట్సాప్ ద్వారా 900కు పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీతో పట్టాదార్ పాస్ పుస్తకాలను ముద్రించి భద్రత కల్పిస్తున్నాం. భూ రికార్డులకు బ్లాక్ చైన్ టెక్నాలజీతో సెక్యూర్టీ కల్పిస్తున్నాం. టెక్నాలజీని అనుసంధానించి ప్రజారోగ్య రంగంలో సంజీవని ప్రాజెక్టు అమలు చేయబోతున్నాం. ఏఐ సహకారంతో విద్య, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. వివిధ ఏఐ అప్లికేషన్లను అందుబాటులోకి తెస్తాం. ఏఐతో ఉద్యోగాలు పోవడం కాదు.. ఉద్యోగాలు క్రియేట్ అయ్యేలా యువతలో నైపుణ్యం పెంచుతున్నాం" అని సిఎం చంద్రబాబు చెప్పారు.

**నెంబర్1 స్థానం దక్కించుకునే సత్తా బిఎస్ఎన్‌ఎల్‌ది**

"టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో... ఇతర దేశాల కంటే భారతదేశం చాలా ముందుంది. భారతదేశంలో బ్రాండ్ న్యూ టెక్నాలజీ అందుబాటులో ఉంది. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నేతృత్వంలో బిఎస్ఎన్‌ఎల్ నెంబర్1 నెట్ వర్క్ అవుతుందనే నమ్మకం ఉంది. బిఎస్ఎన్‌ఎల్ సంస్థకు ఆ కెపాసిటీ ఉంది. గూగుల్ డేటా సెంటర్ ఎపికి రాబోతోంది... విశాఖ నుంచి ఇతర దేశాలకు సబ్ సీ కేబుళ్ల ద్వారా డేటాను పంపే పరిస్థితి వస్తుంది. ఎపిలో 5 లక్షల మంది వర్క్ ఫ్రం హోం ద్వారా పని చేస్తున్నారు. పారిశ్రామిక విప్లవాన్ని భారతదేశం అందుకోలేకపోయింది. సర్వీస్ రంగాన్ని అందుకున్నాం అభివృద్ధి చెందుతున్నాం. ఎపిలో చాలా ప్రముఖ సంస్థలు, జిసిసిలు వస్తున్నాయి. వన్ ఫ్యామిలీవన్ ఏఐ ఎక్స్‌పర్ట్ అనే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ఐబిఎంటిసిఎస్‌ఎల్ అండ్ టి కన్సార్షియంతో దేశంలో తొలిసారి క్వాంటం కంప్యూటర్ తెస్తున్నాం. వచ్చే రెండు మూడేళ్లల్లో క్వాంటం కంప్యూటర్లను అమరావతి నుంచి ఉత్పత్తి చేయాలని ఆలోచన చేస్తున్నాం. బ్యూరోక్రసీ కూడా ఏఐలో నైపుణ్యం పెంచుకోవాలి. టెలికాం, టెక్నాలజీ రంగంలో ఎలాంటి ప్రయోగాలు చేయాలన్నా... టెస్ట్ బెడ్‌గా ఉండేందుకు ఎపి సిద్ధం" అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైబర్ నెట్ ఎండి గీతాంజలి శర్మ, బిఎస్ఎన్‌ఎల్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**విజయవాడ.ఫిబ్రవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2026 సోమవారం ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు ఇప్పటికే హాల్ టికెట్లు కూడా ఇంటర్ బోర్డు..విడుదల చేసింది.ఆయా తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచి అనుమతిస్తారు. పరీక్షల ప్రారంభ సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైన హాలులోకి అనుమతించరు.ఈ నిబంధన కచ్చితంగా అమలు చేస్తారు.సోమవారం నుంచి ఫస్ట్ ఇయర్ పరీక్షలు, మంగళవారం నుంచి సెకండ్ ఇయర్ విద్యా ర్థులకు పరీక్షలు మొదలవుతాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలకు మొత్తం 10,57,312 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇక ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,537 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో మంచినీటితోపాటు విద్యుత్, టాయిలెట్లు వంటి తదితర మౌలిక సదుపాయాలు విద్యార్థుల సౌకర్యార్థం కల్పించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి పి రంజిత్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయనున్నట్లు వివరించారు. అలాగే పరీక్షలు మరింత పారదర్శంగా జరిగేందుకు పరీక్ష గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాని, పటిష్ట నిఘాలో పరీక్షలు జరుగుతాయని అన్నారు. మరోవైపు పరీక్షల పర్యవేక్షణకు జిల్లా పరీక్ష కమిటీలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లు తనిఖీలు చే స్తాయని తెలిపారు. ఇంటర పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నాయి. మార్చి 3న జరగాల్సిన సెకండ్ ఇయర్ మ్యాథ్‌మెటిక్స్,సివిక్స్ పేపర్లు మార్చి 4కి, మార్చి 20న జరగాల్సిన ఫస్ట్ ఇయర్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, లాజిక్ పేపర్లు మార్చి 21కి మార్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలేజీలు గమనించాలని, తదనుగుణంగా పరీక్షలకు సిద్ధమవ్వాలని ఇప్పటికే బోర్డు సూచించింది కూడా. మార్చి 3న హోలీ, మార్చి 20 రంజాన్ పండగ సెలవుల నేపథ్యంలో ఈ మార్పు లు చేసింది. మిగిలిన పరీక్షలు యథాతథంగా గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయి. పరీక్షలు రాసే విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అ దనపు బస్సు సర్వీసులు నడపనుంది. ఈ మేరకు ఆర్టీసీని కోరినట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేసింది. చివరి నిమిషంలో గందరగోళానికి గురికాకుండా గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు,కాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమన్నారు. పరీక్షలకు సంబంధించి ఇతర సందేహాలు, సమస్యలకు 1800-425-1531 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా విద్యార్థులు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు.

# టెక్నాలజీ పెరిగినా డాక్‌సేవక్‌లకు తిరుగులేదు

**గుంటూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో అత్యంత కీలకమైన లాజిస్టిక్స్ వ్యవస్థగా డాక్ సేవక్‌లు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. టెక్నాలజీ పెరిగినా, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా డాక్ సేవక్‌ల స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని సిఎం స్పష్టం చేశారు. గుంటూరులో నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తపాలా శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోస్ట్ మాస్టర్‌లను సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ "గ్రామీణ డాక్ సేవకుల సేవలు చిరస్మరణీయం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పార్సిల్ వెళ్లాలంటే డాక్ సేవకుల వల్లే సాధ్యం. నేను చదువుకునే రోజుల్లో ఏ పని కావాలన్నా తపాలా వ్యవస్థపైనే ఆధార పడేవాళ్లం. గతంలో అతిపెద్ద కమ్యూనికేషన్ వ్యవస్థ పోస్టల్ సేవలే. పార్సిళ్లు, మనీ ఆర్డర్ల కోసం పోస్ట్ మ్యాన్ ఎప్పుడు వస్తారా అని ఎదురు చూసే పరిస్థితి. టెలీ కమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు రావాలని బలంగా కోరుకున్నాం. నేడు 4జీ సేవలు అందుబాటులోకి వచ్చినందుకు గర్వపడుతున్నాం. భారతీయ తపాలా శాఖకు ఉన్నంత నెట్‌వర్క్... మరే దేశంలోనూ ఏ పోస్టల్ సంస్థకు లేదు. మనకు స్వాతంత్రం రాక ముందు నుంచే బలంగా ఉన్న వ్యవస్థల్లో భారతీయ తపాలా శాఖ ఒకటి. దేశ స్వాతంత్ర్య పోరాటంలో పరోక్షంగా కీలక పాత్ర పోషించిన ఘనత పోస్టల్ శాఖకు ఉంది. దేశంలో 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసులు ఉంటే, అందులో 90 శాతం గ్రామాల్లోనే ఉన్నాయి. ఇందులో దాదాపు 2.7 లక్షల గ్రామీణ డాక్ సేవకులు పనిచేస్తున్నారు. మన రాష్ట్రంలో 9,100కు పైగా పోస్టాఫీసుల ద్వారా 17,000కు పైగా గ్రామీణ డాక్ సేవక్‌లున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందంటే అందుకు డాక్ సేవకులే కారణం. 33శాతం మేర డిబిటి ద్వారా ఆర్థిక సాయం డాక్ సేవకుల ద్వారానే జరడం అభినందనీయం. బ్యాంకింగ్ సేవలు, బీమా సేవలు, డిబిటి అనుసంధాన సేవలు, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు డాక్ సేవకుల ద్వారానే అందుతున్నాయి. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనకు డాక్ సేవకులు వెన్నెముక" అని సిఎం చంద్రబాబు అన్నారు.



ఆదివారం గుంటూరులో ఉత్తమ డాక్ సేవక్‌లకు ప్రశంసాపత్రాలు అందచేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు జోతిరాధిత్య సింధియా, పెమ్మసాని

**డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు:** "డాక్ సేవకుల గౌరవం పెంచేలా కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పనిచేస్తున్నారు. జ్యోతిరాదిత్య తండ్రి మాధవరావ్ సింధియాతో కలిసి పని చేశాను. విశాఖలోని గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరుంది. త్వరలోనే ఆ ప్రాంతాన్ని జ్యోతిరాదిత్య సందర్శించాలని కోరుతున్నాను. టెక్నాలజీ ఎంత పెరిగినా మానవత్వంతో పని చేసిది డాక్ సేవకులే. వారి కోసం కేంద్ర మంత్రి డ్రెస్ కోడ్‌ను డిజైన్ చేశారు. డాక్ సేవకులకు ఎలక్ట్రికల్ సైకిళ్లు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరుతున్నా. దీనివల్ల పొల్యూషన్ బెడద ఉండదు. డాక్ సేవక్‌లు విధులు నిర్వహించటంలోనూ చక్కగా ఉపయోగపడుతుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్‌తో డబుల్ స్పీడ్‌లో అభివృద్ధి**

"ఆనాడు టెక్నాలజీని ప్రమోట్ చేశాను. తాను రూపొందించిన విజన్ కారణంగా దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. 2047 నాటికి మన దేశం నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారుతో డబుల్ స్పీడ్‌లో అభివృద్ధి జరుగుతోంది. 20 నెలల్లో సంక్షేమం అందించాం. అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నాం. సుపరిపాలనకు నాంది పలికాం. వాట్సా ప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను పౌరుల ఇంటి వద్దకే అందిస్తున్నాం. గత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారి అన్నారు. దేవతల రాజధాని అమరావతి. ప్రపంచం మెచ్చేలా రాజధానిని నిర్మిస్తాం. గడిచిన ఐదేళ్లలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందే గోదావరిని పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా లాభాలబాట పట్టించాం. జనవరిలో రూ.54 కోట్ల లాభాలు ఆర్జించేందుకు ఎన్డీఏ పాలన సామర్థ్యమే కారణం. ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సుకు 80 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మన దేశ నూతన ఆవిష్కరణలు చూసి వారంతా ఆశ్చర్యపోయారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమం నిర్వహిస్తే దేశ పరువు తీసే విధంగా కాంగ్రెస్ అర్ధనగ్న ప్రదర్శనలు చేసింది. వారికి ఏఐ తెలీదు. టెక్నాలజీపై అవగాహన లేదు. బ్రాండ్ దెబ్బతీసేలా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు" అని ముఖ్యమంత్రి

# ట్రంప్ రిసార్టులో కాల్పులు: ఆగంతకుడు హాతం

**ఫ్లోరిడా, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యాజమాన్యంలోని ఫ్లోరిడా రిసార్ట్ లో తీవ్ర కలకలం రేగింది. పామ్ బీచ్‌లోని ప్రఖ్యాత మార్‌ఎలాగో ఎస్టేట్‌లోకి షాట్‌గన్, ఇంధనం క్యాన్‌తో చొరబడేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపారు. ఈ ఘటన గత అర్ధరాత్రి దాటాక 1:30 గంటల సమయంలో చోటుచేసుకుంది. మార్‌ఎలాగో రిసార్ట్ ఉత్తర గేటు నుంచి ఒక వాహనం బయటకు వస్తుండగా, అదే అదనుగా మరో వాహనంలో వచ్చిన ఆగంతకుడు లోపలికి ప్రవేశించాడు. అతని వద్ద షాట్‌గన్, ఇంధనంతో కూడిన క్యాన్ ఉండటాన్ని గమనించిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, పామ్ బీచ్ కౌంటీ షెరిఫ్ డిప్యూటీలు అతన్ని అడ్డుకున్నారు. ఆయుధాలు కింద పెట్టాలని ఆదేశించారు. ఆ వ్యక్తి ఇంధనం క్యాన్‌ను కింద పెట్టి, తన వద్ద ఉన్న షాట్‌గన్‌ను ఏజెంట్ల వైపు గురిపెట్టాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు అతనిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మరణించినట్లు పామ్ బీచ్ కౌంటీ షెరిఫ్ రిక్ బ్రాడ్‌షా ధృవీకరించారు. ఈ ఘటనలో సిబ్బంది ఎవరికీ గాయాలు కాలేదు. మృతుడిని నార్త్ కరోలినాకు చెందిన 20 ఏళ్ల యువకుడిగా అనుమానిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం అతను కనిపించడం లేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఘటన జరిగిన సమయంలో ట్రంప్, ఆయన భార్య మెలానియా వైట్‌హౌస్‌లో ఉన్నారు. నిందితుడి ఉద్దేశం ఏమిటి, అతని మానసిక పరిస్థితిపై ఎఫ్‌బీఐ దర్యాప్తు చేస్తోంది. గతంలో 2024లో ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన నేపథ్యంలో ఈ తాజా ఘటన భద్రతా వర్గాలను మరోసారి అప్రమత్తం చేసింది.

## వారం - వర్జ్యం

23-02-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
షష్ఠి ఉ.9.09
భరణి సా.4.32
వర్జ్యం : రా.3.49-తె.5.20
దు.ము.12.45-1.32,
2) మ.3.06-3.53
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రతి విషయంలోనూ గోప్యంగా వ్యవహరించే మీ వైఖరికి భిన్నంగా ఈరోజు ఒక కార్యక్రమాన్ని అత్యంత ఆర్భాటంగా ప్రారంభిస్తారు.

**వృషభం:** వ్యాపార పరంగా మీ వ్యూహాలు అంచనాలు మీరు ఊహించిన విధంగా వుంటాయి. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**మిథునం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలించవచ్చు. పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తిచేస్తారు.

**కర్కాటకం:** ఆలోచనలు మాత్రం స్థిరంగా ఉండవు. గృహ, స్థలం కొనుగోలు యత్నాలను వాయిదావేస్తారు. ఋణ వత్తిడులు.

**సింహం:** పండితులు, ప్రముఖులు కలుస్తారు. టెండర్స్, కాంట్రాక్ట్స్ వర్క్ ఆర్డర్స్ లాభదాయకంగా వుంటాయి. సోదరుల కలయిక.

**కన్య :** మీ ప్రవర్తనలో గానీ, వ్యవహారాలలో గానీ దాపరికం, ఏకాంత మవసరం. ఒక వ్యవహారంలో మర్మంగా వ్యవహరిస్తారు.

**తుల :** ఋణాలు ఇవ్వటం తీసుకోవటం వంటి లావాదేవీలు జరపకండి. సంతాన విషయంలో కొంత మానసిక ఆందోళనకు గురవుతారు.

**వృశ్చికం:** మీ కుటుంబ వ్యవహారాలలో అతిగా జోక్యం చేసుకునే వారిని ఆదిలోనే తృంచివేయండి.క్రయ విక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** తామరాకు మీద నీటి బిందువు లాగా ఉండటంవలన లాభ పడతారు. కారణం లేని చికాకులు ఎదురు అవుతాయి.

**మకరం:** రహస్య విరోధులపై విచారణలు, అభియోగాలు సంభవం. ఉమ్మడిగా సాగించే కృషికి ప్రతిఫలం లభిస్తుంది.

**కుంభం:** ఉద్యోగ పారిశ్రామిక రంగాలలో కొన్ని చిక్కులు ఎదురవుతాయి. ఆత్మీయులతో విహారయాత్రలు చేస్తారు.

**మీనం :** రావలసిన మొత్తాలు, క్లయిములు చెల్లించవలసిన వద్దులు పరిష్కార మవుతాయి. మీ కృషి ఫలిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కర్నూలులో విద్యార్థిని పట్ల టీచర్ అసభ్య ప్రవర్తన

## దేహశుద్ధి చేసిన తల్లిదండ్రులు

### విచారణకు ఆదేశించిన డి. సిఎం పవన్

**కర్నూలు, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** కామాంధుడైన ఓ ఉపాధ్యాయుడు తన విద్యార్థిని పట్ల అసభ్యంగా వ్యవహరించారు.. తల్లిదండ్రులు దేహ శుద్ధి చేశారు. విషయం అలా ఇలా వెళ్లి.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరకు వెళ్ళింది. ఆయన విచారించాలని సూచించారు. అయితే డీఈవో కార్యాలయ అధికారులు జరిగిందే వాస్తవమే.. పొరపాటున టీచర్ చేయి తగిలింది కానీ.. సదరు ఉపాధ్యాయుడు శ్రీరామచంద్రుడు అంటూ నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ఇవ్వడానికి ఎలాంటి ప్రలోభాలు పనిచేశాయి అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉపాధ్యాయుడిపై దాడి చేసినందుకు పోలీస్ కేస్ పెడతామని బాధితులను బెదిరించినట్లు కూడా తెలుస్తోంది. అధికారులకు విద్యార్థినిల రక్షణ పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అనే ప్రశ్న కూడా వినిపిస్తోంది. కర్నూలు నగరంలోని పాత కంట్రోల్ రూమ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ పాఠశాలలో ఒక టీచర్ అసభ్యంగా ప్రవర్తించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈనెల 18వ తేదీన పాఠశాలలోని ఒక విద్యార్థిని పట్ల అక్కడి హిందీ మాస్టర్ అసభ్యంగా ప్రవర్తించాడు. విద్యార్థినులను మందలించే విషయంలో ఆ ఉపాధ్యాయుడు నీచంగా ప్రవర్తించాడు. ఒక విద్యార్థిని పట్ల మాత్రమే అసభ్యంగా ప్రవర్తించి తగలకూడని చోట కొట్టాడు. ముమ్మాటికీ అది బ్యాడ్ టచ్. ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పింది. తల్లిదండ్రులు ఆగ్రహంతో పాఠశాలకు వచ్చి టీచర్ పై దాడి చేసి టీచర్ కు దేహ శుద్ధి చేశారు. ఈ విషయం జనసేన పార్టీ కార్యకర్తలైన జనసైనికులు గుర్తించి జనవాణి కార్యక్రమం ద్వారా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కర్నూలు జిల్లా ఉన్నతాధికారులకు తో మాట్లాడి ఈ విషయంపై విచారించాలని సూచించారు.

కర్నూలుజిల్లా డీఈవో సుధాకర్ డిప్యూటీ డిఈఓ శ్రీధర్ ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించారు. విచారణలో టీచర్ అసభ్యంగా ప్రవర్తించడం వాస్తవమే అని తేలింది. అదేవిధంగా తల్లిదండ్రులు దాడి చేసిన విషయం వాస్తవమేనని తేలింది. అయితే టీచర్ చేయి పొరపాటున తగలకూడని చోట తగిలిందని అతను సచ్ఛీలుడు అని తేల్చారు. ఆమేరకు నివేదిక ఇచ్చారు. బాధిత విద్యార్థినితో వీడియో వాయిస్ తీసుకొచ్చారు.

అదే క్రమంలో సహచర టీచర్లతోనూ అతను చాలా మంచివాడు అంటూ స్టేట్మెంట్ లు తీసుకొచ్చారు. అంతేగాక విద్యార్థిని తల్లిదండ్రులతో కూడా టీచర్ కు అనుకూలంగా స్టేట్మెంట్ తీసుకొచ్చారు. అది ఏదో చిన్న పొరపాటు అనే విధంగా వివరాలు సేకరించి నివేదిక రూపంలో డిఇఓ కు అందించారు. ఇందులో డి ఈ ఓ కార్యాలయ అధికా రులు విచా రించారా జరిగిన వాస్తవాన్ని అవాస్తవంగా తీర్చిదిద్దారా.. అనేది అర్థం కాని పరిస్థితి. ఇక్కడ జరిగిందేమంటే సదరు ఉపాధ్యాయుడు అలా ప్రవర్తించినట్లుఅంగీకరించాడు. అయితే తాను ఉద్దేశపూ ర్వకంగా ఏమిచేయలేదని విద్యార్థిని మందలించే క్రమంలో తన చేయి తగిలిందని తనకు ఎలాంటి దుర్దేశం లేదని చెబుతూ ఇది మొదటి తప్పుగా క్షమించాలని రాతపూర్వకంగా ఇచ్చినట్లు డీఈవో సుధాకర్ చెబుతున్నారు.

టీచర్ చేసిన నీచమైన పనికి విద్యార్థిని బాధపడటంతో ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు చెప్పుకుని ఏడ్చింది. పాప మాటలు విన్నవారు ఆగ్రహంతో దాడి చేశారు. మరి చిన్న పొరపాటు అయితే విద్యార్థిని బాధపడుతుందా.. తల్లిదండ్రుల ఆగ్రహంతో ఉపాధ్యాయుని పై దాడి చేయడాన్ని తమకు అనుకూలంగా మలుచుకుని.. అటు పాఠశాలలోని సహచర ఉపాధ్యాయులు డీఈ ఓకార్యాలయ అధికారులు విద్యార్థినిని,తల్లిదండ్రులను భయపెట్టారు. కీచక టీచర్ పై డీఈవో చర్యలు తీసుకుంటారు. అదే సమయంలో ఉపాధ్యాయుని పై దాడి చేసిన తల్లిదండ్రులపై పోలీస్ కేసు అవుతుందని భయపెట్టారు.

**వివరణ ...** ఈ విషయంపై డిఇఓ సుధాకర్ ను ప్రభాత వార్తా వివ రణ కోరగా ఈ సంఘటన 18వ తేదీ జరిగిన మాట వాస్తవమే. తమకు సమాచారం అందగానే విచారణకు ఆదేశించామన్నారు. డిప్యూటీ డిఇఓ ఆధ్వర్యంలో విచారించామని, ఇందులో సదరు ఉపాధ్యాయుడు పొరపాటున చేయి తగిలిందని ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని నివేదిక ఇచ్చారన్నారు. అయితే అధికారులు ప్రలోభాలతో విచారణ పక్కదారి పట్టించారు అనే విషయంపై తన విచారిస్తానని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ వివరణ ఇచ్చారు.

# విద్యార్థినిపై టీచర్లే అత్యాచారం

**భువనేశ్వర్,ఫిబ్రవరి 22:** స్కూల్ టీచర్లు ఒక బాలికను లైంగికంగా వేధించారు. పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత విద్యార్థిని కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఐదుగురు టీచర్లను అరెస్ట్ చేశారు. ఒడిశాలోని కేంద్రపారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 13ఏళ్ల బాలిక ఒక ప్రైవేట్ స్కూల్‌లో ఏడోతరగతి చదువుతున్నది. అయితే ఆ స్కూల్‌కు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులు చాలా కాలంగా ఆ విద్యార్థిని లైంగికంగా వేధిస్తున్నారు.

# సేద్యానికి చేయూత

>> రూపాయలు రావలసి ఉందని, ప్రస్తుతం 50కోట్ల రూపాయలు మాత్రమే విడుదలయ్యాయని వివరించారు. 645కోట్లు విడుదల చేయాల్సి ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిగిలిన కేంద్ర వాటా నిధులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిధులను ఆర్‌కెవివై, పిడిఎంసి పథకాల ద్వారా మంజూరుచేయాలని అచ్చెన్న కోరారు. త్వరితగతిన నిధుల విడుదలకు చర్యలు చేపడతామని కేంద్రమంత్రి చౌహాన్ హామీ ఇచ్చారు.

## అమరావతి కోసం కృష్ణానది వరద పరిరక్ష పనులకు రూ.308.60 కోట్లతో టెండర్లు

**రాజంపేట, ఫిబ్రవరి22 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి, కృష్ణా నదికి కుడి ఒడ్డున నేరుగా ఉండడంతో భవిష్యత్తులో వరద ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసు కుంది.ఉంది. రాజధాని!!కోర్ సిటీ జోన్‌లో దూరం చాలా తక్కువగా ఉండడం, !!కొత్త రాజధాని ప్రాంతం యొక్క పరిపాలనా, చట్టపరమైన న్యాయ కేంద్రం కృష్ణ నదికి కుడి ఉన్న నేపథ్యంలో వరద పరిరక్షణ పనుల కోసం ప్రపంచ బ్యాంకు ఏడిపి నిధులను కేటాయించింది. ఈ ప్రాంతంలోని కుడి ఒడ్డు ప్రాంతం వరదలకు గురయ్యే చదునైన, సారవంతమైన భూమిని కలిగి ఉండడంవల్ల నివాస ప్రాంతాలకు ముప్పు లేకుండా రక్షి ంచడానికి వరద రక్షణ గోడలను నిర్మించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ తాజాగా 308.60 కోట్ల రూపా యల అంచనా వ్యయంతో టెండర్లను పిలిచింది. రాజధాని నిర్మాణం పనులు భాగంగా ఈ 1 రహదారి ప్రాంతంలో 37వ ప్యాకేజ్ 104.55 కోట్ల తోను, 38వ ప్యాకేజీ 101.74 కోట్ల తోను, 39వ ప్యాకేజీ102.31 కోట్లతోనూ ఎడిసిఎల్ టెండర్లు పిలిచింది. టెండర్లు దాఖలు చేసేందుకు మార్చి 11 వరకు గడువు ఇచ్చారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ ను ఓపెన్ చేస్తారు. అనంతరం ఫైనాన్స్ బిడ్ ఓపెన్ చేసి టెండర్లు ఖరారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం

**- గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ**

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ఓటర్ల మదర్ లిస్ట్ (జనవరిఆరంభం -2026), (05ఫిబ్రవరి )వరకు అప్డేట్స్ తప్పనిసరిగా పొందాలని ఏపీ ఎన్నికల సంఘం వెల్లడించింది.ఓటర్లు జాబితా హార్డ్ కాపీలు మండలాల వారీగా డిప్యూటీ ఎంపీడీవోలకు అందజేయాలి. పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీకి సంబంధించిన ఓటర్లను వెరిఫై చేయాలి. గ్రామ పంచాయతీ వారీగా డాటా ఇన్‌పుట్ షీట్ తయారు చేసి మ్యాపింగ్ చేయాలి. నెట్ ఓటర్స్ సంఖ్య మండల నెట్ ఓటర్స్‌తో సరిపోలాలి ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదు. సాఫ్ట్‌వేర్ లో డాటా ఫీడ్ డోర్ నెంబర్ మరియు విలేజ్ వైస్ సార్టింగ్ చేసి ఫైనల్ ఓటర్ లిస్ట్ తయారు చేయాలి. డోర్ నంబర్ ఎర్రర్ ఉంటే కరెక్ట్ చేసి తిరిగి సార్టింగ్ చేయవచ్చే. సార్టింగ్ సాధ్యం కాకపోతే మాన్యువల్ మ్యాపింగ్ ద్వారా కూడా ఓటర్ లిస్ట్ తయారు చేసే అవకాశం ఉంది. పంచాయతీ రాజ్ యాక్ట్ -1994 సెక్షన్ -11 మరియు జీవో -254 నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రచురణ తేదీ:09-03-2026. ఈ సమాచారిన్న సంబంధిత సిబ్బందితో వెంటనే షేర్ చేయండి.

## ఎపి వాటా మేరకే 465 టీఎంసీలు వాడుకున్నాం

**- రాష్ట్ర జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి**

**విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత నీటి సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ కృష్ణా నది నుంచి 465.66 టీఎంసీలు నీటిని వినియోగించుకుంది. అంటే, మా వాటా మేరకు మాత్రమే తీసుకున్నాం. రెండు రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకున్నాం. ఇంకా ఏపీకి ఉమ్మడి జలాశయాల్లో 40.51 టీఎంసీల నీళ్లు వాడుకునే హక్కు ఉంది అని రాష్ట్ర జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి కృష్ణా బోర్డు ఛైర్మన్‌కు లేఖ రాశారు. వరద కాలంలో మళ్లించిన నీటిని లెక్కలోకి తీసుకోకూడదు. ఆ నీటిని లెక్కించినా రాష్ట్ర వాటాగా పరిగణించకూడదు. సాగర్ కుడి, ఎడమ కాలువల కింద సాగు, తాగునీటి అవసరాలకు మే నెలాఖరు వరకు 73.50 టీఎంసీలు నీరు అవసరం అని లేఖలో పేర్కొన్నారు. 2025-26 నీటి సంవత్సరంలో శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం ఆశించిన మేర వచ్చింది. 2025 జూన్ 13 నుంచి నవంబరు చివరి వరకు 2,343 టీఎంసీల జలాలు ఈ రిజర్వాయర్‌కు చేరాయి. జూరాల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు కృష్ణాలో మిగులు జలాలున్న సమయంలో 58 రోజుల పాటు 1513 టీఎంసీలు శ్రీశైలానికి వచ్చాయి. అలా భారీగా వరద పోటెత్తిన సందర్భంలోనే విద్యుత్ కేంద్రం, స్పిల్ వేతో పాటు శ్రీశైలం అన్ని అవుట్ లెట్‌ల ద్వారా నీళ్లు వదిలేశాం. వెరసి, నీటి వనరులను ఉత్తమంగా వినియోగించాం.

## కార్యకర్తలకు సొంత ఇల్లులా పార్టీ కార్యాలయం



**ప్రజల సేవకు కృతనిశ్చయంతో పనిచేస్తాం**

**తిరుపతిలో టిడిపి ప్రాంతీయకార్యాలయం భూమిపూజ**

**తిరుపతి,పిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** కార్యకర్తలకు సొంత ఇల్లులా పార్టీ కార్యాలయాన్ని నిర్మించి ,అందుబాటులో ఉండేలా చూస్తామని తెలుగుదేశంపార్టీ నాయకులు ముక్తకంఠంతో తెలిపారు. ప్రజల సేవకు పార్టీ నాయకులు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. తిరుపతి జిల్లాలో నూతనంగా టిడిపి పార్టీ కార్యాలయం నిర్మాణానికి ఆదివారం ఉదయం ఎంఆర్‌పల్లి అవిలాల మార్గంలోని శ్రీజడెయిరీ సమీపంలో భూమిపూజ నిర్వహించారు.తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షురాలు పనబాకలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దివాకర్‌రెడ్డి, రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, యాదవ సంక్షేమకార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బొజ్జలసుదీర్‌రెడ్డి, నెలవల విజయశ్రీ, పార్టీ నాయకులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, దంపూరి భాస్కర్, రవినాయుడు, శ్రీధర్‌వర్మ, మన్నెం శ్రీనివాసులు, జెబి శ్రీనివాస్ తదితరులు పాల్గొని శాస్త్రోక్తంగా టిడిపి కార్యాలయానికి భూమిపూజ చేశారు.

త్వరగా భవననిర్మాణం పూర్తిచేసి కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. శ్రీవారి పాదాలచెంత టిడిపి కార్యాలయం నిర్మించుకోవడంఆనందంగా ఉందన్నారు.

## మాజీ ఎంపి బుట్టా రేణుక ఆస్తుల వేలం!



**కర్నూలు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** వైసీపీ నాయకురాలు మాజీ ఎంపీ బుట్ట రేణుక ఆమె భర్త నీలకంఠకు చెందిన కోట్ల రూపాయల ఆస్తులను వేలం వేయడానికి ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. బుట్ట ఇన్ఫ్రాస్ట్రక్చర్, బుట్ట కన్వెన్షన్ సర్వీసెస్, మేరీడి యాన్ ఎడ్యుటెక్ సంస్థల పేరుతో గతంలో వీరు తీసుకున్న 340 కోట్ల రుణం వడ్డీలతో కలిపి ప్రస్తుతం 782 కోట్ల భారీ బకాయిగా మారింది. ఈ బకాయిల వసూలు కోసం వారు తనకబెట్టిన అత్యంత ఖరీదైన ఆస్తులు కూకట్పల్లిలోని మెరీడియన్ స్కూల్ సుమారు 65 కోట్లు బంజారా హిల్స్లోని స్కూల్ భవనం ఫర్నిచర్ కంప్యూటర్లతో పాటు మాదాపూర్ సమీపంలోని ఖానామెట్ లో ఉన్న 725 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు ప్రసిద్ధ బుట్టా కన్వెన్షన్ సెంటర్లను మార్చి 24న ఈ వేలం వేయనున్నారు. బుట్టా రేణుక ఒక సాధారణ బిసి సామాజిక వర్గానికి చెందిన మహిళగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఒక పక్క వ్యాపారవేత్తగా రాణిస్తూనే మరోపక్క వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా గుర్తింపు పొందారు. 2014లో వైసీపీ తరఫున కర్నూలు ఎంపీగా గెలిచిన ఆమె ఆ సమయంలో ఆ పార్టీకి ఉన్న బలమైన బీసీ నేతల్లో ఒకరిగా నిలిచారు. రాజకీయాల్లోకి రాకముందే ఆమె కుటుంబం విద్యాసంస్థలు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో భారీగా పెట్టుబడులను పెట్టినప్పటికీ నేడు ఆ ప్రతిష్టాత్మక ఆస్తులన్నీ వేలానికి రావడం ఆమె ఆర్థిక పతనానికి అద్దం పడుతోంది. కోవిడ్ వళ్ళ వ్యాపారాలు దెబ్బ తిన్నాయని రుణాన్ని రీషెడ్యూల్ చేయాలనీ వారు కోరినప్పటికీ నిబంధనల ప్రకారం చెల్లింపులు జరగకపోవడంతో ఎల్ఐసి ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక బహిరంగ వేదికపై బుట్టా రేణుక సామాజిక వర్గాన్ని ప్రస్తావిస్తూ ఆమె ఆర్థిక స్థితిగతులపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఆమె ఆర్థికంగా అంతంత మాత్రమే అని ఆమె వద్ద పెద్ద ఆస్తులు లేవని జగన్ మాట్లాడటం అప్పట్లో పెద్ద దుమారాన్ని రేపింది వందల కోట్ల వ్యాపారాలు చేస్తున్నా ఒక ఎంపీ స్థాయి మహిలను అలా తక్కువ చేసి మాట్లాడటంపై అప్పట్లో నెటిజన్లో తీవ్రంగా ట్రోల్ చేశారు. కానీ నేడు సీన్ కట్ చేస్తే ఆమె ఆస్తులన్నీ వేలానికి వచ్చి నిజంగానే ఆర్థికంగా రోడ్డున పడే పరిస్థితి రావడం గమనార్హం . నాడు జగన్ ఏదో ఉద్దేశంతో అన్న మాటలు నేడు ఆమె పరిస్థితికి అక్షరాలా సరిపోతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. రాజకీయంగా జగన్ ఇచ్చిన హామీలను నమ్మి టిడిపిని వీడి తిరిగి వైసిపిలోకి వచ్చిన బుట్టా రేణుకకు ఐదేళ్ల అధికార కాలంలో కనీసం ఎమ్మెల్సీ పదవి కూడా దక్కకపోగా 2024 ఎన్నికల్లో సీటు కూడా నిరాకరించడం గమనార్హం ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు అందకపోవడం లేదా రాజకీయ సహకారం లేకపోవడంతోనే ఈ ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయని ప్రచారం సాగుతోంది. ఒకవేళ ఆమె టిడిపిలోనే కొనసాగి ఉంటే బీసీ కోటాలో కచ్చితంగా మంత్రి అయ్యే వారని జగన్ హామీలు నమ్మి అటు రాజకీయ పదవులు ఇటు వ్యాపార సామ్రాజ్యం రెండిటిని కోల్పోయారని ఆమె అనుచరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రుణాల వ్యవహారం ఇప్పటికే నేసీఎల్ టి పరిధిలో ఉండగా మార్చి 24 న జరగనున్న వేళా ఆమె భవిష్యత్తును నిర్ణయించనుంది.

## సమస్యలు మా దృష్టికి తీసుకురండి

### : డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి



**తిరుపతి,పిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం పరిధిలోని తొమ్మిదిజిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేటి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు "డయల్ యువర్ ఎస్పీడిసిఎల్ సిఎండి కార్యక్రమం" నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ సిఎండి సిఎండి శివశంకర్ లోతేటి స్వయంగా పాల్గొని వినియోగదారుల సమస్యలపై పరిష్కారం చూపుతారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8.30 నుండి 9.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు. జిల్లాస్థాయిలో తమ విద్యుత్ సమస్యలను సూపరింటెండింగ్ ఇంజనీర్ దృష్టికి తీసుకు వచ్చేందుకు వీలుగా వినియోగదారులు తిరుపతి: 8712652679చిత్తూరు: 7993 147979 నెల్లూరు: 08612320427 అన్నమయ్య: 94408 17449కడప: 08562242457 కర్నూలు: 7382614308 నంద్యాల: 73826 18976అనంతపురం: 9154790 350శ్రీసత్య సాయి: 9963707847 సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## దేవుడితో రాజకీయం చేసే వైఎస్సార్సీకి గుణపాఠం

**- 7 జిల్లాల్లో టిడిపి కార్యాలయాల నిర్మాణం - పార్టీకి కార్యకర్తే అధినేత**

**- పార్టీ కార్యాలయ నిర్మాణ భూమిపూజలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపి దగ్గుమళ్ళ, జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడుషణ్ముగరెడ్డిలు**

**చిత్తూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారితో రాజకీయం చేస్తున్న ప్రతిపక్ష వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మరోసారి గుణపాఠం తప్పదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు అన్నారు. చిత్తూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ప్రభుత్వ విప్, జిడినెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చిత్తూరు మేయర్ అముద తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పని చేయడం సంతోషంగా వుందని, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో ఏడు జిల్లాల్లో నూతన పార్టీ కార్యాలయాల నిర్మాణం చేపట్టాలని పార్టీ అధినేత నిర్ణయించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత అని, పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎంపీలు, ఎమ్మెల్యేలు అందుబాటులో వుండటం కోసం జిల్లా కేంద్రంలో నూతన హంగులతో జిల్లా పార్టీ కార్యాలయంను నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్పొరేట్ హంగులతో నిర్మించున్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ నాయకులకు ఒకొక్క గది నిర్మిస్తున్నామన్నారు.



భూమి పూజ చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపి దగ్గుమళ్ళ, అధ్యక్షుడు షణ్ముగంరెడ్డి

అలాగే కార్యకర్తలకు సైతం రాత్రి బస చేయడానికి వీలుగా కార్యాలయ నిర్మాణం వుంటుందన్నారు.

ప్రతిపక్ష వైకాపా తన రాజకీయ మనుగడ కోసం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతుందని ధ్వజమెత్తారు.

## కేంద్రం సహకారంతో కాణిపాకం ఆలయ అభివృద్ధి : మంత్రి రామ్మోహన్‌నాయుడు

**కాణిపాకం,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాణిపాకం ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌తో కలసి ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. కాణిపాకం ఆలయ దర్శనానంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 25 ఏళ్ళ క్రితంతో పోలిస్తే కాణిపాకం ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నేడు కాణిపాకం ఆలయం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్నట్లు తెలిపారు. అయితే పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయం మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ అభ్యర్థన మేరకు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ప్రశాంత్ పథకంలో చేర్చి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేస్‌బాబులు కేంద్రంలో మోదీ ఇస్తున్న సహకారంలో రాష్ట్రాన్నా బ్రాండ్ అంబాసిడర్‌గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. దేశంలోని పెట్టుబడులే కాకుండా ప్రపంచంలో వున్న పెట్టుబడులకు కూడా ఏపీ కేంద్రంగా అభివృద్ధి తయారైందన్నారు.భవిష్యత్తు టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంల వేదికగా తయారైందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో ప్రజాపాలన సాగుతోందని, ఇందుకు స్వామివారి ఆశీస్సులు కూడా కావాలని ప్రార్థించినట్లు మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కాణిపాకంలో కొనసాగుతున్న భక్తుల రద్దీ కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అలయం ఆదివారం కూడా భకు ంతల రద్దీ కొన సాగింది. సాధారణంగా ఆలయంలో వారంతపు రోజులు శని, ఆదివారాలు, వరుస సెలవు రోజుల్లో భారీ స్థాయిలో రద్దీ వుంటుంది. ఈ మేరకు శని,ఆదివారాలు వారంతపు రోజులు కావడం



మంత్రి రామ్మోహన్‌నాయుడు,గల్లా జయదేవ్‌లకు స్వామివారి జ్ఞాపికలను అందజేస్తున్న ఛైర్మన్ ఇఒలు

ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చారు.ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు తిరుమల వెళ్ళే భక్తులు కూడా కాణిపాకం స్వామివారి దర్శనార్థం భారీగా తరలి రావడంతో ఆలయంలో తీవ్రస్థాయిలో రద్దీ నెలకొంది. దీనితో ఆలయంలోని క్యూలైన్లుతో పాటు క్యూకాంప్లెక్స్ పూర్తిగా నిండి పోవడంతో స్వామి దర్శనం కోసం ఆలయం వెలుపల బారులు తీరి నిలబడ్డారు. దీనితో భక్తులు గంటల తరబడి స్వామి దర్శనం కోసం వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

# తిరుమల సమాచారం

## 26నుండి తెప్పోత్సవాలు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక సాలకట్ల తెప్పోత్సవాలు ఈనెల 26వతేదీ నుండి ఐదురోజులు వైభవంగా జరగనున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, నీటివిభాగం అధికారులు బలమైన తండ్లతో



తెప్పను తీర్చిదిద్దారు. నేటి సాయంత్రం పుష్కరిణిలో తెప్పలను ట్రయల్‌రన్ నిర్వహించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దనున్నారు .తిరుమలలో శ్రీవారి ఆలయానికి పక్కనే ఉన్న పవిత్రమైన స్వామివారి పుష్కరిణిలో ఐదురోజులు జరిగే ఈ తెప్పోత్సవాలకు టిటిడి అన్ని చర్యలు తీసుకుని ఏర్పాట్లు చేస్తుంది. ఫిబ్రవరి 26వతేదీ గురువారం సాయంత్రం నుండి మార్చి 2వతేదీ సోమవారం వరకు ఐదురోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ తెప్పోత్సవాలు ప్రతిరోజూ రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఆలయ పుష్కరిణిలో వేడుకగా నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు సాయంత్రం సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తిగా తెప్పలపై పుష్కరిణిలో మూడుచుట్లు తిరిగి రెండవరోజు మూడుచుట్లు, మూడవరోజు ఐదు చుట్లు. నాలుగు,ఐదు రోజుల్లో పలురకాల అలంకరణల్లో మలయప్ప తెప్పలపై విహరి స్తారు.రెండురోజులు సహస్ర దీపాలంకారసేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దు చేశారు.

## శ్రీవారి దర్శనంతో మనసు ఆనందం లోకక్షేమం కోసం భగవంతుని ఆశీస్సులుండాలి

**- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్**

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాత వార్త ప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళ రూపం దర్శనంతో మనసు ఆనందంగా ఉందని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్ విశ్వాసం



వ్యక్తం చేశారు.భగవంతుని ఆశీస్సులతో లోకక్షేమంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భారతదేశం అన్ని రంగాల్లో మరింతగా అభివృద్ధిచెందాలని, ఆ దేవదేవుని కరుణాకటాక్షాలు మెండుగా కలగాలని వేడుకున్నానన్నారు. భారతదేశం అభివృద్ధిని ప్రపంచదేశాలు కూడా గుర్తిస్తున్నాయన్నారు. ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న కేంద్రమంత్రి చౌహాన్‌కు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, బిజెపి నాయకులు రమేశ్‌నాయుడు, పురుషోత్తంనాయుడు కేంద్రమంత్రి వెంట ఉన్నారు. ఆలయంలోపల శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా : మంత్రి అచ్చెన్నాయుడు

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. చేస్తున్న అభివృద్ధితో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఆదివారం ఉదయం మంత్రి అచ్చెన్నాయుడు కుటుంబంతో కలసి వేంకటేశ్వర



స్వామికి మొక్కులు తీర్చుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రభుత్వ విఫ్ బొలిశెట్టి శ్రీనివాస్ శ్రీవారిని దర్శించుకున్నారు.

## అనంతాళ్వార్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం: టిటిడి జెఇఒ డాక్టర్ శరత్

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** వైష్ణవ భక్తాగ్రేసరుడు, ఆళ్వారులలో అనంతాళ్వార్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ పేర్కొన్నారు. తిరుమలలోని అనంతాళ్వార్ తోట (పురశైవారితోట) లో అనంతాళ్వార్ 972వ అవతార మహోత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఇఒ డాక్టర్ శరత్ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ



అనంతాళ్వార్ అవతార మహోత్సవాల్లో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. భక్తి అంటే ప్రార్థన మాత్రమే కాదని, భక్తి అంటే సేవ అని నిరూపించిన మహానుభావుడు అనంతాళ్వార్ అని కీర్తించారు. 972 సంవత్సరాలుగా అనంతాళ్వార్ వంశీకులు శ్రీవారికి పుష్ప కైంకర్యం చేస్తున్నారని, వారి పరంపర ఎల్లప్పటికీ కొనసాగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా అనంతాళ్వార్ వంశీకులు నాలాయిర దివ్య ప్రబంధ గోష్ఠిగానం నిర్వహించారు. అనంతరం పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా వేంకటాచల ఇతిహాసమాల, రామానుజులవారి తిరుమల యాత్ర, స్వామి పుష్కరిణి వైభవం, శ్రీ రామాయణ కాలక్షేపం, తిరుమలనంబి - తన్నీరముదు ఉత్సవం, మూలవర్ల తిరుమంజనం - తిరునామం, తిరుమలలో రామానుజ సన్నిధి ప్రతిష్ట, సహస్రనామార్చన వైభవం, తిరుమలలో జీయర్ మఠం స్థాపన, శ్రీవారి సుప్రభాతంఏకాంత సేవ, తిరుమలలో దివ్యప్రబంధ క్రమం, తిరుమలలో పుణ్య తీర్థాలు తదితర అంశాలపై వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పండితులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో అనంతాళ్వార్ వంశస్తులు వేంకట కృష్ణ స్వామి, భరద్వాజస్వామి, తదితరులు

## ట్రెజరీస్, అకౌంట్స్ గెజిటెడ్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి

**సంఘం అధ్యక్షుడు కె.రాజకుమార్, కార్యదర్శి డిజె సంపత్ కుమార్**

విజయవాడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ట్రెజరీస్ మరియు అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ ఎన్నికలు ఆదివారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం బాలోత్సవ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారి జి.నాగసాయి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పర్యవేక్షణలో పారదర్శకంగా, సజావుగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన గజిటెట్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సంఘ ఐక్యతను చాటారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కే.రాజకుమార్ మాట్లాడుతూ ట్రెజరీ మరియు అకౌంట్స్ శాఖల ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు తన వంతు నిస్వార్థంగా కృషి చేస్తానని తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సేవా పరిస్థితుల మెరుగుదల తమ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ప్రభుత్వంతో సానుకూల చర్చలు జరిపి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన డి.జే సంపత్ రావు మాట్లాడుతూ సభ్యుల ఐక్యతే సంఘ బలమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రెజరీ మరియు అకౌంట్స్ అధికారుల సమస్యల పరిష్కారానికి సంఘం సమిష్టిగా కృషి చేస్తుందని తెలిపారు. సేవా పరమైన అంశాల్లో పాదర్శకత, సమర్థత, సభ్యుల న్యాయ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. కె.రాజ్‌కుమార్ అధ్యక్షునిగా డి.జె. సంపత్ రావు ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షునిగా ఎండీ, మజహార్ బేగ్ ఉపాధ్యక్షునిగా పి.వి.నారాయణ ఉపాధ్యక్షునిగా సీహెచ్.శ్రీనివాసులు ఉపాధ్యక్షునిగా కె.బరద్వాజ ఉపాధ్యక్షుడు, జి.నిర్మలమ్మ ఉపాధ్యక్షురాలు,

కె.రాజు ఆర్గనైజింగ్ కార్యదర్శి, పి.శ్యామ్ ప్రసాద్ కార్యదరిశ, పి పార్థసారథి కార్యదర్శి, ఇ.సుబ్బారాయుడు కార్యదర్శి, కె.వి.సురేష్ బాబు కార్యదర్శి, ఎస్.కె.మక్బూద్ కార్యదర్శిగా బి.రవీంద్రరెడ్డి కార్యదర్శిగా. పి.మాధవి కార్యదర్శిగా ఎం రాజ్యలక్ష్మి ట్రెజరర్‌గా నూతన కార్యవర్గం ఎన్నికయింది..

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడిన వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-ఆండర్సన్

# వన్యప్రాణులను కాపాడుకోలేమా?

అటవీ రక్షణకు వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా అడవులను ధ్వంసం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేస్తామని అటు కేంద్రపాలకులు, ఇటు ఆయా రాష్ట్రాల పాలకులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు లభించడం లేదు. అంతకంతకు అటవీ విధ్వంసం పెరిగిపోతున్నది. కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నింటికి మించి రాజకీయ జోక్యంతో చట్టాలు నిరుపయోగం అవుతున్నాయి. అరణ్యాలను స్మగ్లర్లకు వదిలి కొందరు అధికారులు జనారణ్యాలకే పరిమితం కావడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. ఒకనాడు దేశంలో కాకులు దూరని కీకారణ్యాలుగా పేరొందిన అరణ్యాలు సైతం మైదానాలుగా మారిపోతున్నాయి. ఈ అటవీ సంపదతోపాటు వీటి ఆధారంగా శతాబ్దాల తరబడి జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుత పులులు, దుప్పులు, అడవి పందులు, ఏనుగులు, ఇలా ఒక్కటేమిటి సమస్త ప్రాణులు వేటగాళ్ల బారినుంచి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అడవుల విస్తీర్ణం తగ్గడం, స్మగ్లర్ల కార్యకలాపాలు పెరగడంతో ఈ వన్యప్రాణులకు అటవీ ప్రాంతాల్లో ఆహారం దొరకక జనారణ్యాలపై పడుతున్నాయి. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాల్లోకూడా పులులు,ఎలుగుబంట్లు, ఏనుగులు, అడవిపందులు తదితర వన్యప్రాణులు ఎన్నో జనారణ్యంలోకి చొచ్చుకువచ్చి ఆహారం కోసం రైతుల పంటలపై పడుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం తదితర ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాయలసీమలోని చిత్తూరు ప్రాంతంలో అడవి ఏనుగులు పంటలపై దాడిచేస్తున్నాయి. దీంతో ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి సాగు చేసుకున్న పంటలు నోటికి అందుతున్న దశలో వన్యప్రాణులు ధ్వంసం చేస్తుండటంతో పురుగు మందులు, కరెంటు తీగలు పెట్టి కొందరు చంపుతున్నారు. ఇది రాను రాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ఆహారం కోసం ఆ తర్వాత సరదాగా ఆరంభమైన వన్యప్రాణుల వేట ఇప్పుడు వ్యాపారంగా మారిపోయింది. ఆదిమానువుని జీవనం వేటతోనే ఆరంభమైనట్లు చరిత్ర చెబుతున్నది. కేవలం తమ ఆకలి తీర్చుకునేందుకే ఆనాటి ఆదిమానవుడు వేటాడేవారని చరిత్ర ఆధారాలు వెల్లడిస్తున్నాయి. రాజుల కాలంలో వేటను సరదాగానో, తమ ప్రతిష్టకోసం కొనసాగించారు. ఆ తర్వాత వేట క్రమేపీ వ్యాపారంగా రూపాంతరం చెందడంతో 1526 నుండి 1857 వరకు వేటజోరుగా సాగినట్లు ఆధారాలున్నాయి. మనదేశానికి బ్రిటిష్ కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభం అయింది. దీంతో వన్యప్రాణులతోపాటు ప్రధానంగా పులుల సంఖ్య విపరీతంగా పడిపోయింది. స్వాతంత్య్రం వచ్చేనాటికి దేశంలో నలభై వేలకుపైగా పులులు ఉండగా, 1972 ప్రాంతానికి మూడువేల వరకు తగ్గిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతితోపాటు మరికొన్ని వన్యప్రాణుల జాతి కూడా ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళనలు వ్యక్తం కావడంతో ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని 1972 సంవత్సరంలో ప్రవేశపెట్టారు. వేటాడటం నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులోభాగంగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇరవైమూడు టైగర్ ప్రాజెక్టులను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలంవల్ల ఒక ప్రాజెక్టు ప్రారంభమైంది. అయినా ఆశించిన మేరకు పెద్దపులుల సంఖ్య పెరగడం లేదని చెప్పొచ్చు. ముఖ్యంగా అడవుల్లో వేట కారణంగా జింకలు,కుందేళ్ల లాంటి వన్యప్రాణుల సంఖ్య తగ్గిపోవడంతో పులులు ఆహారం దొరకక జనారణ్యంలోకి ప్రవేశిస్తున్నాయి. రైతుల పశువులు, గొర్రెలు, మేకలు లాంటి వాటిపై దాడి చేసి చంపుతున్నాయి. దాదాపు ఏడువందల కిలోమీటర్లకుపైగా ప్రయాణించి పెద్దపులి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చేరుకున్నది. ఆహారం దొరకక పశువులపై దాడి చేస్తున్న దానిని పట్టుకునేందుకు పెద్దఎత్తునే ప్రయత్నం చేశారు. అదృష్టవశాత్తు అది ఒక ఇంట్లోకి దూరడంతో మత్తుతూటాతో పట్టుకొని ముందు జూకు తరలించి ఆతర్వాత అభయారణ్యాలకు పంపారు. ప్రస్తుతం సిద్ధిపేట జనగాం జిల్లాలో మరొక పెద్దపులి తిరుగుతున్నది. దాన్ని పట్టుకునేందుకు గత నెల రోజులుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఆ ప్రాంతవాసులుకు ఈ పులివల్ల ఇబ్బందులు, భయాందోళనలు కలుగుతున్న మాట వాస్తవమేకావొచ్చు. అసలు ఆ పులి ఎందుకు అరణ్యాలను వదిలి వస్తున్నదో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అడవులు అంతరించడం, జనసంచారం పెరిగిపోవడం, జంతువుల సంఖ్య తగ్గిపోతుండడంతో ఆ ప్రభావం పులితోపాటు అన్ని వన్యప్రాణులపై పడుతున్నది. ఇప్పుడు వేటకు తుపాకులు కూడా అవసరం లేకుండాపోయింది. మేకనో, గొర్రెనో ఏదో పశువునో ఎరగావేసి దానికి క్రిమిసంహారక మందులు ప్యాకెట్లు కట్టి పులులను మట్టుపెడుతున్నారు.ఒకపక్క అడువులు తగ్గిపోవడం, మరొకపక్క విజృంభించిన విష ప్రయోగాలు, విద్యుత్ కంచెల ఉచ్చులతో వన్యప్రాణులు బలైపోతున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. అవసరం అనుకుంటే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవులను పర్యవేక్షించాల్సిన అధికారుల కార్యాలయాలు, పరిధులు నగరాలకే పరిమితం చేయకుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. వన్యప్రాణులను కాపాడేందుకు త్రికరణశుద్ధిగా అన్ని స్థాయిల్లోనూ ప్రయత్నాలు జరగాలి. ఇందులో స్వచ్ఛంద సంస్థలు కూడా పాలుపంచుకోవాలి.

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో తెలిసొస్తుంది.



జాకబ్‌బ్రొనోవిస్కీ

# ప్రజావాక్కు



### ఆ విశ్వవిద్యాలయాలను రద్దుచేయాలి

రాజస్థాన్ కోటాలోని వర్ధమాన్ మహావీర్ ఓపెన్ యూనివర్సిటీ వారు హిందూవివాహపద్ధతులను , కర్మకాండలు అనగా తద్దినాలూ ఎలాచేయాలి అనేవాటిపై ఒక ఆరు నెలల కోర్సు ప్రవేశపెడుతుంది. వయసుతోపనిలేకుండా అన్నికులాలు, అన్నిమతాలవారికి ప్రవేశం ఉంటుందట. హిందూమతసాంప్రదాయాలతో యూనివర్సిటీలకు ఏమి పని?ఈకోర్సు చదివినవారు ఆవారావాళ్ళలాగా తయారై పెళ్లిపేరుతో,తద్దినాలపేరుతోఇంటింటికితిరిగి బతికేందుకా! తక్షణమె ఇలాంటి బుద్ధిలేని కోర్సును ఉపసంహరించాలి. విద్యాలయాలు విద్యార్థులకు జ్ఞానాన్నిఅందించాలి. పెళ్ళిమంత్రాలు అన్నీబూతులు అనితెలిసిపోయింది.ఇంక తద్దినాలపేరురో జరిగేకర్మకాండ మొత్తం పురోహితుల పొట్టకూటికోసమే అని ప్రజాకవివేమన ఎలుగెత్తిచాటాడు.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### బిసిలపై దృష్టి సారించాలి

ఉమ్మడిరాష్ట్రాల్లో చదివే కాలం తర్వాత ఉద్యోగ నియామకాల్లో రిజర్వడ్ కేటగిరి మినహా బిసి కుల అభ్యర్థులు ఎక్కువ. పోటీ కూడా ఎంపికకు చాలా కష్టం. కుటుంబాలు చాలావరకు దిగువ స్థాయి ఆదాయంలోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కుటుంబ ఆదాయం బాగా తగ్గినది. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలు పెడుతున్న కూడా నిరుద్యోగులు ఉంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అది సమంజసమే. ప్రస్తుతం ప్రభుత్వం నడుపున్న కోచింగ్ కేంద్రాలలో కూడా నామమాత్రపు ఫీజు ఉంటే ఎంతోమంది పోటీలో తప్పక నెగ్గుతారు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

### ఆలోచనా శక్తి పెంచాలి

భారత విద్యావ్యవస్థలో పరిశోధనా దృష్టిని విస్తరించాల్సిన అవసరం అత్యంత కీలకంగా మారింది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు,లక్షలాదిపాఠశాలలు, ఉపాధ్యాయులు ఉన్న పరిస్థితిలో, పిల్లలలో జిజ్ఞాస, విచారణ, విశ్లేషణాత్మక ఆలోచనలను పెంపొందించడం ప్రధాన బాధ్యతగా నిలిచింది.ప్రశ్నించడం, అన్వేషించడం, వివిధ కోణాలలో ఆలోచించడం అనే దృక్పథాన్ని చిన్నప్పటి నుంచే అభివృద్ధి చేయాలి.

- సి. సాయిరుత్విక్, నల్గొండ

### కఠిన శిక్షలు విధించాలి

పదహారేళ్ళ వయసున్న అమ్మాయిని ఓ ముగ్గురు యువకులు అందులో ఇద్దరు మైనర్లు అత్యాచారం చేసారన్న వార్త కొత్త విషయమేమీ కాకున్నా మనసులను కలచివేసింది. రోజు రోజుకు ఈ ఆకృత్యాలు పెరుగుతున్నా వీటిని నిర్మూలించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. రేపులకు పాల్పడిన వారికి జీవితాంతం, లేదా కనీసం ముప్పై ఏళ్ళు కఠిన కారాగార శిక్ష విధించాలి. అవసరమయితే క్రిమినల్ చట్టాన్ని సవరించాలి. ఇటువంటి శిక్షపడిన వారిని చూస్తే యితరులు నేరం చేయడానికి భయపడాలి. మన శిక్షాస్మృతిలో దీనిని డిటరెంట్ పనిష్మెంట్ అంటారు.దీనికన్నా కఠినమైనది రెట్రిబ్యూటివ్.ఈ శిక్షణను ఇంతవరకుమనదేశంలో అమలుపరచిన దాఖలాలులేవు. అత్యాచారాలకుఆనకట్టలేకుండాపోతుంది.సుప్రీంకోర్టు వారు ఆలోచించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పెరుగుతున్న డిజిటల్ మోసాలు

డిజిటల్ యుగంలో సాంకేతికత జీవితం సులభతరం చేస్తున్న కొద్దీ, అదే సాంకేతికతను ఆయుధంగా మలచుకుని మోసాలకు పాల్పడే శక్తులు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో అత్యంత ప్రమాదకరంగా మారుతున్న సైబర్‌నేరాలలో కృత్రిమ మేధ ఆధారిత నకిలీ రూపకల్పన మోసాలు ముఖ్యమైనవిగా నిలుస్తున్నాయి. మనిషి ముఖం,స్వరం,మాటతీరు, భావప్రకటనలను అసలైనట్లే అనుకరించి నకిలీ దృశ్యాలు, ధ్వనులు సృష్టించడం ఇప్పుడు నేరగాళ్లకు సులభమైంది. వినోదం, పరిశోధన కోసం ఉపయోగించాల్సిన ఈ సాంకేతికత, ప్రజల నమ్మకాన్ని దోచుకునే సాధనంగా మారడం ఆందోళనకరం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కాలుష్య నియంత్రణ చేపట్టాలి

నగరాల్లో రోజురోజుకు వాయు కాలుష్యం పెరిగిపోతున్నది. కట్టెలు,వ్యవసాయ వ్యర్థాలు వల్ల ఏహానీలేదు.ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలోకి ప్రవేశించి వాతావరణాన్ని కలుషితం చేసే పొగలు చాలా ప్రమాదం. కొన్ని ఆ ప్రాంతంలో ఉన్న వారికి తక్షణమే శ్వాసకోశ ఇబ్బందితో ప్రమాదం వస్తుంది. కేవలం భోగీ మంట సందర్భం మాత్రమే కాక సాధారణంగా కూడా వాటిని గుర్తించి నిరోధించాలి. ముఖ్యంగా వీధిచివరి ఇటువంటి మంటలు ఎన్నో కనిపిస్తున్నాయి. వాటిలో నిషేధిత వస్తువులు వేసే పనివల్ల అందరికీ ముప్పు అని గుర్తెరగాలి. ఆ విధంగా సంప్రదాయ విధంగా భోగిని జరుపుకోవడం మన విధి.

- బి. ఆంజనేయులు, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)


# ఎన్నికల్లో ఏదీ మహిళా సాధికారత?

**చట్టబద్ధమైన రిజర్వేషన్లతో మహిళలకు ఒనగూడాల్సిన రాజకీయ ప్రయోజనాలు ఆచరణలో ప్రశ్నార్థకంగా మారి వారి వారి భర్తలూ, కుటుంబంలోని పురుషులే అధికార కేంద్రాలుగా మారి రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన రాజకీయ అధికారాన్ని అనుభవించలేని ఉత్సవ విగ్రహాలుగా మహిళలు మిగిలిపోక తప్పదు. ఈ నేపథ్యంలో మహిళలు తమ ఉదాసీనతతో రాజ్యాంగేతర శక్తులుగా రూపాంతరం చెందుతున్న భర్తలతో, సోదరులతో, ఇతర పురుష కుటుంబ సభ్యుల జోక్యంతో తమ అస్థిత్వానికీ, సమానత్వ సాధనకు ఒనగూడుతున్న ప్రమాదాల బారినుండి తమను తాము కాపాడుకుంటూ మేమూ పురుషులతో సమానమేనని నినదిస్తూ గెలిచి నిలుస్తారో లేదా మనుధర్మ స్మృతి మాయలోపడి పురుష ప్రపంచం నీడలోనే నిలిచి తరించే ద్వితీయ శ్రేణిపౌరులుగా తమ జీవితాలను కొనసాగిస్తారో రాబోయే కాలమే తేల్చిచెప్పాలి.**



డాక్టర్ నీలం సంపత్

తెలంగాణా రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 73,74 వ రాజ్యాంగ సవరణలను అనుసరించి నలభై ఆరుశాతం రిజర్వేషన్లను సొంతం చేసుకున్న మహిళలు ,నిన్నటికి నిన్న మున్సిపాల్టీలకు జరిగిన ఎన్నికలలో ఏభై శాతంతో ఆయా రాజకీయ పార్టీల బి.ఫాం లు అందుకున్నప్పటి నుండి ప్రచార పర్వంలో ప్రజల మధ్యకు వెళ్లేక్రమంలో బి.సి,యస్.సి, యస్.టి సామాజిక వర్గాలనే తేడా లేకుండా, ఆర్థిక మూలాలతో, విద్యార్హతలతో సంబంధం లేకుండా మెజారిటీ మహిళలు తమ తమ భర్తల పేరుని మోయాల్సి రావడం మహిళా సాధికారతను మరుగున పడేసే చర్యగా భావించక తప్పదు. మహిళా సమానత్వానికి తామే ఛాంపియన్లమని ప్రకటించుకున్న కొన్ని ప్రసార సాధనాలు సైతం బి.ఫారాలు భర్తల పేరు పైనే వచ్చినట్లు కలర్ ఇస్తూ ప్రచారం చేయడంశోచనీయమే. అంతే కాకుండా అన్ని రకాల ప్రచార సామగ్రి పైన పోటీలో వున్న భార్యల కన్నా భర్తల ఫోటోలూ,పేర్లేముందు వరసలో ఉండడం మాత్రమే కాకుండా మా ఆవిడను గెలిపిస్తే మీ వార్డు లేదా కార్పొరేట్ డివిజన్ల అభివృద్ధికై నేను నిరంతరం పోరాడుతానని ఎమ్మెల్యేలు, ఎంపిలుమంత్రుల సమక్షంలో ప్రసార సాధనాలలో బహిరంగ ప్రకటనలు చేస్తుండడమే కాకుండా సోషల్ మీడియా వేదికగా పులులూ, సింహాలుగా తమను తాము చిత్రీకరించుకుంటూ విస్తృత ప్రచారం చేస్తున్న వైనంతో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన మహిళలు వారి భర్తల చేతుల్లో కీలు బొమ్మలుగా కొనసాగక తప్పదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది.ఆకాశం లోసగం ,అవనిలో సగం అంటూ ఆధునిక ప్రపంచంలో విద్యా,వైద్య, శాస్త్ర, సాంకేతిక,పోలీస్,మిలట్రీ లాంటి విభిన్న రంగాలతో పాటు,ఐ.ఏ.యస్, ఐ.పి.యస్ ఆఫీసర్లుగా పరిపాలనా రంగంలో, సామాజిక వేత్తలుగా, న్యాయవాదులుగా, న్యాయ మూర్తులుగా, పాత్రి కేయులుగా సైతం తమ ఉనికిని అత్యంత ప్రభావ పూరితంగా చాటుకుంటున్న మహిళలు రాజకీయ రంగంలో ఎమ్మెల్యేలుగా, యం.పిలుగా ముఖ్య మంత్రులుగా, దేశాధ్యక్షులుగా ఎంతో విజయవంతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలలో మాత్రం తమ భర్తలు,సోదరులు ఇతర పురుష కుటుంబ సభ్యుల చేతుల్లో మర బొమ్మలుగా మారుతున్న వైనం పురుషులతోపాటు మహిళలకుసమానత్వ హక్కులకు ప్రధాన ప్రతిబంధకంగా భావించక తప్పదు. నిజానికి ఎన్నికల ముందే ఏ పదవీ లేకున్నా భార్యలపై భర్తల ఆజమాయిషీ ఇలా కొనసాగుతూ ఉంటే రేపు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల్లో స్త్రీలు పెత్తనం మాత్రం పురుషులదే అవుతుందనే భావన నిజం కాక తప్పదనే గుసగుసలు ఊపందుకుంటున్నాయి. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలతో వారు దైనందిన జీవనంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపట్ల వ్యక్తిగత శ్రద్ధాసక్తులను ప్రదర్శించే చట్టపరమైన బాధ్యతను నెరవేర్చాల్సిన సర్పంచులు,యం.పి.టి.సిలు, జడ్.పి.టి.సిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మహిళా అభ్యర్థులుగా ఎన్నికలలో విజేతలుగా ఆవిర్భవిస్తున్న నేపథ్యంలో కనీసం వారిని ఫోన్ ద్వారా నైనా సంప్రదించే అవకాశమే లేకుండా వారి భర్తలే ఆఫీస్ వ్యవహారాలను నడిపిస్తారేమోననే భావన ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో అక్కడక్కడా కొన్నికొన్ని



స్థానిక సంస్థల ప్రధాన కార్యాలయాల్లో అధికారంలో వున్న మహిళలకు తోడుగా వారికి కేటాయించిన గదుల్లోనే ప్రత్యేక సీట్లను ఏర్పాటు చేసుకుని సమాంతర అధికారాన్ని చలాయిస్తుండడం విస్తుగొలిపేదే. ఈ చర్యలకు కొనసాగింపుగా మహిళలు వార్డ్ మెంబర్లుగా, ఛైర్మన్‌లుగా ఎన్నికైనప్పటికీ వారి భర్తలే వార్డ్ మెంబర్లుగా, ఛైర్మన్‌లుగా వ్యవహరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా మారి పాలనను కొనసాగిస్తున్న వైనం దురదృష్టకరమే. గతంలో గ్రామ సభల్లో, మండల స్థాయి సమావేశాలలో, కొన్నికొన్ని మున్సిపాలిటీల్లో రాజకీయ నేతల ఒత్తిళ్లతోనో,అధికారుల అలసత్వం లేదా పర్యవేక్షణ లోపం ఫలితంగానో గాని ఆయా అధికారిక సభలూ, సమావేశాల్లో భార్యల తరపున భర్తలే పాల్గొన్న ఉదంతాలు వంద శాతం రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘనగా భావించక తప్పదు. నిన్నటికి నిన్న మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల ఫలితాల ప్రకటనల తర్వాత అందులో విజయం సాధించిన మహిళా అభ్యర్థులను అభినందించే క్రమంలో అధికార, విపక్ష శాసన సభ్యులతోపాటు మంత్రులు తదితర బడాబడా రాజకీయ నాయకులు సైతం అసలు విజేతలైన మహిళలను అలక్ష్యం చేస్తూ వారిభర్తలే గెలిచినట్లుగా వారినే హీరోలుగా వర్ణిస్తూ అభినందిస్తున్న వైనం మహిళల స్వతంత్రత, సాధికారతకు ఇబ్బందిని కలిగించేదేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. నేటికీ మనుస్మృతి ఆధిపత్యం చేస్తున్న భారతీయ సమాజంలో కార్యేషు దాసి, కరణేషు మంత్రి, భోజ్యేషు మాతా,శయనేషు రంభా అనే ఆర్యోక్తిని తిరగ రాస్తూ అత్యున్నత విద్యా సముపార్జనతో ఉద్యోగ ప్రస్తానంలో కొనసాగుతున్న నేపథ్యంలో వివిధ కార్యాలయాల్లో, కార్ఖానాల్లో ఎదురౌతున్న అనేక అవరోధాలకు, అమానవీయ వేధింపులకు ఎదురొడ్డి అప్రతిహతంగా ముందుకు సాగుతున్న మహిళలు స్థానిక సంస్థల పాలనా వ్యవహారాలను నడిపించలేమనే భావంలోకి నెట్టి వేయబడడానికి కారణం పురుషాధిక్య భావజాలపు ఒత్తిళ్లా ? లేదా మహిళలకు తమ సామర్థ్యంపై తమకు విశ్వాసం లేని ఆత్మ న్యూనత భావమా? అనేది తేల్చు కోవాల్సిన బాధ్యత నిస్సందేహంగా మహిళా లోకానిదేనని చెప్పక తప్పదు. నిజానికి కుటుంబ పరమైన పెళ్లిళ్లు, పేరంటాలు, గృహ ప్రవేశాలు, నామకరణ మహోత్సవాలూ, తదితర వివిధ శుభ కార్యాల నేపథ్యంలో అచ్చు వేసి పంపిణీ చేసేఆహ్వాన పత్రికలలో భార్యలతో పాటు భర్తల ఫోటోలు సైతం ముద్రించే సాంప్రదాయాన్ని ,ఆచారాలను నేటి సమాజం ఆదరిస్తుండడం అభినందనీయమే. ఐతే రాజ్యాంగ నిబంధనల ప్రకారం జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు మహిళలైనప్పుడు వారికి జారీ చేసే బి.ఫామ్ మినహా వారిఎన్నికల ప్రచార సామగ్రిలో భాగంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు, బ్యానర్లపై భర్తల ఫోటోలే ప్రముఖంగా కనపడుతుండడమే కాదు విజయోత్సవాలలోనూ మహిళలకు తోడుగా కాదు వారే విజేతలుగా ఎన్నికైనట్లు చేస్తున్న ప్రదర్శనలతో కొన్నికొన్ని సందర్భాల్లో వారే చట్టబద్ధంగా ఎన్నికైన భావన కలిగిస్తోంది. ఇదేదీ చాలదన్నట్లు కొన్ని టెలివిజన్ ఛానల్స్ గెలిచిన మహిళా విజేతలను మొక్కుబడిగా అభినందించి వారి భర్తలతో సుదీర్ఘ ఇంటర్వ్యూలు తీసుకుంటున్న వైనం ఎన్నికైన మహిళా ప్రతినిధులు భర్తల చాటు భార్యలే తప్ప స్వతంత్రంగా ప్రజా ప్రతినిధులుగా తమ తమ రాజ్యాంగ బద్ధమైన విధులను నిర్వహించలేరేమోననే అపోహను కలిగిస్తున్న భావన ప్రజలకు కలగక తప్పదు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే చట్ట బద్ధమైన రిజర్వేషన్లతో మహిళలకు ఒనగూడాల్సిన రాజకీయ ప్రయోజనాలు ఆచరణలో ప్రశ్నార్థకంగా మారి వారివారి భర్తలూ, కుటుంబంలోని పురుషులే అధికార కేంద్రాలుగా మారి రాజ్యాంగ బద్ధంగా సంక్రమించిన రాజకీయ అధికారాన్ని అనుభవించలేని ఉత్సవ విగ్రహాలుగా మహిళలు మిగిలిపోక తప్పదు. ఈ నేపథ్యంలో మహిళలు తమ ఉదాసీనతతో రాజ్యాంగేతర శక్తులుగా రూపాంతరం చెందుతున్న భర్తలతో, సోదరులతో, ఇతర పురుష కుటుంబ సభ్యుల జోక్యంతో తమ అస్థిత్వానికీ, సమానత్వ సాధనకు ఒనగూడుతున్న ప్రమాదాల బారి నుండి తమను తాము కాపాడుకుంటూ మేమూ పురుషులతో సమానమేనని నినదిస్తూ గెలిచి నిలుస్తారో లేదా మనుధర్మ స్మృతి మాయలోపడి పురుష ప్రపంచం నీడలోనే నిలిచి తరించే ద్వితీయ శ్రేణిపౌరులుగా తమ జీవితాలను కొనసాగిస్తారో రాబోయే కాలమే తేల్చిచెప్పాలి. •

# ప్రాణాలు పిండేస్తున్న నకిలీ వైద్యులు!

ఈ. శ్రీనివాస్ రావు

వైద్య వృత్తి ముసుగులో కొందరు మోసగాళ్లు అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అక్షరం ముక్క రాకపోయినా తెల్లకోటు తగిలించుకుని, మెడలో స్టెతస్కోపు వేసుకుని క్లినిక్‌లు నడుపుతున్న నకిలీ వైద్యుల ఘటనలు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. వైద్య విద్య లేకపోయినా వైద్యుడిగా నటించడం కేవలం చట్టవ్యతిరేక చర్య మాత్రమేకాదు, అది ప్రత్యక్షంగా ప్రాణహానికి దారితీసే నేరం. ఆంధ్రప్రదేశ్‌లోని సింగరాయకొండలో రక్తపరీక్ష కేంద్రం నిర్వహించే వ్యక్తి తనను తాను వైద్యుడిగా ప్రకటించుకుని నాలుగేళ్ల బాలుడికి చికిత్స పేరుతో ప్రాణాపాయం కలిగించిన సంఘటన ప్రజలను కలచివేసింది. అలాగే చిత్తూరు జిల్లాలో పదో తరగతి కూడా చదవని వ్యక్తులు క్లినిక్‌లు ప్రారంభించి అమాయకులను మోసం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. తెలంగాణలోని సూర్యాపేటలో నకిలీ వైద్యుల నిర్లక్ష్యంతో కొద్ది రోజుల్లోనే ఇద్దరు మహిళలు మృతి చెందిన ఘటనలు నమోదయ్యాయి. టెక్నీషియన్‌గా పనిచేసే వ్యక్తి వైద్యుడిగా నటించి గర్భిణీలపై అక్రమ శస్త్రచికిత్సలు చేయడం వంటి సంఘటనలు మరింత భయాందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోనే అనుమతులు లేని వందలాది ఆసుపత్రులు నడుస్తున్నాయని అంచనాలు చెబుతున్నాయి. ఇవన్నీ కేవలం బయటపడిన సంఘటనలే కాని, లోతులో ఇంకా ఎన్నో ఉదంతాలు దాగి ఉన్నాయనే అనుమానం వ్యక్తమవుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం భారతదేశంలో అల్లోపతి వైద్యులుగా చలామణీ అవుతున్న వారిలో సగానికి పైగా మందికి సరైన అర్హతలు లేవని వెల్లడైంది. వీరిలో గణనీయమైన శాతం కేవలం పాఠశాల విద్యతోనే సరిపెట్టుకున్నవారేనని అధ్యయనాలు చెబుతున్నాయి. భారతీయ వైద్య సంఘం అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో నకిలీ వైద్యులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. చికిత్స సమయంలో సంభవిస్తున్న మరణాల్లో గణనీయమైన శాతం ఈనకిలీ వైద్యుల నిర్లక్ష్యం అవగాహనలేమి కారణంగానే జరుగుతున్నట్లు వివిధ అధ్యయనాలు సూచిస్తున్నాయి. తెలంగాణలో రాష్ట్ర వైద్య మండలి గత కొంతకాలంలో వందలాది కేసులు నమోదు చేసినప్పటికీ, అర్హతలు లేని వేలాది మంది ఇంకా వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారనే అంచనాలు ఉన్నాయి. ఉన్నత న్యాయస్థానం కూడా గతంలో నకిలీ వైద్యం సమాజానికి పెనుముప్పు అని హెచ్చరించినప్పటికీ, ఆ హెచ్చరికలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నకిలీ వైద్యుల వల్ల కలిగే నష్టం కేవలం తక్షణ ప్రాణాపాయం మాత్రమే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు కూడా దారితీస్తోంది. అధిక మోతాదులో యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్లు ఇవ్వడం వల్ల శరీర నిరోధక శక్తి దెబ్బతింటోంది. మందులకు పనిచేయని వ్యాధులు పెరుగుతున్నాయి. చిన్న జ్వరమే ప్రాణాంతకంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. శస్త్ర చికిత్సల పేరిట అవగాహనలేని చర్యలు తీసుకుని రోగుల అవయవాలను దెబ్బతీయడం, శాశ్వత వైకల్యాలకు గురిచేయడంవంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా పేదలు, గ్రామీణులు, నగర పేదవర్గాలు తక్కువ ఖర్చుతో చికిత్స దొరుకుతుందనే నమ్మకంతో ఈ మోసగాళ్ల వద్దకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈసమస్యకు మూల కారణాలు అనేకం. చట్టాల అమలులో సమన్వయ లోపం, వైద్య మండలి, పోలీసు శాఖ, ఔషధ నియంత్రణ విభాగాల మధ్య సమర్థవంతమైన అనుసంధానం లేకపోవడం, తక్కువ శిక్షలు, అవినీతి ఆరోపణలు, గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వైద్యుల కొరత వంటి అంశాలు నకిలీలకు అవకాశాలుగా మారుతున్నాయి. రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ పేరుతో కొందరు చట్టపరమైన సందిగ్ధతను ఉపయోగించుకుని అల్లోపతి వైద్యంచేయడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం అత్యవసరం. అనుమతులు లేని క్లినిక్‌లు, ఆసుపత్రులను గుర్తించి వెంటనే మూసివేయాలి. మోసం, ప్రజారోగ్యానికి హాని వంటి నేరాల కింద కఠిన శిక్షలు విధించి, బెయిల్ సులభంగా లభించని విధంగా చట్టాలను అమలు చేయాలి. ప్రతి వైద్యుడి నమోదు సంఖ్యను ప్రజలకు అందుబాటులో ఉంచి, రోగులు సులభంగా ధృవీకరించుకునే విధానాలను అమలు చేయాలి. ప్రజల్లో అవగాహన పెంపొందించి అర్హత లేని వ్యక్తుల వద్ద చికిత్స పొందడం ప్రాణాపాయం అని స్పష్టంగా తెలియజేయాలి. మందుల దుర్వినియోగాన్ని నియంత్రించే కార్యక్రమాలు అమలు చేయాలి. స్వాతంత్ర్యం సాధించి దశాబ్దాలు గడిచినా, అర్హతలు లేని వారు వైద్యులుగా కొనసాగడం ప్రజాస్వామ్య వ్యవస్థకు మచ్చ. వైద్యం ప్రాణరక్షణ మార్గం కావాలి గాని ప్రాణహానికర యమపాశం కాకూడదు. ప్రభుత్వాలు, వైద్యసంఘాలు,మీడియా, ప్రజలు అందరూ కలిసి ఈనకిలీ వైద్యుల వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలి. ప్రజారోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు, సమాజం కర్తవ్యం కూడా. •

# ఊడిగం చేస్తేనే ఉన్నత పదవులా?



ఎం. నారాయణ స్వామి

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఊడిగం తప్పదు. ప్రమోషన్లు, ఉన్నత పదవుల కోసం 'హుజూర్' అంటూ పోలీసు అధికారులు, ఉన్నతాధికారులు అధికార పార్టీ నేతలకు సేవలు చేస్తున్నారు. అక్రమ సంపాదన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. అధికార పార్టీ అన్యాయం కేసులకు న్యాయం చేస్తున్నారు. అధికార పార్టీ దుర్మార్గాలు, దౌర్జన్యాలను కవచంలా కాపాడుతూ ఆయా పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల మెప్పులను పొందుతున్నారు. ప్రమాదకరమైన కేసుల్లో కీలకమైన నాయకులు చిక్కుకుపోతే వారిని రక్షించి, ఆయా కేసులను తారుమారు చేసేస్తున్నారు. పాలించే నేతల ఆదేశాల ప్రకారం కీలకమైన కేసులలో నిర్బంధించిన వారిపై చర్యలు తీసుకొంటున్నారు. ఇలాంటి దుస్థితి తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దేశంలోని మిగితా రాష్ట్రాల్లోనూ అలుముకొని ఉంది. పోలీసులు కఠినంగా, సమర్థంగా విధులను చేపట్టడం లేదని చెప్పడానికి ఇటీవల రాష్ట్రాలలో జరిగిన అనేక సంఘటనలే సాక్ష్యం.రాజకీయ దాడులు పెరిగాయి. పోలీసువ్యవస్థ కట్టుదిట్టమైన, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వలనే హింసా సంఘటనలు ఎక్కువయ్యాయి. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల అధినేతలు, ముఖ్యనాయకులు వారి కార్యకర్తలను రెచ్చగొట్టి చేతులు దులుపుకొంటున్నారు. ఆతర్వాత ఆయా కార్యకర్తలు ఒకరి మీద ఒకరు కక్షలు పెంచుకుంటూ శత్రువులుగా మారిపోతున్నారు. అదను చూసుకొని ఘర్షణలకు దిగుతున్నారు. కొన్నిచోట్ల బాంబులతో దాడులు చేస్తూ విధ్వంసం సృష్టిస్తున్నారు. మారణాయుధాలతో హత్యలు చేస్తూ శాంతికి భంగం కలిగిస్తున్నారు. కొందరు పోలీసులు ఖద్దర్ల సేవలో తన్మయం చెందుతున్నారు. విధినిర్వహణలు చేపట్టే ముందు ఖాకీలు చేసిన వాగ్దానాలన్నిటినీ వాకిట్లో మూటకట్టి, చట్టవ్యతిరేకులతో చేతులు కలిపి నోట్లకట్టల మూటలను కట్టుకుంటున్నారు. దోషులతో దోస్తీ చేస్తూ, నిర్దోషులను నిలువునా ముంచేస్తున్నారు. పాలించే వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ అధికారాన్ని కాపాడుకుంటున్నారు. సమాజ శ్రేయస్సుకన్నా ప్రజాప్రతినిధులే మిన్న అన్న పంథాలో ఖాకీలు పయనిస్తున్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా పోలీసులకు ఊడిగం తప్పదు. నేరగాళ్లపై ఉక్కుపాదం మోపి, ప్రజల మాన, ధన, ప్రాణాలను కాపాడవలసిన పోలీసువ్యవస్థ అధికారి పార్టీ గుప్పిట్లోనలిగిపోతుంది. కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారుల వరకు



వారి నైతిక విలువలనునేలమట్టం చేసి అధికార పార్టీ కనుసైగల్లో మెలుగుతూ పరిపాలన వ్యవహారాలను సాగిస్తున్నారు. లక్షలు ఖర్చు చేస్తే చాలు రోజులు తిరక్కముందే సివిల్ కేసులు పరిష్కారం అవుతున్నాయి. నెలలు, సంవత్సరాలు తరబడి చెప్పులుఅరిగేలా అధికారుల చుట్టూ తిరిగినా అమాయాకుల కేసులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. ప్రజాప్రతి నిధులకు తలవంచకుండా, విధినిర్వహణలను పటిష్టంగా నిర్వహించాలి. ప్రజలకు అండగా నిలబడాలనుకున్న నిజాయితీ గల అధికారులను ప్రాముఖ్యత లేని విభాగాలకు బదిలీచేసి,వారి సేవలను తొక్కిస్తున్నారు.అధికార పార్టీ అస్తవ్యస్త పరిపాలన నచ్చక స్వచ్ఛందంగా రాజీనామాచేసిన ఐఎఎస్, ఐపిఎస్‌లు లేకపోలేదు. ఎన్నికలలో అధికారంలో ఉన్నపార్టీయే తిరిగి అధికారంలోకి వస్తే విధులునిర్వహించే పోలీసు ఉన్నతాధికారులు, అధికారులకు ఢోకా ఉండదు. వేరే పార్టీ అధికారంలోకి వస్తేనే ఇబ్బందులు ఎదురవు తాయి. తెలంగాణ రాష్ట్రంలో గత రెండు పర్యాయాలు (2014,2018) జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి టిఆర్ఎస్ విజయదుందుభి మోగించి అధికారం చేజిక్కించు కోవడంతో పోలీసు అధికారులు, ఉన్నతాధికారులు యధా విధంగా విధులను కొనసాగించారు.వీరిలో కొంతమందిని కీలకమైన విభాగాలకు బదిలీచేసి నియమించారు. మరికొందరికి కోరుకున్న విభాగాలకు బదిలీ చేసారు. 2023 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వానికి 'హుజూర్' అన్న వారందరి పైన వేటుపడింది. కాంగ్రెస్‌కు జై కొట్టిన వారందరికి అవకాశా లు లభించాయి. 2014 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీలో విధులు నిర్వహించిన అధికారులను 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ సిపి ఆయా అధికారులను ప్రాముఖ్యత లేని విభాగాలలో నియమించి వారికి (వైఎస్ఆర్ సిపి)మద్దతు ఇచ్చిన అధికారులను అందలం ఎక్కించారు. 2024సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో తిరిగి తెలుగు దేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. కీలకమైన, ముఖ్యమైన విభాగాలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు జిల్లా,డివిజన్లలో విధులు నిర్వహిస్తున్న అధికారులను బదలీ చేసి విఆర్‌లో ఉంచింది.దాదాపు 200 మంది కింద స్థాయి అధికారి నుంచి ఐపీఎస్ అధికారి వరకు పోస్టింగ్ ఇవ్వలేదు. సంవత్సరం తరువాత 140మంది అధికారులకు ప్రాముఖ్యత లేని విభాగాలకు బదలీ చేసి నియమించారు. పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న మరో 60మంది డిఎస్పి, అదనపు ఎస్‌పిలను నియమించవలసి ఉంది. •

(రచయిత : సీనియర్ జర్నలిస్ట్)

# ఏఐ సదస్సుతో విప్లవాత్మక మార్పులు



మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** భారత సాంకేతిక రంగ అభివృద్ధిలో కృత్రిమమేధ ఇంపాక్ట్ సదస్సు ఒక కీలకమలుపు అని ప్రధానిమోడీ అన్నారు. ఈ సదస్సులో తాను ప్రపంచస్థాయి టెక్ లీడర్స్, సీఈఓలను కలుసుకున్నట్టు తెలిపారు. భారత్‌లో జరుగుతున్న అనేక ఆసక్తికర సాంకేతిక అంశాల గురించి వారికి వివరించానని అన్నారు. పశు పోషణ, వ్యవసాయ రంగంలో ఏఐ సాంకేతి కతను ఎలా ఉపయోగిస్తున్నదీ వివరించానని, ఏఐతో రైతులు తమ పశు సంపద, పంటలను నిరంతరం ఓ కంట కనిపెట్టుకుని ఉండగలుగు తున్నారని తెలిపారు. భారత తయారీదార్లు, స్టార్టప్ సంస్థలు నాణ్యమైన వస్తువుల తయారీపై దృష్టిపెట్టాలని అన్నారు. వంకపెట్టడానికి వీలులేని వస్తుసేవలతో అంతర్జాతీయ స్థాయిలో గౌరవమన్ననలను పొందాలని సూచించారు. నెలవారీ రేడియో కార్యక్రమం మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం జాతిని ఉద్దే శించి ప్రసంగించారు. సృజనాత్మకతకు కేంద్రంగా దేశాన్ని నిలపాలని తెలిపారు. భారతీయ యువత, ఇన్నోవేటర్స్, వ్యాపారవేత్తలకు ఆ శక్తి ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు అవయవ దానానికి ముందుకొచ్చే వారిపై కూడా ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఇటీవల మరణించిన కేరళ చిన్నారి ఆలిన్ షేరిన్ అబ్రహామ్‌ను గుర్తు చేశారు. మరణించిన తమ బిడ్డ అవయవాలతో ఇతరులకు ప్రాణదానం చేసినందుకు ఆలిన్ తల్లి దండ్రులను అభినందించారు. 10 నెలల వయ సున్న ఆలిన్ ఇటీవల జరిగిన యాక్సిడెంట్‌లో తీవ్ర గాయాలపాలై కన్నుమూసిన విషయం తెలిసిందే. తల్లిదండ్రులు ఆమె అవయవదానానికి అంగీకరించడంతో దేశంలోనే అత్యంత పిన్న వయసు అవయవదాతగా ఆలిన్ నిలిచింది. ఇక వలస సంస్కృతి, చిహ్నాలను వదిలిపెట్టి భారతీయత వైపు మళ్లాలని ప్రధాని మోదీ తన ప్రసంగంలో సూచించారు. గతంలో ఎర్ర కోట వద్ద తను చేసిన ఆజాదీ కీ అమృత్ మహోత్సవ్ ప్రసంగాన్ని గుర్తు చేశారు. బానిస మనస్తత్వాన్ని వీడి ఆలోచనల్లో స్వతంత్రతను సాధించాలని పిలుపునిచ్చారు. డిజిటల్ అక్షరాస్యత, సైబర్ సెక్యూరిటీ ఆవశ్యకత గురించి కూడా ప్రధాని పేర్కొన్నారు. డిజిటల్ వేదికల వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డిజిటల్ అంశాలపై అవగాహన పెరుగుతున్నా ఆన్‌లైన్ మోసాలు ఎక్కువవుతున్న వైనంపై ప్రజలను అప్రమత్తం చేశారు. కేవైసీ నిబం ధనలు, ఇతర డిజిటల్ అంశాల గురించి అవగా హన పెంచుకోవాలని అన్నారు. ఏఐడీఎమ్‌కే దివంగత నేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితను కూడా ప్రధాని మంత్రి ప్రశం సించారు. ఈనెల 24న జయలలిత జయంతి నేపథ్యంలో ఆమెకు నివాళులు అర్పించారు. ఆమె తన జీవితాన్ని ప్రజాక్షేమానికి అంకితం చేశారని అన్నారు. తమిళనాడు ప్రజల మన సుల్లో ఆమె చిరస్థాయిగా నిలిచిపోయారని కీర్తించారు.

# భారత్-యుఎస్ వాణిజ్య చర్చలకు బ్రేక్

## వాషింగ్టన్ భేటీ వాయిదా!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** భారత్, అమెరికా దేశాల మధ్య కుదరాల్సిన అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంపై ప్రస్తుతానికి నీలినీడలు కమ్ము కున్నాయి. వాషింగ్టనన వేదికగా ఈ నెల 23 నుంచి మూడు రోజులపాటు జరగాల్సిన ఇరు దేశాల ప్రధాన చర్చాకర్తల సమావేశం అర్థాం తరంగా వాయిదా పడింది. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను ఓ కొలిక్కి తెచ్చి, లీగల్ డ్రాఫ్ట్‌ను సిద్ధం చేయడమే లక్ష్యంగా ఈ సమా వేశం జరగాల్సి ఉండగా అనూహ్య పరిణామాల నేపథ్యంలో దీనిని రీషెడ్యూల్ చేశారు.

**వాయిదా వెనుక అసలు కారణం ఏమిటి?**

పిటిఐ నివేదికల ప్రకారం.. ఈ భేటీ వాయిదా పడటానికి ప్రధాన కారణం అమెరికాలో వేగంగా మారుతున్న వాణిజ్య విధానాలేనని తెలుస్తోంది. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 'రెసిప్రోకల్ టారిఫ్' విధానంపై అక్కడి సుప్రీంకోర్టులో ప్రతికూల తీర్పు రావడంతో ఈ చర్చల దిశను మార్చివేసింది. తాజా రాజకీయ, న్యాయపరమైన పరిణా మాలు.. వాటి వల్ల కలిగే ఆర్థిక ప్రభావాలను లోతుగా విశ్లేషించడానికి ఇరు దేశాలకు మరింత సమయంల అవసరమని చర్చాకర్తలు భావిం చారు. ఈ నేపథ్యంలోనే పరస్పర అంగీకారంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు సమాచారం.

**ట్రంప్ టారిఫ్ నిరణయాల సెగ**

అమెరికా సుప్రీంకోర్టు తీర్పు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి బిగ్ షాక్ ఇచ్చింది. సుంకాల విధింపుపై కోర్టు అభ్యంతరాలు వ్యక్తం చేయ డంతో, అధ్యక్షుడు ట్రంప్ వెంటనే అప్రమత్త మయ్యారు. సెక్షన్ 122ను ఉపయోగించి భారత్ సహా ప్రపంచ దేశాలన్నింటిపై మొదట 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తున్నట్లు ప్రకటిం చారు. అయితే ఆ నిర్ణయం తీసుకునన 24 గంటల వ్యవధిలోనే ఆ పన్నును ఏకంగా 15 శాతానికి పెంచుతూ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ అనూహ్య మార్పుల వల్ల భారత్ నుంచి జరిగే ఎగుమ తులపై భారీ భారం పడే అవకాశం ఉండటంతో, చర్చల కొనసా గింపునకు ముందు వ్యూహాత్మక విశ్లేషణ అవస రమని భారత బృందం భావిస్తోంది.

**మార్చి ఒప్పందంపై నీలినీడలు**

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ గతంలో వెల్లడించిన ప్రకారం ఈ కీలక వాణిజ్య ఒప్పందంపూ మార్చి నెలలో సంతకాలు జరగాల్సి ఉంది. ఏప్రిల్ నుంచి ఈ ఒప్పందాన్ని అమలులోకితేవాలని ఇరుదేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే తాజా పరిస్థితులు, వాషింగ్టన్ భేటీ వాయిదా పడటంతో ఈ గడుబు మారుతుందా లేదా అనే సందిగ్ధత నెలకొంది. లీగల్ డ్రాఫ్ట్ పూర్తి కాకపోతే ఒప్పందం కుదరడం కష్టమౌతుంది. ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న కొత్త టారిఫ్ నిబంధనలను భారత్ ఏవిధంగా ఎదుర్కోబోతుది? ఈ ఒప్పందం ద్వారా భారత్ పొందే ప్రయోజనాలు ఏమిటి? అనే అంశాలపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

# అందుబాటులోకి ఆర్ఆర్‌టిఎస్

**మీరట్, ఫిబ్రవరి 22:** దేశంలోనే తొలిసారిగా రూపొందిన నమో భారత్ రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్ఆర్‌టీఎస్)ను ప్రధాని మోడీ ఆదివారం ప్రారంభించారు. ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో ఇది అందుబాటులోకి వచ్చింది. ఈ కారిడార్ మొత్తం పొడవు 82 కిలోమీటర్లు. అంటే 82 కి.మీ. దూరాన్ని 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఇది దేశ రాజధాని ఢిల్లీని, సమీపం లోని ఇతర ప్రధాన నగరాలను కలుపుతుంది. ఈ రైలు మార్గం ద్వారా ఘజియాబాద్, సహీబాబాద్, మోదీనగర్, మీరట్‌ను అత్యంత వేగంగా చేరుకోవచ్చు. దీని ద్వారా ఆయా మార్గాల్లో కాలుష్య రహిత, ట్రాఫిక్ రహిత రవాణా సౌకర్యం కలగనుంది. ఢిల్లీ మీరట్‌లోని ఈ రైలు మార్గం నిర్మాణానికి రూ.30,274 కోట్లు ఖర్చైంది. ఇది దేశంలోని తొలి ఆర్ఆర్‌టీఎస్ మార్గం. ఈ రైలు మార్గంలో 180 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణిస్తుంది. ఆర్ఆర్‌టీఎస్‌తోపాటు మీరట్ మెట్రో రైలును కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది దక్షిణ మీరట్ నుంచి మోదీపురం మధ్య నడుస్తుంది. ఇది కూడా అత్యం వేగవంతమైన రైలు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. సౌత్ మీరట్ స్టేషన్ నుంచి మోదీపురం స్టేషన్ వరకు 23 కిలోమీటర్ల దూరాన్ని 30 నిమిషాల్లోపే చేరుకుంటుంది. ఈ రైలు సేవలు నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి అందుబాటులోకి వస్తాయి. నమో భారత్, మీరట్ మెట్రో ఒకే స్టేషన్ సంబంధిత సేవల్ని వాడుకుంటాయి. మెట్రోను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోడీ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు.

మిగతాది 6వ పేజిలో

PROCEEDINGS OF THE DISTRICT COLLECTOR, TIRUPATI

## GOVERNMENT OF ANDHRA PRADESH

## FORM No. VI(A)

(under section 11 (1) of the Act, 30 of 2013 read with sub Rule (1) of Rule 19)

**PRELIMINARY NOTIFICATION**

Roc.No.G3/e-63342/2026 Dated: 20.02.2026

Whereas it appears to the District Collector, Tirupati District that lands specified in the schedule below are needed for a public purpose i.e., for Establishment of Industrial Park / SEZ for an extent of Acs 112.50 in Peddetipakam Village of Satyavedu Mandal, notice to that effect is hereby given to all to whom it may concern in accordance and transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No. 30 of 2013).

There are no displaced families in this land acquisition.

Now, therefore in exercise of the power conferred under section 12 Act, the District Collector, Tirupati hereby designates the Revenue Divisional Officer, Sullurpeta, her staff and workmen to exercise the powers conferred under the above said section.

Under section 10(A) and rule 4 of the said Act, the District Collector, Tirupati District Andhra Pradesh State hereby directs that the Social Impact Assessment Study under Section 4 of the Act shall be exempted.

Under section 11(4) of the Act, no person shall make any transaction or cause any transaction of land i.e., Sale / purchase etc., or create any encumbrances on such from the date of this notification without the prior approval of the Collector.

Objection to the acquisition, if any, may be filed by the person(s) interested within 60 (sixty) days from the date of publication of this Notification as provided under section - 15 of the Act before the Revenue Divisional Officer, Sullurpeta.

**SCHEDULE:**

**District : Tirupati** **Mandal : Satyavedu** **Village: Peddetipakam**

| Sl No. | Sy No | Total Extent (in Acs) | Extent under Land Acquisition (in Acs.) | Name of the claimant | Boundaries | | | | Details of trees and structures, if any |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | North | South | East | West | |
| 1. | 10/2 | 1.080 | 1.080 | 1. M. CHALLAMMA W/O CHENCAHAIAH 2. P MALLEMMA W/O P KADIRIVELU | 10/1C | 14 | 14 | 14, 11 | |
| 2. | 22/2B | 1.920 | 1.920 | KAMMALA JANARDA PATHAN | 22/2A | 77 | KOLLADAM VILLAGE | 22/3 | |
| 3. | 25/2 | 0.760 | 0.760 | 1. P.K.KRISHNAIAH S/O KUPPAIAH (25/2A) | 25/1A | 39/A, 40 | 25/1A | 38/A | |
| 4. | 38/B-5A | 0.115 | 0.115 | 1. K.PRABHAKAR REDDY S/O MUSALA REDDY (38/5A/2) | 38B/5B | 44 | 41, 43 | 37 | |
| 5. | 44/1 | 0.140 | 0.140 | T. KALAMMA W/O MUNASWAMI | 38/B | 44/2 | 43 | 37 | |
| 6. | 44/2 | 0.120 | 0.120 | T. KALAMMA W/O MUNASWAMI | 44/1 | 44/3 | 43 | 37 | |
| 7. | 44/3 | 0.570 | 0.570 | 1. T.KALAMMA W/O MUNASWAMI | 44/2 | 44/4 | 43 | 37 | |
| 8. | 47/3 | 0.070 | 0.070 | K UMA RANI W/O K PRATAP REDDY | 47/2 | 52 | 42 | 48, 36 | |
| 9. | 52/1A | 0.140 | 0.140 | 1. K.UMA RANI W/O K PRATAP REDDY | 47 | 52/3 | 52/1, 52/6 | 48 | |
| 10. | 69/4 | 0.210 | 0.210 | K. PRABHAKAR REDDY S/O MUSALA REDDY | 69/3 | 64/A | 63 | 69/2 | |
| 11. | 84/A/2 | 0.240 | 0.240 | V. MUNIKRISHNAIAH S/O CHENGAIAH | 84/A/1 | 376 | 84/A/3, 5 | 61/B | |
| 12. | 86/3B | 0.120 | 0.120 | 1.PERUMAL REDDI 2. MINOR VENKATASWAMY REDDI GURDIAN MUNIYAMMAL. | 86/3A | 375 | Kolladam Village | 86/2 | |
| 13. | 93/2A | 0.200 | 0.200 | K UMA RANI W/O K PRATAP REDDY | 95, 92 | 93/2B | 135 | 94 | |
| 14. | 94/2 | 0.700 | 0.700 | K UMA RANI W/O K PRATAP REDDY | 94/1 | 120 | 94/1 | 94/1 | |
| 15. | 98/3A | 0.390 | 0.390 | K UMA RANI W/O K PRATAP REDDY | 99, 100 | 119 | 98/3B | 100, 118 | |
| 16. | 98/5A | 0.250 | 0.250 | K UMA RANI W/O K PRATAP REDDY (98/5A) | 98/4 | 98/5B | 94 | 98/4 | |
| 17. | 100/5 | 0.100 | 0.100 | K UMA RANI W/O K PRATAP REDDY | 101 | 100/7 | 100/6 | 100/4 | |
| 18. | 104/1 | 0.330 | 0.330 | 1.R. KUPAIAH S/O R. CHENNAYYA, 2.R NATARAJAN S/O R KUPPAIAH (104/B) | 103 | 105 | 104/2 | 103 | |
| 19. | 107/1 | 0.600 | 0.600 | LINGATHAYAMMAL | 106 | 108 | 107/2 | 333 | |
| 20. | 108 | 1.690 | 1.690 | 1.K VIJAYA SHANKAR REDDY S/O MUNICHANDRASEKHAR REDDY 2.K VIJAYA SHANKARREDDY S/O K.M.CHANDRASEKHAR REDDY | 107 | 109, 110, 111 | 115 | 333, 325 | |
| 21. | 109/2 | 0.330 | 0.330 | K UMA RANI W/O K PRATAP REDDY | 108 | 109/3 | 110 | 109/1 | |
| 22. | 109/3 | 0.280 | 0.280 | 1. A. MUNEMMA (109/3A) 2.A. PULLAIAH S/O SWAMI NAIDU (109/3B) 3. ALVARU NAGARATNAMMA W/O A PULLAIAH (109/3B) | 109/2 | 109/6 | 110 | 109/1 | |
| 23. | 109/5A | 0.130 | 0.130 | T.VENKATA SWAMY SETTY S/O VENKATA SWAMY (109/5D) | 109/1 | 109/4 | 109/5B | 109/1 | |
| 24. | 110/2 | 0.310 | 0.310 | K UMA RANI W/O K PRATAP REDDY (110/A) | 110/1 | 168 | 111 | 109 | |
| 25. | 112/2 | 0.120 | 0.120 | 1. K UMA RANI W/O K PRATAP REDDY (112/A) 2. ENADHI CHETTI | 112/1 | 168 | 112/1 | 111 | |
| 26. | 115/1 | 0.200 | 0.200 | 1. K. PERUMAL S/O CHELLAI PILLAI, 2. P RAJESH S/O KRISHNAIAH | 107, 106 | 115/2 | 115/7 | 108 | |
| 27. | 115/2 | 0.240 | 0.240 | 1. K. PERUMAL S/O CHELLAI PILLAI, 2. P RAJESH S/O KRISHNAIAH | 115/1 | 115/3 | 115/6 | 108 | |
| 28. | 115/3 | 0.270 | 0.270 | 1. K. PERUMAL S/O CHELLAI PILLAI, 2. P RAJESH S/O KRISHNAIAH | 115/2 | 115/4 | 115/6, 115/5 | 108 | |
| 29. | 115/4 | 0.450 | 0.450 | RATHNAMMA | 115/3 | 112 | 115/2 | 108, 111 | |
| 30. | 115/5 | 0.280 | 0.280 | K VEERAMMA | 115/6 | 112 | 114, 115/10 | 115/4, 115/3 | |
| 31. | 118/1 | 0.440 | 0.440 | K UMA RANI W/O K PRATAP REDDY | 100 | 118/6, 7, 8 | 98, 119 | 106 | |
| 32. | 120/1B | 0.250 | 0.250 | SUBRAMANYAM | 120/1- | 120/3 | 120/2 | 121 | |
| 33. | 120/2 | 3.150 | 3.150 | K. PRATAPA REDDY S/O MUNISUBRAMANIAM REDDY | 94 | 120/1, 120/1-B/1, 130, 131, 129 | 93, 134, 133, 131 | 118,120/1, 120/1-B/1, 120/1-B/2, 120/3, 128 | |
| 34. | 121/1 | 0.160 | 0.160 | R GOVINDASWAMY S/O MUNASWAMI (121/D) | 121/2 | 120, 121/2 | 120 | 121/2 | |
| 35. | 123/2 | 0.060 | 0.060 | P. MUNASWAMY S/O VARADAIAH | 118 | 123/3 | 122,121 | 123/1 | |
| 36. | 166/1A | 0.700 | 0.700 | 1. P. CHANDRAIAH S/O DORASWAMI 2. P RAJENDRAIYA S/O DORASWAMY 3. SRI MUNASAMY CHETTI | 113,126 | 166/1B | 165 | 167 | |
| 37. | 167/1 | 0.280 | 0.280 | P CHANDRAIAH S/O DORASWAMY | 168 | 170 | 167/2 | 168 | |
| 38. | 167/3 | 0.810 | 0.810 | P CHANDRAIAH S/O DORASWAMY | 113 | 167/2 | 166 | 167/2 | |
| 39. | 168/4B | 0.380 | 0.380 | 1. ADHIYAPPA REDDI 2. A. PULLAIAH S/O SWAMI NAIDU (168/4B) | 110, 109 | 169, 170 | 168/5 | 168/4A | |
| 40. | 168/5 | 0.14 | 0.14 | ENADHI CHETTI | 111 | 167 | 168/7 | 168/4B | |
| 41. | 168/7 | 0.14 | 0.14 | ENADHI CHETTI | 112 | 167 | 168/6 | 168/5 | |
| 42. | 169/3B | 0.120 | 0.120 | 1. NAGAMMA W/O SRI RAMULA SHETTY 2. SAYAMMAL | 168 | 169/5 | 170 | 169/3A | |
| 43. | 180/3 | 0.390 | 0.390 | P CHANDRAIAH S/O DORASWAMY | 178, 166 | 180/4 | 181, 182 | 180/1 | |
| 44. | 183/2 | 0.620 | 0.620 | MANAGER FOR THE TIME BEING OF KONAKSHI AMMAN TEMPLE FOR PUJA | 184, 185 | 182 | 183/1 | 166 | |
| 45. | 187/2 | 0.070 | 0.070 | MANAGER FOR THE TIME BEING OF BANGARAMMA TEMPLE FOR PUJA | 182 | 188 | 187/1 | 181, 182 | |
| 46. | 188/1 | 0.120 | 0.120 | K MUSALA REDDY S/O MUNASWAMY REDDY | 187 | 188/6A | 188/6A, 188/2A | 181 | |
| 47. | 188/2A | 0.010 | 0.010 | 1.M.VENKATASWAMY 2. ACHAMMAL | 187 | 188/6A | 188/2B | 188/1 | |
| 48. | 188/6A | 0.280 | 0.280 | P PRAKASH S/O SRINIVASULU NAIDU | 188/1 | 188/8 | 188/6B, 8 | 181 | |
| 49. | 188/9 | 0.140 | 0.140 | P CHANDRAIAH S/O DORASWAMY | 188/6A | 219 | 188/11, 12 | 188/8 | |
| 50. | 189/1 | 0.170 | 0.170 | P CHANDRAIAH S/O DORASWAMY | 188 | 189/2 | 190 | 219 | |
| 51. | 190/4B | 0.070 | 0.070 | P CHANDRAIAH S/O DORASWAMY (190/4) | 190/4A | 190/5B | 190/5A | 188 | |
| 52. | 190/5B | 0.190 | 0.190 | V. KUPPAIAH S/O POLAIAH (190/5) | 190/5A | 190/7 | 190/6B, 7 | 190/4B, 188 | |
| 53. | 190/6B | 0.150 | 0.150 | V. KUPPAIAH S/O POLAIAH (190/6) | 190/6A | 190/7, 12 | 192 | 190/5B | |
| 54. | 190/7 | 0.360 | 0.360 | P CHANDRAIAH S/O DORASWAMY | 190/5B, 6B | 190/8, 11 | 190/12, 13 | 188, 190/8 | |
| 55. | 190/8 | 0.140 | 0.140 | P CHANDRAIAH S/O DORASWAMY | 190/7 | 190/9 | 190/7 | 188 | |
| 56. | 190/9 | 0.150 | 0.150 | P CHANDRAIAH S/O DORASWAMY | 190/8 | 190/10 | 190/11 | 189 | |
| 57. | 190/12 | 0.120 | 0.120 | V. KUPPAIAH S/O POLAIAH | 190/6B, 192 | 190/13 | 192 | 190/7 | |
| 58. | 190/13 | 0.180 | 0.180 | P CHANDRAIAH S/O DORASWAMY | 190/12 | 190/14 | 192 | 190/7 | |
| 59. | 192/1B | 0.040 | 0.040 | V. KUPPAIAH S/O POLAIAH | 192/1A | 192/2, 3 | 194 | 192/1A, 2 | |
| 60. | 192/2 | 0.230 | 0.230 | V. KUPPAIAH S/O POLAIAH | 192/1A, 1B | 192/4, 6 | 192/3 | 190 | |
| 61. | 192/3 | 0.040 | 0.040 | C VIRASAMI | 192/1B | 192/6 | 194 | 192/2 | |
| 62. | 192/4 | 0.180 | 0.180 | C VIRASAMI | 192/2 | 192/5 | 192/2, 6 | 190 | |
| 63. | 192/5 | 0.500 | 0.500 | V. KUPPAIAH S/O POLAIAH | 192/4 | 192/8 | 192/6 | 190 | |
| 64. | 192/6 | 0.620 | 0.620 | V. KUPPAIAH S/O POLAIAH | 192/4, 2, 3, 194 | 192/9 | 193, 192/7 | 192/5 | |
| 65. | 192/7 | 0.250 | 0.250 | EDA MUNIGAN | 192/6 | 192/10 | 193 | 192/6 | |
| 66. | 192/8 | 0.150 | 0.150 | V. KUPPAIAH S/O POLAIAH | 192/5 | 192/9 | 192/9 | 190 | |
| 67. | 192/9 | 0.480 | 0.480 | EDA MUNIGAN | 192/6 | 216 | 192/10 | 192/8, 190 | |
| 68. | 192/10 | 0.230 | 0.230 | K K VENKATARAMA REDDY | 192/7 | 216 | 193 | 192/9 | |
| 69. | 193/2B | 0.540 | 0.540 | EDA MUNIGAN | 193/1, 2A | 216, 193/3A | 193/3A, 3B, 196 | 192, 193/1 | |
| 70. | 193/3B | 0.200 | 0.200 | EDA MUNIGAN | 193/3A | 216 | 196 | 193/2B | |
| 71. | 194/5A | 0.290 | 0.290 | 1. K VENKATASAMI 2. E.KRISHNAVENI W/O MUNIVELU SETTY (194/5A/1) 3. A.JAYARAMAIAH S/O KONAIAH (194/5A/2) | 194/2 | 194/5C | 194/5B | 191, 192 | |
| 72. | 196/3 | 0.350 | 0.350 | MUNASWAMI S/O KONAIAH | 196/1 | 215 | 197 | 193, 216 | |
| 73. | 197/4 | 0.080 | 0.080 | MUNASWAMI S/O KONAIAH | 197/3 | 215 | 197/2 | 196 | |
| 74. | 213/4 | 0.180 | 0.180 | 1. A JAYARAMAIAH S/O A NARASAIAH (213/4B) 2. MUNASWAMI S/O KONAYA (213/4A) | 213/6A | 218 | 213/6A, 6B | 213/3 | |
| 75. | 213/5 | 0.320 | 0.320 | 1. P GURAPPA S/O P KONAIAH (213/5B) 2. A. JAYARAMAIAH S/O NARASAIAH (213/5A) 3. P. MUNASWAMI S/O KONAIAH (213/5A) | 215 | 213/3, 6A, 7 | 214 | 217 | |
| 76. | 213/6B | 0.560 | 0.560 | 1.PANDURANGAYA S/O VENUGOPAL SHETTY (213/6A) 2. P.SANJEEVI SETTY S/O PERUMAL SETTY (213/6B) | 213/6A | 212 | 213/9A, 213/10A | 213/4, 218 | |
| 77. | 213/7 | 0.140 | 0.140 | 1. M VENKATASWAMY 2.ACHHAMMAL | 214, 213/5 | 213/8A, 8B | 214 | 213/6A | |
| 78. | 213/8B | 0.060 | 0.060 | 1.P. MUNASWAMY S/O KONAIAH 2. P GURAPPA S/O P KONAIAH | 213/7 | 213/6A | 214 | 213/8A | |
| 79. | 213/9B | 0.100 | 0.100 | 1.M VENKATASWAMI 2. ACHHAMMAL | 214 | 213/11 | 212 | 213/9A | |
| 80. | 213/10A | 0.130 | 0.130 | P. MUNASWAMY S/O KONAIAH | 213/9A | 213/10B, 212 | 213/11, 10B | 213/6B | |
| 81. | 216/5 | 0.110 | 0.110 | D VEERAIAH S/O MUSALAIAH | 216/9A, 217 | 216/4, 1B | 217 | 216/1B | |
| 82. | 217/16B | 0.140 | 0.140 | G.MURALI S/O JAYARAMAIAH | 216 | 217/17 | 215, 213 | 217/15, 16A | |
| 83. | 218/4 | 0.340 | 0.340 | P CHANDRAIAH S/O DORASWAMY (218/4A) | 219, 189 | 218/8, 5 | 218/7, 8 | 218/3, 2 | |
| 84. | 218/6 | 0.130 | 0.130 | 1. M VENKATASAMI 2. ACHAMMAL | 218/5 | 218/16 | 218/8 | 218/2 | |
| 85. | 218/8 | 0.610 | 0.610 | 1.M NARASIMHULU 2.GURVAPPA | 218/4, 7 | 218/16 | 218/12, 14 | 218/4, 5, 6 | |
| 86. | 218/26 | 0.080 | 0.080 | DORASWAMY S/O MUNASWAMI | 218/24 | 218/27 | 218/22 | 228 | |
| 87. | 218/27 | 0.120 | 0.120 | P CHANDRAIAH S/O DORASWAMY | 218/26 | 218/28A | 218/28A | 228, 229 | |
| 88. | 218/28B | 0.240 | 0.240 | ANANDHAIAH S/O VEERAIAH (218/28) | 218/28A | 229 | 218/32 | 218/29, 229 | |

5వ పేజీ తరువాయి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 89. | 218/29 | 0.120 | 0.120 | V. CHELLAYA S/O JAGGAYYA | 218/28 A | 229 | 218/28A, 28B | 228 | |
| 90. | 218/30 | 0.190 | 0.190 | 1.P CHANDRAIAH S/O DORASWAMY (218/30A)<br>2. V.CHELLAIAH S/O JAGGAIAH (218/30B) | 218/22 , 31 | 218/28A , 32 | 218/31 | 218/28A | |
| 91. | 218/31 | 0.540 | 0.540 | P SRINIVASULU NAIDU S/O DHARMAIAH | 218/22 , 23 | 218/32 | 218/34A | 218/22, 30 | |
| 92. | 218/32 | 1.020 | 1.020 | 1. P.CHANDRAIAH S/O DORASWAMY (218/32A)<br>2. V.CHELLAYA S/O JAGGAYYA (218/32B) | 218/30 , 31 | 229 | 218/34A, 35 | 218/30, 28A, 28B | |
| 93. | 218/35 | 1.060 | 1.060 | 1. KUPPAMMA W/O KODANDAIAH (218/35A)<br>2. RELU MITTU PUSHPA W/O R RAGHU (218/35A)<br>3. V. VEERAIAH S/O SADHAMAYA (218/35B)<br>4. V NARASIMHULU S/O V VENKATESWARLU (218/35B)<br>5. R. NATARAJAN S/O KUPPAIAH (218/35B1) | 218/34 A | 229 | 218/34A, 34B | 218/32 | |
| 94. | 219/5 | 0.130 | 0.130 | A. PURUSHOTTAM S/O RAMAKRISHNAIAH | 219/1 | 218 | 219/6B | 219/4 | |
| 95. | 219/6B | 0.170 | 0.170 | CHINNA PABI CHETTI | 219/6A | 218 | 189 | 219/5 | |
| 96. | 220/3 | 0.180 | 0.180 | SUBBAMMA | 220/1, 188 | 220/7, 6 | 220/4 | 220/2 | |
| 97. | 220/8B | 0.030 | 0.030 | 1. P. VENUGOPAL SHETTY S/O PERUMAL SHETTY | 220/7 | 220/9B | 220/7, 218 | 220/8A | |
| 98. | 220/9B | 0.450 | 0.450 | CHINNAIAH S/O SADAMAIAH | 220/8A | 220/10, 11 | 218 | 220/9A | |
| 99. | 220/10 | 0.240 | 0.240 | V. KUPPAIAH S/O POLAIAH | 220/9A , 9B | 220/12 | 220/11 | 226 | |
| 100. | 220/13 | 0.340 | 0.340 | PRAKASH S/O SRINIVASULU NAIDU | 220/12 | 220/15 | 220/14 | 226 | |
| 101. | 221/2B | 0.130 | 0.130 | V. KUPPAIAH S/O POLAIAH | 221/1 | 221/3 | 220 | 221/2A | |
| 102. | 224/4A 2 | 0.350 | 0.350 | K. MUNASWAMY SHETTY S/O PEDDAMUNASWAMY SETTY | 224/2 | 224/4B, 6 | 224/4A1, 5 | 252 | |
| 103. | 224/4B | 0.090 | 0.090 | P CHANDRAYA S/O DORASWAMY | 224/4A 2 | 224/7 | 224/6 | 252 | |
| 104. | 224/10 B | 0.150 | 0.150 | MINOR SESHAN GURDIAN SENGAMMAL | 224/10 A | 234 | 224/17, 18 | 224/11, 250 | |
| 105. | 224/13 | 0.160 | 0.160 | P. VENUGOPAL SHETTY S/O PERUMAL SHETTY | 224/12 | 224/14 | 224/15, 16 | 224/9, 10A | |
| 106. | 224/15 | 0.240 | 0.240 | 1. BALAMUNI SHETTY S/O MUNASWAMY SHETTY (224/15A)<br>2. KRISHNAIAH S/O MUNASWAMY SHETTY (224/15B)<br>3. C. VIJAYAKUMAR S/O MUNASWAMY SHETTY (224/15C) | 224/7 | 224/16 | 225, 226 | 224/12, 13 | |
| 107. | 224/18 | 0.200 | 0.200 | PODI CHETTI | 224/17 | 234 | 226 | 224/10B | |
| 108. | 225/5 | 0.050 | 0.050 | CHINNAIAH S/O SADAMAIAH | 221 | 225/6A, 3 | 225/6A | 221 | |
| 109. | 225/6B | 0.060 | 0.060 | P. SUBBALAKSHMAMMA W/O VENUGOPAL SHETTY (225/6) | 221/6A | 225/7 | 220 | 225/3 | |
| 110. | 225/7 | 0.060 | 0.060 | VENKATESHWAR S/O CHENGAL RAYU | 225/6B | 226 | 220 | 225/4 | |
| 111. | 226/2 | 0.990 | 0.990 | V. KUPPAIAH S/O POLAIAH | 226/1 | 226/3, 227 | 226/5, 6, 7, 8 | 224, 226/3 | |
| 112. | 226/3 | 0.400 | 0.400 | M. TULASAMMA W/O KUPPAIAH | 226/2 | 227 | 226/2 | 224 | |
| 113. | 226/4B | 0.030 | 0.030 | P SANJEEVI SHETTY S/O PERUMAL SHETTY (226/4) | 226/4A | 226/5 | 220 | 226/1 | |
| 114. | 226/5 | 0.090 | 0.090 | V. KUPPAIAH S/O POLAIAH | 226/4B | 226/6 | 220 | 226/2 | |
| 115. | 226/6 | 0.070 | 0.070 | RAMI CHETTY | 226/5 | 226/7 | 220 | 226/2 | |
| 116. | 226/7 | 0.140 | 0.140 | CHINNAIAH S/O SADAMAIAH | 226/6 | 226/8 | 220 | 226/2 | |
| 117. | 228/2 | 0.120 | 0.120 | V. VEERAIAH S/O SADAMAIAH (228) | 228/1 | 229 | 228/1 | 227 | |
| 118. | 229/2B | 0.130 | 0.130 | VAJRAMMA W/O SUBBARAMAIAH | 229/2A | 229/1 | 229/7 | 229/1 | |
| 119. | 229/3B | 0.040 | 0.040 | K ANGAN | 229/1 | 229/4 | 229/1 | 229/3A | |
| 120. | 229/5B | 0.190 | 0.190 | DHARMAIAH S/O CHINNA DORAIAH | 229/1 | 229/6 | 229/10, 11 | 229/5A | |
| 121. | 229/6 | 0.400 | 0.400 | CHINNAPPAIAH S/O VENKATASWAMY | 229/5A , 5B | CHINNE TIPAKA M VILLAG E | 229/11 | 230 | |
| 122. | 229/9 | 0.120 | 0.120 | VAJRAMMA W/O SUBBARAMAIAH | 229/8 | 229/10, 1 | 218 | 229/1 | |
| 123. | 229/11 | 0.300 | 0.300 | CHINNAPPAIAH S/O VENKATASWAMY | 229/10 | CHINNE TIPAKA M VILLAG E | 229/12 | 229/5B, 6 | |
| 124. | 229/12 | 1.000 | 1.000 | P CHANDRAIAH S/O DORASWAMY | 218 | CHINNE TIPAKA M VILLAG E | 229/13A | 229/10, 11 | |
| 125. | 229/13 B | 0.610 | 0.610 | 1.R KUPPAIAH S/O CHINNAIAH | 218 | CHINNE TIPAKA M VILLAG E | CHINNE TIPAKA M VILLAGE | 218, CHINNE TIPAKA M VILLAGE | |
| 126. | 231/1 | 0.120 | 0.120 | 1. M GOVINDHAN<br>2. PAYYAMMA | 233 | 231/6, 8 | 231/2 | 232 | |
| 127. | 231/6 | 0.090 | 0.090 | KUPPAIAH S/O CHINNAIAH | 231/1 | 231/7 | 231/8, 9 | 232 | |
| 128. | 231/19 B | 0.220 | 0.220 | REVATHI W/O MUNICHANDRAYYA | 231/17 , 18 | 230 | 230 | 231/19A | |
| 129. | 234/6A | 0.070 | 0.070 | VEERAIAH S/O KONAIAH | 234/1, 2 | 234/6B, 5 | 234/7 | 234/5 | |
| 130. | 235 | 1.330 | 1.330 | 1.KRISHNAVENI W/O MUNIVELUSHETTY<br>2.MALLISWARI W/O SUBRAMANIAM SHETTY<br>3.MUNASWAMY ACHARI S/O SUBBARAMACHARI<br>4. MUNIKRISHNAIAH S/O SUBBARAMACHARI<br>5. MUNICHANDRAIAH S/O MUNASWAMACHARI | 234 | 245 | 232, 236 | 245, 249 | |
| 131. | 236/1 | 0.330 | 0.330 | MUNASWAMI S/O KRISHNAIAH | 231 | 236/2 | 231 | 236/2 | |
| 132. | 236/2 | 0.860 | 0.860 | 1. MUNEIAH S/O KUPPAIAH (236/2A)<br>2. E.KRISHNAVENI W/O MUNIVELU SETTY (236/2B)<br>3. A MANNARU S/O SUBBAIAH (236/2C) | 232, 236/1 | 236/3, 230 | 231 | 235, 245 | |
| 133. | 245/2 | 0.120 | 0.120 | GUMMADI SUBBARAYULU | 249 | 245/1 | 245/3 | 245/1 | |
| 134. | 245/3 | 0.110 | 0.110 | CHEELLA PRAKASH BABU S/O C BALAMUNI | 249 | 245/1 | 245/4 | 245/2 | |
| 135. | 245/4 | 0.040 | 0.040 | M SUBRAMANYAM | 249 | 245/1 | 245/5 | 245/3 | |
| 136. | 245/5 | 0.090 | 0.090 | DORASWAMY S/O MUNASWAMI | 249 | 245/1 | 245/6 | 245/4 | |
| 137. | 245/6 | 0.050 | 0.050 | CHINNA PABI CHETTI | 249 | 245/1 | 245/1 | 245/5 | |
| 138. | 245/7 | 0.070 | 0.070 | 1.P. VENUGOPAL SHETTY S/O PERUMAL SHETTY (245/7A)<br>2. PANDURANGAYA S/O VENUGOPAL SHETTY (245/7B) | 249 | 245/1 | 245/8 | 245/1 | |
| 139. | 245/8 | 0.060 | 0.060 | DANAPAL S/O KONAIAH SHETTY | 249 | 245/1 | 245/9, 249 | 245/7 | |
| 140. | 245/9 | 0.030 | 0.030 | BHUPATI | 249 | 245/1 | 235 | 245/8, 245/1 | |
| 141. | 247/10 | 0.090 | 0.090 | 1.MUNASWAMY S/O PERUMAL SHETTY<br>2.C VIJAY KUMAR S/O MUNASWAMI SHETTY<br>3.C VINOD KUMAR S/O C VIJAYA KUMAR | 247/12 | 247/11 | 248 | 247/12 | |
| 142. | 247/11 | 0.140 | 0.140 | 1.C VIJAY KUMAR S/O MUNASWAMI SHETTY<br>2.C VINOD KUMAR S/O C VIJAYA KUMAR | 247/10 | 246 | 248 | 247/12 | |
| 143. | 249/1 | 0.520 | 0.520 | 1. PRAKASH S/O BALAMUNI (249/1A, 249/1B)<br>2. CHEELLA PRAKASH BABU S/O C BALAMUNI (249/1A) | 249/2A , 3, 4, 5 | 246 | 245 | 248 | |
| 144. | 249/2A | 0.090 | 0.090 | 1. PRAKASH S/O BALAMUNI<br>2. CHEELLA PRAKASH BABU S/O C BALAMUNI | 249/2B | 248 | 249/3, 1 | 250 | |
| 145. | 249/5 | 0.230 | 0.230 | CHEELLA PRAKASH BABU S/O C BALAMUNI | 249/6A , 6B | 249/1 | 245 | 249/4 | |
| 146. | 249/6A | 0.650 | 0.650 | DANAPAL S/O KONAIAH SHETTY | 234, 249/7A | 249/3, 4, 5 | 249/6B | 250 | |
| 147. | 249/7A | 0.080 | 0.080 | 1. DANAPAL S/O KONAIAH SHETTY<br>2. K.MUNASWAMY SHETTY S/O PEDDA MUNASWAMY SHETTY(249/7E) | 234, 235 | 249/6A | 249/7B | 234 | |
| 148. | 250/1A | 0.080 | 0.080 | P SANJEEVI SHETTY S/O PERUMAL SHETTY (250/1) | 252 | 250/1B | 252 | 251 | |
| 149. | 250/2 | 0.200 | 0.200 | DANAPAL S/O KONAIAH SHETTY | 252 | 250/3, 4 | 250/5, 6A | 250/1A, 1B | |
| 150. | 250/3 | 0.090 | 0.090 | DANAPAL S/O KONAIAH SHETTY | 250/2 | 250/6B, 251 | 250/4 | 251, 250/1B | |
| 151. | 250/6A | 0.210 | 0.210 | P SANJEEVI SHETTY S/O PERUMAL SHETTY | 250/5, 7A | 250/17A , 18, 19 | 250/7B, 7A | 250/2, 4, 6B | |
| 152. | 250/7A | 0.130 | 0.130 | P CHANDRAIAH S/O DORASWAMY | 252 | 250/7B, 6A | 250/8, 10 | 250/5, 6A | |
| 153. | 250/11 | 0.080 | 0.080 | P. VENUGOPAL SHETTY S/O PERUMAL SHETTY | 224 | 250/12 | 224 | 250/10 | |
| 154. | 250/17 B | 0.280 | 0.280 | 1. N.KONAIAH SHETTY (250/17A)<br>2. LAKSHMAIAH SHETTY S/O DHANPAL SHETTY (250/17B)<br>3. P.CHANDRAIAH S/O DORASWAMY (250/17B) | 250/17 A | 249 | 250/21, 24 | 250/16 | |
| 155. | 250/19 | 0.080 | 0.080 | P SANJEEVI SHETTY S/O PERUMAL SHETTY | 250/7B | 250/17A | 250/20, 17A | 250/18 | |
| 156. | 250/22 A | 0.100 | 0.100 | 1. K. VIJAYASHANKARA REDDY S/O MUNICHANDRASHEKARA REDDY<br>2.K VIJAYA SHANKAR REDDY S/O K M CHANDRA SHEKHAR REDDY | 250/12 | 250/22B | 224 | 250/21 | |
| 157. | 250/24 | 0.200 | 0.200 | P CHANDRAIAH S/O DORASWAMY | 250/21 | 249 | 234 | 250/17B | |
| 158. | 251/4A | 0.200 | 0.200 | K. CHENGAMMA | 252 | 251/3, 4B | 251/6 | 251/1, 2 | |
| 159. | 251/11A | 0.120 | 0.120 | K. CHENGAMMA | 251/7 | 251/11B1 | 250 | 251/10 | |
| 160. | 251/11 B1 | 0.060 | 0.060 | 1. P. CHANDRAYA S/O DORASWAMY<br>2.SENGAMMAL | 251/11 A | 251/11B 2 | 250 | 251/10 | |
| 161. | 252/7 | 0.280 | 0.280 | 1.LAKSHMAMMA W/O KUPPAYYA<br>2. M TULSAMMA W/O KUPPAYYA | 252/1A , 5 | 252/8 | 252/8 | 252/6 | |
| 162. | 252/12 A | 0.060 | 0.060 | M TULSAMMA W/O KUPPAYYA | 252/11 | 252/8 | 252/12B | 252/8 | |
| 163. | 252/1B | 0.130 | 0.130 | 1.M NAGAIAH S/O BHEEMI REDDY (252/1B) | 303 | 252/1A | 252/4 | 303, 252/3 | |
| 164. | 253/3 | 0.270 | 0.270 | 1. M VENKATASWAMY<br>2.ACHHAMMAL | 303 | 253/6 | 253/4 | 253/2 | |
| 165. | 253/4 | 0.310 | 0.310 | 1. M NARASIMHULU<br>2. GURUVAPPA | 303 | 253/6, 251 | 252 | 253/3 | |
| 166. | 256/A/5 A | 0.445 | 0.445 | K. CHENGAMMA | 246 | 256/A/7 | 256/A/9 | 256/A/5B | |
| 167. | 256/A/7 | 0.260 | 0.260 | 1. K MUNASWAMY SETTY S/O PEDDA MUNASWAMY SETTY<br>2. K.MUNICHANDRAIAH S/O K PEDDA MUNISWAMY | 256/A/ 5A | 256/A/6 | 256/A/8B 256/A/8A | 256/A/5B , 256/A/4 | |
| 168. | 256/A/8 A | 0.140 | 0.140 | N. KONAIAH SHETTY | 256/A/ 8B | 256/A/6 | 256/A/9 | 256/A/7 | |
| 169. | 259/A/3 | 0.800 | 0.800 | SUJATHA W/O VIJAYA KUMAR (259/3) | 368 | 259/A/2 C | 243/A, 367 | 258 | |
| 170. | 259/B | 0.150 | 0.150 | CHILLA VIJAYA KUMAR S/O MUNASWAMY SETTY | 256/A, 246 | 368 | 244, 243/C | 256/A | |
| 171. | 261/1 | 1.600 | 1.600 | 1. A MANNARU S/O SUBBAIAH<br>2. V LATHA D/O V VEERAIAH | 262 | 260 | 259/A, 261/2 | 260 | |
| 172. | 262/1 | 0.870 | 0.870 | 1. A. MANNARU S/O SUBBAIAH<br>2.V LATHA D/O V VEERAIAH | 263 | 261 | 262/2 | 270 | |
| 173. | 263/1A 2 | 0.800 | 0.800 | 1.V RAGHAVAIAH (263/ 1A/A, 263/ 1A/A2)<br>2. VANKA NARASIMHULU S/O VEERAIAH (263/ 1A/A1) | 263/1A 1, 269 | 263/2A | 263/1B | 263/1A1, 270 | |

మిగతాది 7వ పేజీలో



ఆర్5 జోన్ భూములపై సమావేశంలో చంద్రబాబు

# రాజధాని కట్టడాలకు అనుగుణంగా నిర్మాణాలు జరగాలి :సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణ డిజైన్‌కు అనుగుణంగా నిర్మాణాలు జరగాల్సి ఉంటుందనిసీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. అమరావతిలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఆర్5 జోన్ భూములపై అధికారులకు కీలక దిశా నిర్దేశం చేసారు ఆ జోన్ కిందకు వచ్చే భూములను వెనక్కి తీసుకునేలా రెవిన్యూ శాఖకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. అక్కడ స్థలాలు కేటాయించిన వారిలో రాష్ట్ర ప్రభుత్వ విధానానికి అనుగుణంగా వారి ప్రాంతాల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని రెండు జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. రాజధాని అమరావతి పరిధిలో పనులకు సంబంధించి అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు పనులు బదలాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గత రాత్రి సిఆర్‌డిఎ 58వ అథారిటీ సమావేశం జరిగింది. వైసీపీ హయాంలో విజయవాడ, గుంటూరు నగరాలకు చెందిన 50 వేల మందికి అమరావతిలో ఆర్ 5 జోన్ లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇందు కోసం సీఆర్డీఏకు చెందిన 900 ఎకరాలను రెవిన్యూ శాఖకు బదిలీ చేసారు. అయితే, ఈ విధంగా స్థలాలు కేటాయించటం ద్వారా అమరావతి మాస్టర్ ప్లాన్ కు విఘాతం ఏర్పడుతుందని సీఆర్డీఏ అధికారులు చెబుతున్నారు. దీంతో, వైసీపీ హయాంలో అక్కడ కేటాయించిన భూములను వెనక్కు తీసుకొని.. వారి ప్రాంతాల్లోనే ప్రభుత్వ విధానం మేరకు అర్హులకు ఇంటి స్థలాలు కేటాయించాలని చంద్రబాబు ఆదేశించారు. దీనికోసం భూసమీకరణ, భూసేకరణ విధానాలలో ముందుకు వెళ్లాల్సిందిగా సూచించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలందకీ ఇళ్లు పథకంలో భాగంగా ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు సంబంధించి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన దాదాపు 51 వేల మందిని ఎంపిక చేసింది. వారికి అమరావతిలోని ఆర్5 జోన్‌లో లే అవుట్లు వేసి ఇళ్ల పట్టాలను కేటాయించింది.

ఈ స్థలాల విషయంలో స్పష్టత ఇచ్చారు. 2023 కు ముందు ఉన్న విధంగానే ఆర్ 5 జోన్ కొనసాగించాలని నిర్ణయించారు. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ నుంచి రెవిన్యూ శాఖకు బదిలీ చేసిన భూములకు సంబంధించిన చెల్లించాల్సి నగదు చెల్లించలేదు. దీంతో, రెవిన్యూ శాఖకు తుది నోటీసులు జారీ చేసి.. ఆ భూములు సీఆర్డీఏ వెనక్కు తీసుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఇక.. అమరావతిలో బీజేపీ కార్యాలయానికి గతంలో 2.8 ఎకరాల భూమి కేటాయించగా.. సాంకేతిక ఇబ్బందుల కారణంగా దానిని 1.43 ఎకరాలకు తగ్గించి.. వేరే చోట కేటాయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. కొత్తగా ఏడు సంస్థలకు భూములు కేటాయిస్తూ.. గతంలో కొన్ని సంస్థలకు చేసిన కేటాయింపుల్లో మార్పులు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ సమావేశంలో ఆమోదం తెలిపారు. శాసనసభ, హైకోర్టు భవనాల ఎంఈపీ పనులకు టెండర్లు పిలిచేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వివరించారు. బ్యాంకులకు, బిజెపి కార్యాలయానికి స్థలానికి సంబంధించి అథారిటీ ఆమోదం తెలిపింది. కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సులను ఆమోదించారు. హైకోర్టు, అసెంబ్లీకి సంబంధించి ఎంవిపి వర్కులకు అనుమతినిచ్చారు. ఎజిఐసిఎల్‌కు హైకోర్టు, ఐకానిక్ భవనాల నిర్మాణాల పనులను కేటాయించారు. రివర్‌ఫ్రంట్ కూడా దానికే బదలాయించారు. ఇప్పటి వరకూ సిఆర్‌డిఎ, ఎడిడిఎస్ నిర్వహిస్తున్న పనులను ఇక నుండి గ్రోత్ కార్పొరేషన్ కూడా చేపట్టనుంది. రెండోదశలో చేపట్టనున్న పనులనూ దీనికే అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్లతోపాటు గ్రీన్ అండ్ బ్లూ డిజైన్లపైనా చర్చ జరిగింది. వీటిపై ఇప్పటికే పలు సంస్థలు ఇచ్చిన డిజైన్లను పరిశీలించి ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. అలాగే ఇతర దేశాల్లో ఉన్న పార్కులనూ పరిశీలించాలని ఎడిసిఎల్‌కు సూచించారు. ఇక రాజధానిలో ఏ వైపు చూసినా వేల మంది కార్మికులు, వాహనాలు, యంత్రాలు, భారీ నిర్మాణ సామగ్రి దర్శనమిస్తున్నాయి. రాజధాని సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు ఐకానిక్ టవర్స్, ట్రంక్ రోడ్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, జడ్జిలు, ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, అఖిల భారత సర్వీసు అధికారుల భవన సముదాయాల పనులు వేగంగా జరుగుతున్నాయి. దానితోపాటు మరో వైపున రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధికీ శరవేగంగా ఎల్‌పీఎస్ లేఔట్ నిర్మాణ పనులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న లేఔట్‌లలో జంగిల్ క్లియరెన్స్ పనులతో పాటు రోడ్లు, సరిహద్దు రాళ్ల ఏర్పాటు చేసే పనులను చేస్తున్నారు. ఏపీ ఎన్‌ఆర్‌టీ, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు పనులు చురుగ్గా సాగుతున్నాయి.

# పథకం ప్రకారమే నాపై, నా కుటుంబంపై దాడి : అంబటి రాంబాబు



మీడియాతో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

**రైల్వేకోడూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తనపై తమ కుటుంబంపై కక్ష పెంచి దాడిని చేసిందని వైసిపి మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం తిరుపతి జిల్లా రైల్వేకోడూరు వైసీపీ కార్యాలయంలో విలేకరులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయన కుమారుడు రెడ్ బుక్ అధినేత నారా లోకేష్‌లు కక్షతో తనపై తమ కుటుంబంపై కక్ష పెంచి పూర్తిస్థాయిలో విధ్వంసానికి గురి చేశారు. ముఖ్యంగా భావ స్వేచ్ఛతో వైసిపి వారు ఏదైనా మాట్లాడితే అక్రమ కేసులు దాడులు కూటమి ప్రభుత్వంలో ఎక్కువగా అలజడులు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. లౌకిక రాజ్యంలో వాస్తవాలను మాట్లాడిన కూటమి ప్రభుత్వం అందరిపై కక్ష కడుతుందని అన్నారు ఇప్పటికే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్నది జగనన్న ప్రభుత్వమేనని ఆయన అన్నారు. దేశ చరిత్రలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు భూ దందాలు చరిత్రలో నిలిచిపోతాయని అంబటి అన్నారు. అనంతరం వెంకటరెడ్డి పల్లి పంచాయతీ చిల్ల గురువిరెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కే.శ్రీనివాసులు, కోడూరు ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, కిషోర్‌రెడ్డి,

తోట శివసాయి, గుత్తిరెడ్డి హరినాథ్ రెడ్డి, నాయని హరికృష్ణ రెడ్డి, రాజారెడ్డి, చియ్యవరం విష్ణు దొమ్మరాజు, సుబ్రహ్మణ్యం రాజు, రామకృష్ణ, ఆర్‌విరమణ, భూంపల్లి నాగరాజా ఆంజనేయులు, కృష్ణారెడ్డి, గౌతంరెడ్డితోపాటు వైసీపీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

6వ పేజి తరువాయి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 3. V NARASIMHULU S/O V VENKATESWARLU (263/ 1A/ A1)<br>4. G MURALI S/O JAYARAMAIAH (263/ 1A/ A2)<br>5. P CHANDRAIAH S/O DORASWAMY (263/ 1A/ B)<br>6. V. VEERAIAH S/O SADHAMAYA (263/ 1A/C) | | | | | |
| 174. | 263/2A | 0.410 | 0.410 | V VEERAIAH S/O SADHAMAIAH | 263/1A | 262 | 263/1B | 270 | |
| 175. | 265/1A | 0.890 | 0.890 | 1.SHAKUNTALAMMA<br>2. V PRABHU S/O VIJAYA SARADHI. | 294 | 265/4, 6 | 265/2, 1B | 265/6, 284 | |
| 176. | 265/2 | 0.200 | 0.200 | 1.V PRABHU S/O VIJAYA SARADHI | 294 | 265/1B | 265/3 | 265/1A | |
| 177. | 265/4 | 0.210 | 0.210 | 1.V PRABHU S/O VIJAYA SARDHI | 265/1A , 1B | 265/6 | 265/6 | 265/6 | |
| 178. | 265/5 | 0.260 | 0.260 | SRINAVASULU NAIDU | 265/6 | 265/9 | 265/9, 6 | 384 | |
| 179. | 265/6 | 0.840 | 0.840 | 1.V PRABHU S/O VIJAYA SARDHI | 265/4, 265/1A , 1B | 265/9, 5 | 265/1B, 7 | 266, 265/5 | |
| 180. | 265/7 | 0.660 | 0.660 | 1. SRINIVASULU NAIDU (265/7A, 265/7B)<br>2. A KOMALA W/O A DHANAPAL (265/7B) | 265/1A | 265/8, 9 | 255 | 265/8, 9 | |
| 181. | 265/8 | 0.280 | 0.280 | 1. M GOVINDHU<br>2.PAIYANNA | 265/9, 7 | 265/9 | 265/7 | 265/9 | |
| 182. | 265/9 | 2.100 | 2.100 | 1. SRINIVASULU NAIDU (265/9A)<br>2. A KOMALA W/O A DHANAPAL (265/9A)<br>3. B ANANDAIAH S/O KANNAIAH (265/9B)<br>4. BELLAPUKONDA ANAND S/O B KANNAIAH (265/9B)<br>5. O SUGUNA W/O O SRINIVASULU (265/9C)<br>6. B. RAMADEVI W/O B.NAGABHUSHANAM (265/9D, 265/9F)<br>7. TEJOPATHI S/O RAVI (265/9E)<br>8. B TEJA S/O B RAVI (265/9E) | 265/5, 6 | 265/10, 11 | 265/8, 7, 255 | 265/5, 384, 383 | |
| 183. | 265/10 | 0.520 | 0.520 | 1. SRINIVASULU NAIDU (265/10A)<br>2. O.SUGUNA W/O O SRINIVASULU (265/10B)<br>3. B.RAMADEVI W/O B.NAGABHUSHANAM (265/10C) | 265/9 | 265/12, 13 | 265/11 | 265/12, 13 | |
| 184. | 265/11 | 0.360 | 0.360 | 1. P.NAGAMMA W/O KONAIAH (265/11A)<br>2. O.SUGUNA W/O O SRINIVASULU (265/11B) | 265/9 | 256/A | 256/A, 255 | 265/10 | |
| 185. | 265/12 | 0.220 | 0.220 | G SUBBAIAH S/O CHENGAIAH | 265/10 | 265/13 | 265/10 | 383, 268/B | |
| 186. | 265/13 | 0.240 | 0.240 | 1. TEJOPATHI S/O RAVI (265/13A, 265/13E)<br>2. B.TEJA S/O B.RAVI (265/13A)<br>3. O SUGUNA W/O O SRINIVASULU (265/13B)<br>4. B.ANANDAIAH S/O KANNAIAH (265/13C)<br>5. BELLAPUKONDA ANAND S/O B.KANNAIAH (265/13C)<br>6. ANANDAIAH S/O VEERAIAH (265/13D)<br>7. B.RAMADEVI W/O B.NAGABHUSHANAM (265/13E) | 265/12 , 10 | 264/B | 265/10, 256/A | 268/B | |
| 187. | 266/1 | 0.180 | 0.180 | V PRABHU S/O VIJAYA SARDHI | 265 | 266/2 | 265 | 384 | |
| 188. | 267/1 | 1.840 | 1.840 | D SUGUNA W/O D JAGAPATI RAJU | 294 | 273 | 267/3 | 274 | |
| 189. | 267/2 | 0.250 | 0.250 | D SUGUNA W/O D JAGAPATI RAJU (267/ 2A) | 267/1, 3 | 269 | 267/3 | 273 | |
| 190. | 267/4 | 2.240 | 2.240 | 1. D SUGUNA W/O D JAGAPATI RAJU (267/4A, 267/4B)<br>2. A NAGAMANI W/O A CHENGAIAH (267/4B) | 294 | 268/A | 384 | 267/3 | |
| 191. | 268/1A | 0.420 | 0.420 | A SUBRAMANYAM S/O GOVINDA REDDY | 267 | 268/A/2, 383 | 383 | 268/A/1B , 268/A/2 | |
| 192. | 268/1B | 0.050 | 0.050 | MUNICHANDRASEKHAR S/O SUBRAMANYAM REDDY | 268/A/ 1A | 268/A/1 A, 268/A/2 | 268/A/1A | 268/A/2 | |
| 193. | 268/B | 0.220 | 0.220 | 1. SRINIVASULU NAIDU (268/B1, 268/B2)<br>2. O SUGUNA W/O O SRINIVASULU (268/B2A, 268/B3) | 265 | 265, 383 | 265 | 383 | |
| 194. | 269/1 | 0.730 | 0.730 | 1. K.PRATHAP REDDY S/O MUNISUBRAMANYAM REDDY (269/1A)<br>2. P.CHANDRAIAH S/O DORASWAMY (269/1B) | 269/3A 1 | 273 | 269/2B, 2A | 267 | |
| 195. | 269/2A | 0.620 | 0.620 | 1. A MANNARU S/O SUBBAIAH (269/2A)<br>2. V.LATHA W/O V VEERAIAH (269/2A)<br>3. A PURUSHOTHAM S/O RAMAKRISHNAIAH (269/2C) | 269/2B | 273 | 270 | 269/1 | |
| 196. | 269/3A 1 | 0.070 | 0.070 | A MANNARU S/O SUBBAIAH (269/3B/B) | 269/3B | 269/1, 2 | 269/3A2 | 267 | |
| 197. | 269/4B | 0.050 | 0.050 | P KRISHNAMMA (269/4A) | 269/4B 1 | 270 | 269/5A | 269/2B | |
| 198. | 269/4B 1 | 0.090 | 0.090 | BUJJAIAH | 269/3B | 269/2B, 4B | 269/5A | 269/3A2, 2B | |
| 199. | 269/5A | 0.280 | 0.280 | SRINAVASULU NAIDU | 269/3B | 270 | 263 | 269/4B1, 4B | |
| 200. | 270/1 | 0.940 | 0.940 | 1. V.VEERAIAH S/O SADHAMAIAH (270/1B)<br>2. VANKA NARASIMHULU | 272 | 277 | 270/2 | 271 | |
| 201. | 270/2 | 1.600 | 1.600 | 1. V.VEERAIAH S/O SADHAMAIAH (270/2A, 270/2B)<br>2. V.KUPPAIAH S/O POLAIAH ( 270/2B)<br>3. V.RAMANAIAH S/O POLAIAH ( 270/2B)<br>4. KUPPAIAH (270/2C)<br>5. VANKA NARASIMHULU S/O VEERAIAH (270/2C)<br>6. V.NARASIMHULU S/O V.VENKATESWARLU (270/2C) | 272 273 | 277, 270/4 | 270/3/A1, 270/5 | 270/1, 277 | |
| 202. | 270/3/A 1 | 0.260 | 0.260 | 1.K. PRATAPA REDDY S/O MUNI SUBRAMANIAM REDDY<br>2.EDA MUNIGAN | 269 | 270/5 | 270/3/A2 | 270/2 | |
| 203. | 270/3/B | 0.750 | 0.750 | 1.VENKATESWARLU S/O BODEIAH<br>2.G MURALI S/O JAYARAMAIAH | 269 | 270/5 | 269, 263 | 270/3/A2 | |
| 204. | 270/4 | 0.680 | 0.680 | 1. V.VEERAIAH S/O SADHAMAIAH<br>2. V.RAMANAIAH S/O POLAIAH | 270/2 | 270/6A | 270/5 | 270/2 | |
| 205. | 270/5 | 0.880 | 0.880 | 1. THANGAVELU (270/5A, 270/5B)<br>2. V.KUPPAIAH S/O POLAIAH ( 270/5A) | 270/3 /A1, 270/3/ A2, 270/3/ B | 270/6B | 263 | 270/4 | |
| 206. | 271 | 2.000 | 2.000 | 1.D SUGUNA W/O D JAGAPATI RAJU | 276 | 277 | 273, 272, 270 | 276 | |
| 207. | 273/1 | 1.040 | 1.040 | V. VEERAYA S/O SADHAMAYA | 276 | 272 | 273/2 | 276, 271 | |
| 208. | 273/2 | 1.020 | 1.020 | 1. BUJJAMMA (273/2A)<br>2. VANKA NARASIMHULU S/O VEERAIAH (273/2A)<br>3. V.NARASIMHULU S/O V VENKATESWARLU (273/2A)<br>4. V.VEERAIAH S/O SADHAMAIAH (273/2B)<br>5. P.CHANDRAIAH S/O DORASWAMY ( 273/2C) | 276 | 272 | 273/7 | 273/1 | |
| 209. | 273/3 | 1.000 | 1.000 | A.CHENGAIAH S/O CHENGAIAH (273/3A, 273/3B) | 274 | 273/7, 269 | 273/4, 6A, 269 | 276 | |
| 210. | 273/7 | 0.880 | 0.880 | P.CHANDRAIAH S/O DORASWAMY | 273/3 | 270, 272 | 273/3, 269 | 276, 273/2 | |
| 211. | 274/2 | 3.680 | 3.680 | 1. DOMARAJU JAGAPATHI RAJU S/O DOMARAJU RAMAKRISHNA RAJU (274/2A)<br>2. D SUGUNA W/O D JAGAPATHI RAJU (274/2A, 274/2B) | 267 | 267, 273 | 267 | 274/1 | |
| 212. | 276/1 | 3.510 | 3.510 | 1.D.JAGAPATHI RAJU S/O RAMAKRISHNA RAJU<br>2.D.SUGUNA W/O JAGAPATHI RAJU<br>3. D.KIRAN BABU S/O D.JAGAPATHI RAJU | 275, 276/7, 276/2 | 277, 271 | 276/7, 2, 3, 5, 6 | 277 | |
| 213. | 276/2 | 0.970 | 0.970 | 1.VAJRAMMA W/O SUBBARAMAIAH<br>2. V SUBBARAMAIAH S/O BOJJAIAH | 274 | 276/3, 4 | 273 | 276/1, 7 | |
| 214. | 276/3 | 0.720 | 0.720 | 1.V VEERAIAH S/O SADAMAIAH<br>2. DOMMARAJU JAGAPATHI RAJU S/O RAMAKRISHNA RAJU | 276/1, 2 | 276/5, 273 | 276/4 | 276/1 | |
| 215. | 276/4 | 0.400 | 0.400 | A CHENGAIAH S/O CHENGAIAH | 276/2 | 273 | 273 | 276/3 | |
| 216. | 276/5 | 0.290 | 0.290 | D.SUGUNA W/O JAGAPATHI RAJU | 276/3 | 271 | 273 | 276/1 | |
| 217. | 276/6 | 0.080 | 0.080 | D.SUGUNA W/O JAGAPATHI RAJU | 276/1 | 277 | 271 | 276/1 | |
| 218. | 276/7 | 0.160 | 0.160 | 1. JAGAPATHI RAJU<br>2. D SUGUNA W/O JAGAPATHI RAJU<br>3. D KIRAN KUMAR S/O D JAGAPATHI RAJU<br>4.DOMMARAJU JAGAPATHI RAJU S/O RAMAKRISHNARAJU<br>5. SUBHASHANAMMA W/O NARASIMHA REDDY | 274 | 276/1 | 276/2, 1 | 276/1 | |
| 219. | 286 | 5.500 | 5.500 | 1.S SINDHYA ANNAMMA W/O H SIMON<br>2. M VIJAYASARADHI S/O MANAVALLAM<br>3.H HEMALATHA W/O M VIJAYASARADHI | 284, 285, 287 | 275, 274, 294 | 293 | 283, 275 | |
| 220. | 287 | 1.940 | 1.940 | 1.S SINDHYA ANNAMMA W/O H SIMON<br>2. M VIJAYASARADHI S/O MANAVALLAM<br>3.H HEMALATHA W/O M VIJAYASARADHI | 288 | 286 | 293 | 285, 286 | |
| 221. | 291 | 2.820 | 2.820 | 1.S SINDHYA ANNAMMA W/O H SIMON<br>2.M VIJAYASARADHI S/O MANAVALLAM<br>3.H HEMALATHA W/O M VIJAYASARADHI | 290 | 294 | 292 | 288, 287, 286 | |
| 222. | 292/1 | 1.830 | 1.830 | 1.S SINDHYA ANNAMMA W/O H SIMON<br>2.M VIJAYASARADHI S/O MANAVALLAM<br>3.H HEMALATHA W/O M VIJAYASARADHI | 385 | 294 | 292/2 | 289, 290, 291 | |
| 223. | 292/2 | 3.550 | 3.550 | M NARASIMHULU | 385, 298/A | 294 | 292/3, 293 | 291 | |
| 224. | 292/3 | 0.110 | 0.110 | 1.S SINDHYA ANNAMMA W/O H SIMON<br>2.M VIJAYASARADHI S/O MANAVALLAM<br>3.H HEMALATHA W/O M VIJAYASARADHI | 298/A | 293 | 369 | 292/2 | |
| 225. | 297/1A | 0.270 | 0.270 | P. PRAKASH S/O SREENIVASULU NAIDU (297/1A, 297/1B) | 298/B | 297/1B | 297/13A, 15, 5, 4 | 369 | |
| 226. | 297/2A | 0.650 | 0.650 | 1.V INDRANI W/O MASTHAN (297/2A)<br>2.KUPPAIAH<br>3. M SUBRAMANYAM (297/2E)<br>4. M.SEKHAR S/O M SUBRAMANYAM (297/2G) | 298/B, 299/B | 297/5, 6, 7 | 297/2B | 298/B, 297/6 | |

మిగతాది 8వ పేజిలో



# కల్తీనెయ్యి పై ఏకసభ్యకమిటీకి ఆదిలోనే అభ్యంతరం!

## - రాష్ట్ర ప్రభుత్వం తీరుపై సుప్రీంకోర్టుకు సుబ్రమణ్యస్వామి
## - సిబిఐ సిట్ నివేదిక పరిణామాలపై నేడు విచారణ

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా,వినియోగించారనే ఆధారాలు సేకరించిన సిబిఐ సిట్ ,ఇందులో సూత్రధారులను కనిపెట్టే క్రమంలో రాష్ట్రప్రభుత్వం విశ్రాంత ఐఎఎస్ అధికారి దినేశ్‌కుమార్‌తో ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిటీపై అభ్యంతరాలు మొదలయ్యాయి. ఈకమిటీ కల్తీనెయ్యి కేసులో లోతుగా అధ్యయనం చేయనుందని ముందుగానే ఊహించిన ప్రత్యర్థులు,గత టిటిడి పెద్దలు ఇప్పుడు మాజీ ఎంపి ,సీనియర్ న్యాయవాది సుబ్రమణ్యస్వామిని రంగంలోకి దించారనేది వినిపిస్తున్న హాట్‌టాఫిక్. ఆయన ఏకసభ్య కమిటీ నియామకాన్ని తప్పుబడుతూ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణచేయనుంది. సుబ్రమణ్యస్వామి దాఖలుచేసిన పిటిషన్ కేసు లిస్టుఅయ్యింది. అంతేగాక ప్రతివాదులుగా సిట్, సిబిఐ, ముఖ్యమంత్రి, టిటిడిని పేర్కొన్నారు. ఇప్పటికే లడ్డూలకు కల్తీనెయ్యి దుమారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిలో కూడా వివాదాంశంగా మారడంతో ఇప్పుడు అందరూ సుప్రీంకోర్టు నేడు(సోమవారం )ఇవ్వనున్నా తీర్పుపై ఆసక్తిగా చూస్తున్నారు. లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, వినియోగించి స్వామివారి ప్రసాదాలు తయారుచేసి విక్రయించారనే అంశంలో ఇప్పటికే గత ఏడాదిన్నరకాలంలో సుప్రీంకోర్టు నియమించిన సిబిఐ సిట్ అధికారులు దర్యాప్తు చేసి నివేదిక సమర్పించారు. ఆ నివేదికలో గత టిటిడి బోర్డు పెద్దలు, ఓ అధికారి పేర్లు లేకపోవడంతో కొంత అనుమానాలు లేకపోలేదు. ఈ నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా విశ్రాంత ఐఎఎస్ అధికారి, విశ్రాంత ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్‌ను కమిటీలో నియమించడంతో కల్తీనెయ్యి పాపంలో సూత్రధారులు బయటకు వస్తారని భయం పట్టుకుంది. ఇదే సమయంలో ఏకసభ్యకమిటీ నియామకం సవాల్‌చేస్తూ సుబ్రమణ్యస్వామి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సంచలనం రేకెత్తించిన కల్తీనెయ్యి లడ్డూల విషయంలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే సిట్ చాలావరకు పాత్రధారులను, కొందరు సూత్రధారులను అరెస్ట్ చేసింది. 11మంది టిటిడి అధికారుల పాత్ర ఉందని తేల్చింది. అంతేగాక ఈ కేసులో ఇప్పటికే గత టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్‌పై బదలీ వేటు వేసింది. అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చలేకపోవడంతో ఇప్పుడు ఏకసభ్యకమిటీ నియామకం అవసరమని రాష్ట్రప్రభుత్వం, మంత్రివర్గం కూడా నిర్ణయించింది.ఈ కమిటీ నియామకమైన వెంటనే న్యాయవాది సుబ్రమణ్యస్వామి సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేయడంతో నేడు ఏం జరగనుందనేది అందరిలోనూ ఆసక్తికర అంశంగా మారింది. తిరుమల వెంకన్న లడ్డూల తయారీలో కల్తీనెయ్యి కేసులో లోతుగా దర్యాప్తుచేసి అసలు సూత్రధారులను తేల్చాలనేది రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇందుకు విశ్రాంత ఐఎఎస్ అదికారి దినేశ్‌కుమార్‌తో నియామకమైన ఏకసభ్యకమిటీ పై సుప్రీంకోర్టుకు వివాదం చేరింది. సోమవారం జరగనున్న విచారణలో సుప్రీంకోర్టు ధర్మాసనం రాష్ట్రప్రభుత్వానికి అనుకూలంగా ఉత్తర్వులు ఇస్తే ఆ కమిటీ వెనువెంటనే తిరుపతికి చేరుకుని కార్యాచరణ ప్రారంభించనుంది. తదుపరి ఈ కల్తీనెయ్యి బాగోతంలో ఏకసభ్య కమిటీకి పూర్తిస్థాయి అధికారాలు బదలాయిస్తే గత టిటిడి బోర్డు పెద్దలను, ఓ అధికారిని విచారణ చేసే అవకాశం ఉంది. 2019-2024 మధ్యకాలంలో సరఫరా జరిగిన తీరు, టెండర్లు దక్కించుకున్న విధానం తదితర అంశాలు, దానివెనుక నడిచిన పెద్ద స్కామ్ ,ఇందుకు సహకరించిన పెద్దలు ఎవరనేది నిగ్గు తేల్చేందుకు ఏకసభ్య కమిటీ సిద్దంకానుంది. ఇప్పటికే ఈ కల్తీనెయ్యికేసులో సుప్రీంకోర్టు ఆదేశాలతో సిబిఐ సిట్ అధికారులు అంతిమంగా భారీగా కోట్లరూపాయలు లబ్ధిపొందారని నిర్ధారించింది. కల్తీనెయ్యి కేసులో తొలినుండి టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్లు పాల్గోనడం, తదుపరి నిబంధనలు ఉల్లంఘించి నెయ్యిసరఫరా చేయడం వంటి అంశాల్లో భారీగా ఆర్థిక లావాదేవీలు నడిచాయనేటి సిబిఐ సిట్ అధికారులు నివేదికలు. 235కోట్లు రూపాయలు వరకు నిధులు లాభంపొందారని, 36మందిని పాత్రదారులు, సూత్రదారులను నిందితులుగా సిట్ తేల్చింది. వీరిలో 12మంది టిటిడి మార్కెటింగ్,కొనుగోళ్ళకమిటీ అధికారులే కావడం విశేషం.

# దుర్గమ్మ ఆలయాభివృద్ధి పనులు పరిశీలించిన ఇఒ



దాతలకు దుర్గమ్మవారిచిత్రపటం అందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో లోకసంక్షేమార్థం సూర్యఉపాసన సేవను ఆదివారం నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణపారాయణ, సూర్యనమస్కారాలు సమర్పిస్తూ పూజాదికాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం దుర్గమ్మవారికి విజయవాడకు చెందిన క్యాపిటల్ అమరావతి కల్చరల్ సొసైటీ నిర్వహకుఉ పివిఎస్‌వి ప్రసాదరావు ఆధ్వర్యంలో కళాకారులు ఆదివారం కూచిపూడి నృత్య నీరాజనాలర్పించారు. ఆద్యంతం ఈ నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రదర్శన అనంతరం వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసి ప్రసాదం , మెమొంటోలు అందించారు. - శ్రీ అమ్మవారి అన్న ప్రసాదం నిమిత్తం గన్నవరంకు చెంది మోచర్ల భవానీ పేరిట వారి కుటుంబసభ్యులు రు.1లక్ష విరాళం ఆదివారం అందించారు. విజయవాడకు చెందిన తన్నీరు మారుతి ఫణికాంత్ రు.1లక్ష విరాళం అన్నప్రసాద వితరణకు ఆదివారం అందించారు. హైదరాబాద్‌కు చెందిన జె కిషోర్ కుటుంబసభ్యులతో కలిసి రు.5లక్షలను అన్నప్రసాదానికి విరాళమందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# నేటి నుంచి టిజి ఐసెట్‌కు టిశాట్ స్పెషల్ డిజిటల్ పాఠాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** నేటి(సోమవారం) నుంచి టీజీ ఐసెట్ కోసం టిసాట్ స్పెషల్ డిజిటల్ లెసన్స్‌ను ప్రసారం చేయనుంది సీఈవో బోధనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 80 రోజులపాటు 320 ఎపిసోడ్స్‌ను ప్రసారం చేయనున్నట్టు తెలిపారు. పలు పోటీ పరీక్షలకు డిజిటల్ లెసన్స్ అందిస్తోన్న టిసాట్ నెట్వర్క్ తెలంగాణ ఐసెట్-2026 పరీక్షలకు సైతం డిటిటల్ లెసన్స్ అందిస్తోందని సీఈవో ప్రకటనలో తెలిపారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ఎం.బి.ఎ, ఎం.సి.ఎ అర్హత పరీక్ష ఐసెట్ కోసం నేటి(సోమవారం) నుంచి ప్రసారాలు మొదలౌతాయన్నారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(టిజి ఐసెట్)- 2026 పరీక్షను మే 13, 14 తేదిల్లో జరగనుండగా ఎనలిటిక్ ఎబిలిటీ, మాథమెటిక్స్.

# సఫారీల సూపర్ విక్టరీ



## కుప్పకూలిన టీమిండియా బ్యాటింగ్

"భయపడుతున్నదంతా జరిగింది. టీమిండియా బ్యాటింగ్ డొల్లతనం బయటపడింది. అసలు సిసలు పరీక్షలో తడబడింది. సఫారీల మేటి బౌలింగ్ ముందు భారత బ్యాట్స్‌మెన్ ఒకరి వెంట ఒకరిగా పెవిలియన్ చేరారు. మరీ పెద్ద లక్ష్యం కాకున్నా ఏ ఒక్కరూ క్రీజ్‌లో కుదురుకుందామన్న ధ్యాస లేకుండా లేజీ షాట్లతో వికెట్లు సమర్పించుకున్నారు. సొంతగడ్డపై ఒత్తిడంతా భారత్‌పైనే ఉంటుందని, ఆ ఒత్తిడినే సద్వినియోగం చేసుకుంటామన్న దక్షిణాఫ్రికా కోచ్ మాటలను నిజం చేస్తూ సూపర్ ఎయిట్‌లో సూపర్ విక్టరీ అందుకుంది"

**అహ్మదాబాద్:** టీట్వంటీ ప్రపంచకప్ సూపర్8 లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే టీమిండియా.. సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల భారీ తేడాతో ఘోర పరాజయం పొందింది. 188 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా... మార్కో జాన్సెస్ బౌలింగ్ ధాటికి మరో 7 బంతులు మిగిలి ఉండగానే 111 పరుగులకు ఆలౌటైంది. ఇషాన్‌ను డకౌట్ చేసి మార్క్రమ్ భారత్ పతనానికి నాంది పలికాడు. ఆ తర్వాత జాన్సెస్ అద్భుత బంతులతో 51 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. మూడు గోల్డెన్ డక్‌లు ఇచ్చిన అభిషేక్(15) తనపై నమ్మకాన్ని నిలుపుకోలేకపోయాడు. తిలక్ వర్మ(1), సూర్య కుమార్(18), వాషింగ్టన్(11) నిరాశపరిచారు. హార్దిక్ (18), దూబే(42) కొద్దిసేపు వికెట్ల పతనాన్ని ఆపినా... కేశవ్ మహారాజ్ ఎంట్రీతో వెంటవెంటనే పెవిలియన్ చేరారు. రింకూ సింగ్ డకౌటయ్యాడు. చివరి వరుస బ్యాట్స్‌మెన్ స్పిన్ ఉచ్చులో చిక్కారు. దూబే ఒక్కడే ధాటిగా ఆడి 37 బంతుల్లో 3 సిక్స్‌లతో 42 రన్స్ చేశాడు. సౌతాఫ్రికా బౌలర్లలో జాన్సెన్ 4, కేశవ్ మహారాజ్ 3, బాచ్ రెండు వికెట్లు పడగొట్టారు. అర్ధసెంచరీతో రాణించిన డేవిడ్ మిల్లర్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది.



### బూమ్ బూమ్ బుమ్రా

యార్కర్ల కింగ్ బుమ్రా నిప్పులు చెరిగారు. మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికాకు పేస్ బౌలింగ్‌తో చుక్కలు చూపాడు. రెండో ఓవర్ వేసిన బుమ్రా అద్భుతబంతితో డికాక్‌ను బోల్తా కొట్టించాడు. నిప్ బ్యాకర్ డెలివరీగా సంధించిన ఈ బంతి లో బౌన్స్‌గా వచ్చి లెగ్ స్టంప్‌ను పడగొట్టింది. ఆశ్చర్యపోవడం డికాక్(6) వంతైంది. ఇక నాలుగో ఓవర్లో రికల్టన్(7)ను స్లోబంతితో అవుట్ చేశాడు. స్లో బంతిని ఊహించని రికల్టన్ బ్యాట్ ఝుళిపించడంతో కవర్ పాయింట్‌లో శివమ్ దూబేకు ఈజీ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. అంతకుముందు ఓవర్‌లో అర్షదీప్.. ఫామ్‌లో ఉన్న మార్క్రమ్(4)ను కంగుతినిపించాడు. మిడాప్‌లో ఈక్యాచ్‌ను హార్దిక్ తీసుకున్నాడు. దీంతో సౌతాఫ్రికా 20 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

**మిల్లర్, బ్రేవిస్ ధనాధన్**

డేవిడ్ మిల్లర్(35బంతుల్లో 63), బ్రేవిస్(29 బంతుల్లో 45) దూకుడుగా ఆడారు. 5ఓవర్ వేయడానికి వచ్చిన వరుణ్‌ను టార్గెట్ చేసుకున్నారు. మిల్లర్ వరుసగా రెండో బౌండరీలు బాదాడు. ఆరో ఓవర్ వేసిన అర్షదీప్ బౌలింగ్‌లో మిల్లర్ మరో రెండు ఫోర్లు.. తరువాతి సుందర్ ఓవర్లో మిల్లర్, బ్రేవిస్ చెరో బౌండరీ రాబట్టారు. 9వ ఓవర్ వేసిన వరుణ్ బౌలింగ్‌లో మిల్లర్ ఓ సిక్స్, బ్రేవిస్ ఓ ఫోర్, ఓసిక్స్‌తో మొత్తం 17 రన్స్ పిండుకున్నారు. పదో ఓవర్లో హార్దిక్ బంతిని మిల్లర్ లాంగ్ ఆన్ మీదుగా సిక్స్ బాదాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన దూబే ఓవర్లో బ్రేవిస్ ఓ ఫోర్, ఓ సిక్స్‌తో 15 రన్స్ సాధించి సౌతాఫ్రికా స్కోరు వంద దాటించాడు. ఎట్టకేలకు ఈ జోడీని దూబే విడదీశాడు. ఈ జోడీ 4వ వికెట్‌కు 50బంతుల్లోనే 97రన్స్ జోడించింది. దూబే బౌలింగ్‌లో సిక్స్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన మిల్లర్ అదే జోరు కొనసాగిస్తూ 63 రన్స్ చేసి వరుణ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.

ఆ తర్వాత అర్షదీప్, బుమ్రా వికెట్లు తీయడంతో స్కోరు వేగం తగ్గింది. మరోవైపు స్టబ్స్ ధాటిగా ఆడుతూ 20వ ఓవర్ వేసిన హార్దిక్ బౌలింగ్‌లో ఓ ఫోర్ సహా రెండు సిక్స్‌లతో 20 రన్స్ రాబట్టడంతో సౌతాఫ్రికా స్కోరు 20 ఓవర్లలో 7 వికెట్లకు 187 రన్స్ సాధించింది. బుమ్రా 3, అర్షదీప్ 2 వికెట్లు తీశారు.

## ఇంగ్లాండ్ చేతిలో లంక విలవిల



**పల్లెకల్:** సొంతగడ్డపై లంకేయులు విలవిల్లాడారు. టీ20 ప్రపంచకప్ సూపర్8 గ్రూప్2 లో ఇంగ్లాడ్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంకను ఇంగ్లాండ్ స్పిన్ ఉచ్చులో పడేసింది. ఆఫ్ స్పిన్నర్ విల్ జాక్స్ దెబ్బకు బ్యాట్స్‌మెన్ పెవిలియన్‌కు క్యూ కట్టారు. లంక ఓపెనర్లు పథుమ్ నిశాంక(9), కమిల్ మిషారా(6) లను పేసర్ జోఫ్రాఆర్చర్ అవుట్ చేసి తొలి దెబ్బ తీశాడు. ఆతర్వాత విల్ జాక్స్ వంతయింది. విల్ జాక్స్ ఆఫ్ బ్రేక్‌లకు శ్రీలంక 34 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. డాసన్, అదిల్ రషీద్ రెండేసి వికెట్లు.. జేమీ ఓవర్టన్ ఒక వికెట్ తీయడంతో శ్రీలంక 16.4 ఓవర్లలోనే 95 పరుగులకు కుప్పకూలింది. లంక ఇన్నింగ్స్‌లో దాసున్ షనక సాధించిన 30 పరుగులే టాప్ స్కోరు.

అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 రన్స్ చేసింది. జాస్ బట్లర్, జాకబ్ బెతెల్, టామ్ బాంటన్ సింగిల్ డిజిట్‌కే అవుటైనా ఇంగ్లాండ్‌ను ఫిల్ సాల్ట్(40 బంతుల్లో 62 రన్స్) ఆదుకున్నారు. లంక బౌలర్లపై బౌండరీలు, సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. మిగతా వారిలో విల్ జాక్స్ 21 రన్స్ చేశాడు. లంక బౌలర్ల లో దునిత్ మూడు, దిల్షాన్ 2, తీక్షణ 2 వికెట్లు పడగొట్టారు.

**సంక్షిప్త స్కోర్లు**

**ఇంగ్లాండ్-146/9**(20 ఓవర్లలో) (ఫిల్ సాల్ట్ 62, విల్ జాక్స్ 21, దునిత్ 3/26, మధుశంక 2/25, తీక్షణ 2/21); **శ్రీలంక-95 ఆలౌట్**(16.4ఓవర్లలో) (దాసున్ షనక 30, విల్ జాక్స్ 3/22, జోఫ్రా ఆర్చర్ 2/20, డాసన్ 2/27, అదిల్ రషీద్ 2/13)

## విమెన్స్ వండర్స్ : ఆసియాకప్ కైవసం



**బ్యాంకాక్:** మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌ను డిఫెండింగ్ ఛాంపియన్ భారత్-ఎ నిలబెట్టుకుంది. బ్యాంకాక్ వేదికగా జరిగిన ఫైనల్లో బంగ్లాదేశ్‌పై 46 పరుగుల తేడాతో గెలుపొంది వరుసగా రెండోసారి కప్ అందుకుంది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన భారత్-ఏ మహిళల జట్టు నిర్ణీత 20ఓవర్లలో7 వికెట్ల నష్టానికి 134 రన్స్ చేసింది. 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన తేజల్ హసబ్నిస్(34 బంతుల్లో 51) అర్ధ సెంచరీతో ఆదుకుంది. రాధా యాదవ్ (36 రన్స్)తో కలిసి అయిదో వికెట్‌కు 69 పరుగులు జోడించింది. బంగ్లా బౌలర్లలో ఫహిమా ఖాతూన్ నాలుగు వికెట్లు పడగొట్టింది.

135 పరుగుల లక్ష్యంతోబ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్‌ను భారత మహిళలు కుప్పకూల్చారు. ప్రేమా రావత్ మూడు వికెట్లు.. సోనియా, తనుజా చెరో రెండు వికెట్లు తీయడంతో బంగ్లాదేశ్ 88 పరుగులకు ఆలౌటైంది. ఆ జట్టులో సుల్తానా చేసిన 20 పరుగులకే టాప్ స్కోరు. హాఫ్ సెంచరీతో రాణించిన తేజల్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది.



## ప్రో హాకీ లీగ్ : భారత్ షూటౌట్

**హోబర్ట్:** ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత హాకీ జట్టు ఓటములు కొనసాగుతున్నాయి. సొంతగడ్డపై నిరాశపరిచిన భారత్... ఆస్ట్రేలియా అంచె ప్రోలీగ్ తొలి మ్యాచ్‌లోనే షూటౌట్ ఓటమి ఎదురైంది. ఈ మ్యాచ్‌లో భారత హాకీ వీరులు 45వ నిమిషం వరకు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఆట 14వ నిమిషంలో అమిత్ రోహిదాస్ గోల్ చేసి 1-0 ఆధిక్యం అందించగా, 43వ నిమిషంలో జుగ్రాజ్ సింగ్ గోల్‌తోఆధిక్యం 2-0కు చేరుకుంది. గెలుపు బాటలో ఉన్న భారత్ ఆశలపై నీళ్ల చల్లుతూ ఆస్ట్రేలియా చివరి నిమిషాల్లో వేగంగా రెండు గోల్స్ చేసింది. 47వ నిమిషంలో, 56వ నిమిషంలో జోయెల్ రింటాలా చేసిన గోల్స్‌తో ఆస్ట్రేలియా 2-2తో సమవుజ్జీగా నిలిచింది. పూర్తి సమయం ముగిసే సరికి రెండు జట్లు 2-2తో సమానంగా నిలవడంతో ఫలితం తేల్చడానికి పెనాల్టీ షూటౌట్ నిర్వహించారు. షూటౌట్‌లో మాత్రం ఆస్ట్రేలియా 5-4 తేడాతో విజయం సాధించింది.

## కొడుక్కి హార్దిక్ 4కోట్ల కారు గిఫ్ట్

**ముంబై:** టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్య.. తన కొడుకు అగస్త్యకు 4కోట్ల ఖరీదైన కారును గిఫ్ట్ ఇచ్చాడు. ముంబైలోని ఓ కార్ల షోరూమ్‌లో ల్యాండ్ రోవర్ డిఫెండర్ కారు కీని తన తల్లి నటాషాతో కలిసి అగస్త్య అందుకున్నాడు. దీనికి సంబంధించిన పోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. హార్దిక్ పాండ్య, నటాషా 2020లో పెళ్లి చేసుకున్నారు. వీరి సంతానమే అగస్త్య. మనస్పర్థలతో 2024లో విడాకులు తీసుకున్నారు. నటాషా సంరక్షణలోనే అగస్త్య ఉంటున్నాడు. అధికారికంగా విడిపోయిన తర్వాత కూడా హార్దిక్, నటాషా... తమ కుమారుడి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదు. ప్రస్తుతం మోడల్ మహికా శర్మతో హార్దిక్ పాండ్య చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నాడు. తామిద్దరం రిలేషన్‌లో ఉన్నట్టు పాండ్య అధికారికంగా వెల్లడించాడు. స్విమ్మింగ్ పూల్‌లో వీరిద్దరి రొమాన్స్ హాట్ టాఫిక్‌గా నిలిచింది.







## వాణిజ్య బ్యాంకుల నికర లాభాలు రూ.లక్ష కోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 22:** ప్రభుత్వరంగ బ్యాంకులు రికార్డుస్థాయిలోమూడో త్రైమాసికంలో నికరలాభాలు చవిచూసాయి. మొత్తం షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకులు కలిపి రూ.లక్ష కోట్లు రూపాయలు అధిగమించాయి.
బ్యాంకింగ్‌చ రిత్రలోనే మొట్టమొదటిసారిగా ప్రైవేటు బ్యాంకులకంటే ప్రభుత్వ రంగ బ్యాంకులు నికరలాభాలను పెంచుకోగలిగాయి నికరలాభాలు 10.6శాతం వార్షికపద్ధతిలో పెరిగాయి.
అలాగే ఇతర ఆదాయవనరులపరంగా కూడా రెండంకెల వృద్ధి కొంత కలిసొచ్చింది. దీనితో బ్యాంకుల మార్జిన్లు మెరుగుపడ్డాయి. స్థిరాస్తిప్రమాణాలు పటిష్టం అయ్యాయి. రుణాల్లోకూడా పెరుగుదల కనిపించింది. అయితే నిర్వహణ ఖర్చులుమాత్రం పెరగడం కొంత నిరాశకలిగించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల నికరలాభాలు 17.5శాతం పెరిగి0.55 లక్షలకోట్లుగా ఉంటే ప్రైవేటురంగ బ్యాంకులు 3.2శాతం మాత్రమే వృద్ధిని నమోదుచేసి 0.45 లక్షలకోట్లు ఆర్జించాయి.
కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ నివేదిక ప్రకారం ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎక్కువగా ట్రెజరీ లబ్ధిపెరిగింది. రికవరీలు మెరుగుపడ్డాయి. సాంకేతికంగా రద్దుచేసిన ఖాతాలుకూడా తగ్గాయి. విభిన్న కేటగిరీల్లో రుణాలు కూడాపెరిగాయి. ఇక బ్యాంకింగ్ ఆస్తులపై రిటర్నులు షెడ్యూల్డు వాణిజ్య బ్యాంకుల్లో స్వల్పంగా ఒక బేసిస్‌పాయింట్‌పెరిగి వార్షికవృద్ధి ప్రాతిపదికన 1.34శాతానికి చేరింది. కేటాయింపులు ఎక్కువగా ఉండటం వల్ల ప్రభుత్వరంగ బ్యాంకుల్లో రిటర్న్ ఆన్ అసెట్స్ ఆర్వోయే స్వల్పవృద్ధి మాత్రమే ఉన్నట్లు బ్యాంకింగ్‌ర ంగనిపుణులు అంచనావేసారు.

7వ పేజి తరువాయి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | 5. M NARASIMHULU<br>6.GURAVAPPA | | | | | |
| 227. | 297/4 | 0.020 | 0.020 | 1.M GOVINDHU<br>2.PAIYANNA | 298/B | 297/5 | 297/5 | 297/1A | |
| 228. | 297/6 | 0.200 | 0.200 | P SANJEEVI SETTY<br>S/O PERUMAL SETTY | 297/2A | 297/13A, 13B | 297/7 | 297/5 | |
| 229. | 297/9 | 0.100 | 0.100 | 1.M SEKHAR<br>S/O SUBRAMANYAM<br>2.E KRISHNAVENI<br>W/O MUNIVELLU SETTY | 297/3 | 297/11 | 297/10 | 297/8 | |
| 230. | 297/14 | 0.320 | 0.320 | M TULASAMMA<br>W/O KUPPAIAH | 297/11 | 297/17A | 296 | 297/7, 13B | |
| 231. | 297/13 A | 0.700 | 0.700 | 1. P VENUGOPAL SETTY<br>S/OPERUMALSETTY<br>(297/13A)<br>2. SADA SIVAIAH (297/13B)<br>3. P CHANDRAMMA W/O<br>SANJEEV CHETTI<br>(297/13D)<br>4. NAGAMMA<br>W/O SRIRAMULU CHETTI<br>(297/13E)<br>5. M NARASIMHULU<br>6. GURAVAPPA | 297/5 | 297/15, 16 | 297/13B | 297/1A | |
| 232. | 297/15 | 0.320 | 0.320 | SADASIVAIAH (297/15A,<br>297/15B) | 297/13 A | 294 | 297/16 | 297/1A, 1B | |
| 233. | 297/16 | 0.600 | 0.600 | 1.M. TULASAMMA<br>W/O KUPPAIAH (297/16A,<br>297/16C)<br>2.SADASIVAIAH (297/16B) | 297/13 A, 13B | 294 | 297/17B | 297/15 | |
| 234. | 297/17 B | 0.280 | 0.280 | A CHENGAIAH<br>S/O CHENGAIAH | 297/17 A | 294 | 297/18B | 297/16 | |
| 235. | 297/18 B | 0.690 | 0.690 | 1.G MURALI<br>S/O JAYA RAMAIAH<br>2. M NARASIMHULU<br>3.GURAVAPPA | 297/17 A, 18A | 294, 297/19 | 295, 297/19, 20 | 297/17B | |
| 236. | 297/19 | 0.120 | 0.120 | A CHENGAIAH<br>S/O CHENGAIAH | 297/18 B | 297/20 | 295 | 297/18B | |
| 237. | 297/20 | 0.120 | 0.120 | A CHENGAIAH<br>S/O CHENGAIAH | 297/19 | 294, 295 | 295 | 297/18B | |
| 238. | 298/B | 0.840 | 0.840 | MASTHAN | 369 | 297 | 299/B, 297 | 369 | |
| 239. | 299/A | 0.060 | 0.060 | SANKARAIAH | 389 | 369 | 370 | 298/A | |
| 240. | 299/B | 2.080 | 2.080 | SANKARAIAH | 369, 370, 390, 309 | 297, 300, 301 | 309, 301 | 298/B | |
| 241. | 300 | 0.780 | 0.780 | M TULASAMMA<br>W/O KUPPAIAH | 299/B | 297 | 301 | 297 | |
| | Total | 112.50 | 112.50 | | | | | | |

**Sd/- Sri Dr. S.Venkateswar,** IAS.,
Collector and District Magistrate, Tirupati District

## మార్కెట్లకు ట్రంప్ 15% సుంకాల ఎఫెక్ట్

### జిడిపి డేటా, ఎఫ్అండ్ఓ ముగింపు ఈవారం కీలకం








**ముంబయి, ఫిబ్రవరి 22:** ఈక్విటీ మార్కెట్లకు ఈ వారంలో ట్రంప్ కొత్త సుంకాల ప్రభావం పడుతుందన్న అంచనాలుపెరిగాయి. సుప్రీంకోర్టు ట్రంప్ విధించిన ట్యారిఫ్‌లు చెల్లవనిప్రకటించిన క్రమంలో వెనువెంటనే 10శాతం సుంకాలు వేస్తామని, కొన్ని గంటల తర్వాత 15శాతానికి సుంకాలు ప్రపంచ వ్యాప్తంగా 150 రోజులపాటు అమలులో ఉండేటట్లు అమలుచేస్తామని ప్రకటించడంతో ఎగుమతి ఆధారిత కంపెనీల షేర్లపై ఈప్రభావం పడనున్నది. వీటికితోడు ప్రభుత్వం కూడా నాలుగో త్రైమాసిక జిడిపి గణాంకాలను వెల్లడించనున్నది. వీటితోపాటు ఫ్యూచర్స్ ఆప్షన్స్ కాంట్రాక్టులు కూడా ముగింపు ఈ వారంలోనే ఉండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించే అవకాశం ఉంది.
దేశీయంగా ఇన్వెస్టర్లు కీలక జిడిపి గణాంకాలపై ఆసక్తిచూపిస్తారు. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్ల కార్యకలాపాలు, ట్రేడర్ల అంచనాలు ముడిచమురుధరలు, ఎంసిఎక్స్‌లో పసిడిధరలు, డాలరుతో రూపాయి మారకం విలువలు వంటివి ఈ వారం మార్కెట్లను ప్రభావితం చేస్తాయని అంచనా. ఈనెల 27వ తేదీ 4వ త్రైమాసిక జిడిపి డేటాను ప్రభుత్వం విడుదలచేస్తుంది. అలాగే 24 వతేదీతోనే నెలవారీ ఎఫ్అండ్ఓలు ముగుస్తాయి. ఇప్పటివరకూ ఫిబ్రవరిలో ఎఫ్‌పిఐలు కొనుగోళ్లు ముమ్మరంగానే జరిపారు. వీటితోపాటే ఆసియా, యూరోప్, అమెరికా మార్కెట్లధోరణులను కూడా ఇన్వెస్టర్లు గమనిస్తూట్రేడింగ్ చేస్తారు.
వీటన్నింటికీ మూలం 15శాతం సుంకాలేనన్నది తెలిసిందే. విదేశీ కరెన్సీ నిల్వలు, ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులుకూడా కీలకం అవుతాయని అంచనా. విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు ఈనెలలో 14,177 కోట్ల పెట్టుబడులు కుమ్మరించారు. అదనంగా ఎఫ్‌పిఐలు ప్రైమరీ మార్కెట్లలో రూ.2733.89 కోట్లు పెట్టుబడులుపెట్టారు. మొత్తంగా ఫిబ్రవరిలో పెట్టుబడులు రూ.16,911.55 కోట్లవరకూ ఉన్నాయి. ప్రస్తుతం నెలకొన్న పరిణామాల దృష్ట్యా మార్కెట్లలో అనిశ్చితి తప్పదని, అయితే ఎంపికచేసిన రంగాల్లో కొనుగోళ్ల ఉంటాయని స్టాక్ నిపుణులు చెపుతున్నారు.

## టాప్ ఆరు కంపెనీల్లో రూ.64 వేల కోట్లు పెరిగిన ఎంక్యాప్



**ముంబయి, ఫిబ్రవరి 22:** మార్కెట్లలో ఉన్న టాప్ పది అత్యధిక విలువలున్న కార్పొరేట్ కంపెనీల్లో ఆరు కంపెనీల విలువలు రూ.63,478.46 కోట్లు పెరిగాయి. వీటిలో ఎల్అండ్‌టి, భారతీయ స్టేట్‌బ్యాంకులు భారీగా లబ్ధిపొందాయి. ఎల్అండ్‌టి మార్కెట్ విలువలు రూ.28,523.31 కోట్లు పెరిగి రూ.6,02,552.24కోట్లకుచేరితే ఎస్‌బిఐకి రూ.16,015.12 కోట్లుపెరిగి రూ.11,22,581.56 కోట్లకు చేరింది హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రూ.9617.56 కోట్లుపెరిగి రూ.14,03,239.48 కోట్లకు చేరింది. ఎల్ఐసి కూడా రూ.5977,12కోట్లుపెరిగి రూ.5,52,203.92కోట్లకు చేరింది. బజాజ్‌ఫైనాన్స్ రూ.3142.36కోట్లుపెరిగి రూ.6,40,387కోట్లకు చేరితే రిలయన్స్ గ్రూప్ 202.99 కోట్లుపెరిగి రూ.19,21,678.78కోట్లకు చేరింది. ఇకభారతి ఎయిర్‌టెల్ మార్కెట్ విలువలు రూ.15,338.66 కోట్లు క్షీణించి రూ.11,27,705.37 కోట్లకు చేరింది. ఐసిఐసిఐబ్యాంకు కూడా రూ.14,632.10 కోట్లు క్షీణించి రూ.9,97చ346.67 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ ఎంకాప్ రూ.6791.58 కోట్లు క్షీనించి రూ.5,48,496.14 కోట్లకు చేరితే టిసిఎస్ కూడా రూ.1989.95 కోట్లు క్షీణించి రూ.9,72,053,48 కోట్లకు చేరింది. అయితే ఎప్పటిలాగే రిలయన్స్ టాప్ వన్‌గా నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, భారతీయ స్టేట్‌బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు, టిసిఎస్, బజాజ్‌ఫైనాన్స్, ఎల్అండ్‌టి ఎల్ఐసి, ఇన్ఫోసిస్ కంపెనీలు నిలిచాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.